Published by Telangana

TS-25-0034017

# సత్యమేవ జయతే

తెలుగు దినపత్రిక

- ధర్మం నిలబడాలి, సత్యం గెలవాలి, సత్యం మాత్రమే గెలవాలి జైహింద్

సంపుటి : 01 సంచిక : 230 ప్రచురణ : తెలంగాణ, ఎడిటర్ : జె. భాస్కర్, మంగళవారం16-09-2025 పేజీలు : 12 వెల : 2/-

**విలేకరులు కావలెను**

తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా "సత్యమేవ జయతే" తెలుగు దినపత్రికలో బ్యూరో మండలాల రిపోర్టర్గా పనిచేయుటకు జిల్లాల నియోజకవర్గ స్థాయిలో ఉత్సవంతులు అయిన యువతి యువకులు కావలెను కొత్త వారికి మరియు అనుభవం ఉన్నవారికి అవకాశం ఇవ్వబడును. రిపోర్టర్లుగా అపాయింట్మెంట్ అయిన తర్వాత వారికి లైన్ అకౌంట్ కూడా ఇవ్వబడును. సంప్రదించవలసిన ఫోన్ నెంబర్ 9959479375

## తెలంగాణలో తీరనున్న

# యూరియా కష్టాలు..



## ఫలించిన మంత్రి తుమ్మల ప్రయత్నం

హైదరాబాద్ : రాష్ట్ర రైతుల అవసరాలకు సరిపడా యూరియాను వీలైనంత త్వరగా కేటాయించి, పంపిణీ అయ్యేలా చూడాలని ఢిల్లీలోని కేంద్ర ఎరువులు, రసాయనాల శాఖ కార్యదర్శి రజత్ కుమార్ మిశ్రాను వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు కోరారు. ఢిల్లీ పర్యటనలో భాగంగా సోమవారం మంత్రి తుమ్మల నాగేశ్వరరావు, కేంద్ర ఎరువుల కార్యదర్శిని కలిశారు. రాష్ట్ర రైతులకు సరిపడా యూరియాను ఈ పది రోజుల్లో సరఫరా చేయాలని, వివిధ కారణాలతో యూరియా దిగుమతి ఆశించిన స్థాయిలో లేదని మంత్రి వివరించారు. ఈ సందర్భంగా మం త్రి మాట్లాడుతూ ప్రస్తుతం రాష్ట్రంలో సాగులో ఉ న్న వరి, మొక్కజొన్న, పత్తి వంటి ప్రధాన పంటల కు యూరియా అత్యవసరమని, ముఖ్యంగా ఈ పదిహేను రోజులు వ్యవసాయ సీజన్లో కీలకమైనవని తెలిపారు. ఈ సమయంలో రైతులకు ఎరువు లు అందుబాటులో లేకపోతే పంటలు తీవ్రంగా దె బ్బతింటాయని, దీంతో యూరియా సరఫరా నిరంతరంగా కొనసాగేలా చూడాలని కేంద్రాన్ని కోరినట్లు మంత్రి చెప్పారు. ఇప్పటి వరకు ఏర్పడిన యూరియా లోటును పూడ్చే విధంగా ఈ నెలలో 2 లక్షల మెట్రిక్ టన్నుల యూరియా కావాలని కోరామని మంత్రి చెప్పారు. రానున్న పది రోజుల్లో మరో లక్ష మెట్రిక్ టన్నుల యూరియాను సరఫ రా చేయాలని కోరగా, ఈ వారంలో 80 వేల మెట్రి క్ టన్నులను సరఫరా చేస్తామని రజత్ కుమార్ మిశ్రా చెప్పారని మంత్రి వెల్లడించారు.

అందులో భాగంగానే సోమవారం ఐపిఎల్, సిఐఎల్, ఎన్బిసిఎల్ కంపెనీల నుంచి ఐదు ఓడల ద్వారా 40 వేల మెట్రిక్ టన్నులు కేటాయిస్తూ కేంద్ర ప్రభు త్వం ఉత్తర్వులు జారీ చేసిందని మంత్రి పేర్కొన్నా రు. ఈ యూరియా త్వరలోనే రాష్ట్రానికి చేరుకుంటుందని, దీంతో తెలంగాణ రైతుల యూరియా కష్టాలు తగ్గుతాయని మంత్రి ఆశాభావం వ్యక్తం చేశారు. దీంతో సెప్టెంబర్ మొదటి 15 రోజులలోనే లక్షా నాలుగు వేల మెట్రిక్ టన్నుల యూరియాను రాష్ట్రానికి సరఫరా చేసినట్లు అవుతుందని మంత్రి వివరించారు. దేశీయ ఉత్పత్తి ఆశించిన స్థాయిలో లేకపోయినా, దిగుమతుల ద్వారా రాష్ట్రానికి ప్రాధాన్యత ఇస్తామని కేంద్ర కార్యదర్శి హామీ ఇచ్చారని మంత్రి వెల్లడించారు.తెలంగాణ రైతులకు సరిపడా యూరియాను పది రోజుల్లోనే సరఫరా చేయాలని.. వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు, కేంద్ర ఎరువుల శాఖ కార్యదర్శి రజత్ కుమార్ మిశ్రాను కోరారు. తెలంగాణ రైతుల అవసరాలకు సరిపడా యూరియాను వీలైనంత త్వరగా కేటాయించి, పంపిణీ అయ్యేలా చూడాలని కోరారు. ప్రస్తుతం తెలంగాణలో సాగులో ఉన్న ప్రధాన పంటలు.. వరి, మొక్కజొన్న, పత్తికి యూరియా ఎంతో అవసరమని ఈ పది, పదిహేను రోజులు అత్యంత కీలకమైనందున.. తెలంగాణ రైతుల అవసరాలకు తగ్గట్టుగా యూరియా సరఫరా చేయాలని కేంద్ర ఎరువుల శాఖ కార్యదర్శిని కోరారు.అలాగే అంతకు ముందు నెలల్లో ఏర్పడిన యూరియా లోటును పూడ్చే విధంగా ఈ నెలలో 2 లక్షల మెట్రిక్ టన్నుల యూరియా కావాలని కోరారు.. సెప్టెంబర్ నెలలో ఇప్పటివరకు లక్షా 4 వేల మెట్రిక్ టన్నుల యూరియా రాష్ట్రానికి సరఫరా జరిగింది.. రానున్న 10 రోజుల్లో మరో లక్ష మెట్రిక్ టన్నుల యూరియాను సరఫరా చేయాలని కోరగా.. దేశీయ యూరియా ఉత్పత్తి ఆశించిన స్థాయిలో లేని నేపథ్యంలో.. విదేశాల నుంచి దిగుమతయ్యే యూరియాలో తెలంగాణకు అధిక ప్రాధాన్యత ఇస్తామని రజత్ కుమార్ మిశ్రా తెలిపారు.. 40 వేల మెట్రిక్ టన్నుల యూరియాను తెలంగాణకు కేటాయిస్తూ ఉత్తర్వులు జారీ చేశారు. గతంలో ఇచ్చిన ప్రణాళిక ప్రకారం ఈ వారంలో సరఫరా అయ్యే 40 వేల మెట్రిక్ టన్నులకు ఇది అదనం అని మంత్రి తుమ్మల నాగేశ్వరరావు వెల్లడించారు

- ప్రైవేటు కాలేజీలతో తెలంగాణ ప్రభుత్వ చర్చలు ఫలప్రదం
- దీపావళిలోపు రూ.1200 కోట్ల బకాయిలు విడుదలకు హామీ ఇచ్చిన ప్రభుత్వం
- కళాశాలల బంద్ విరమించుకున్నట్లు ప్రకటించిన యాజమాన్యాలు
- ఫీజు రీయింబర్స్‌మెంట్‌ను రేషనలైజ్ చేయడానికి ప్రత్యేక కమిటీ ఏర్పాటు చేస్తామన్న డిప్యూటీ సీఎం మల్లు

# ఫీజుల చర్చలు సఫలం



హైదరాబాద్ : రాష్ట్రంలోని ప్రైవేట్ కళాశాలల యాజమాన్యాలతో ప్ర భుత్వం చర్చలు సఫలమయ్యాయి. దీపావళిలోగా రూ.1200 కోట్ల బకాయిలు విడుదల చేసేందుకు ప్రభుత్వం హామీ ఇచ్చింది. అందులో ప్రస్తుతం రూ.600 కోట్ల బకాయిలు చెల్లించేందుకు ప్రభుత్వం అంగీకరించింది. దీపావళికి మరో రూ.600 కోట్లు విడుదల చేస్తామని తెలిపింది. దీంతో మంగళవారం ప్రైవేట్ కాలేజీలు యథావిధిగా కొనసాగనున్నాయి. రాష్ట్రంలో ఫీజు రీయింబర్స్‌మెంట్ నిధుల విడుదలలో ప్రభుత్వ తీరును నిరసి స్తూ వృత్తి విద్య సహా డిగ్రీ, కాలేజీలు సోమవారం(సెప్టెంబర్ 15) నుంచి నిరవధిక బంద్‌కు ఫెడరేషన్ ఆఫ్ అసోసియేషన్ ఆఫ్ తెంలగాణ హయ్యర్ ఎడ్యుకేషన్(ఫతి) పిలుపునిచ్చిన విషయం తెలిసిందే. కాగా, ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిల చెల్లింపు

మిగతా 2లో

## షాపుల ముందు కొత్త బోర్డులు పెట్టాల్సిందే..



- జీఎస్టీ తగ్గింపుపై కేంద్రం కీలక ఆదేశాలు
- 350కి పైగా వస్తువులపై భారీగా తగ్గిన జీఎస్టీ

వినియోగదారులకు భారీ ఊరట కల్పిస్తూ కేంద్ర ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. 350కి పైగా వస్తువులపై జీఎస్టీని గణనీయంగా తగ్గించినట్లు కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ ప్రకటించారు. ఈ తగ్గింపు ప్రయోజనాలు ప్రజలకు పూర్తిగా చేరేలా చూడటానికి, ఇకపై ప్రతి దుకాణంలోనూ కొత్త పన్ను రేట్ల వివరాలతో కూడిన బోర్డును తప్పనిసరిగా ప్రదర్శించాలని ఆమె స్పష్టం చేశారు.నిన్న చెన్నైలో జరిగిన 'వికసిత్ భారత్ దిశగా పన్నుల సంస్కరణలు' అనే సదస్సులో నిర్మలా సీతారామన్ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ, దేశవ్యాప్తంగా తగ్గిన జీఎస్టీ రేట్లు ఈ నెల 22వ తేదీ నుంచి అమల్లోకి వస్తాయని తెలిపారు. ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ప్రజా సంక్షేమాన్ని దృష్టిలో ఉంచుకుని ఈ నిర్ణయం తీసుకున్నారని, దీనివల్ల అనేక వస్తువుల ధరలు దిగివస్తాయని అన్నారు.గతంలో

మిగతా 2లో

## నాకు డబ్బుకు కొదవలేదు... నా బుర్రలో రూ.200 కోట్ల విలువైన ఆలోచనలున్నాయి: గడ్కరీ

- తనపై వస్తున్న విమర్శలకు కౌంటర్ ఇచ్చిన కేంద్ర మంత్రి నితిన్ గడ్కరీ
- ఎవరినీ మోసం చేయాల్సిన అవసరం లేదని వివరణ
- పెట్రోల్ లాబీ తనను లక్ష్యం చేసుకుందని ఆరోపణ





## వక్ఫ్‌పై పాక్షిక స్టే

న్యూఢిల్లీ : అత్యంత కీలకమైన వక్ఫ్ సవరణల చ ట్టం 2025పై సుప్రీంకోర్టు సో మవారం తమ ఆ దేశాలతో కూడిన రూలింగ్ వెలువరించింది. చ ట్టంలోని కొన్ని ప్రధాన నిబంధనలపై స్టే విధించింది. అయితే మొత్తం చట్టాన్ని నిలిపివేయాలనే వాదనను తోసిపుచ్చింది. ప్రత్యేకించి వక్ఫ్ ఆస్తుల విషయంలో రూలింగ్ ప్రధానమైంది. దీని మేరకు ఆస్తులకు సంబంధించి నియుక్త అధికారి ఆస్తులపై నివేదిక ఇచ్చేంత వరకూ ఆయా ఆ స్తులు వక్ఫ్ ఆస్తులుగా చలామణిలోకి రావని తే ల్చిచెప్పారు.వక్ఫ్ చట్టం రాజ్యాంగబద్ధత విషయంలో చాలా సానుకూలతలు ఉన్నాయని, మొత్తం చట్టం నిలిపివేత కుదరని పని అని స్ప ష్టం చేశారు. అ త్యంత వివాదాస్పద అంశానికి సంబంధించి ప్రధాన న్యాయమూర్తి

మిగతా 2లో

## కేరళలో ప్రాణాంతక అమీబా.. మెదడు కణాలు తినేసే రకం.. 18మంది మృతి



తిరువనంతపురం : కేరళలో మనిషి మెదడు కణాలను తినేసే ప్రాణాంతక సూక్ష్మజీవి అమీబా విరుచుకుపడింది. ఇప్పటికే రాష్ట్ర వ్యాప్తంగా ఈ అమీబా బాధిత కేసులు 67 వరకూ అధికారికంగా వెలుగులోకి వచ్చాయి, ఈ ఏడాది ఇప్పటికే 18 మంది వరకూ ఈ సూక్ష్మజీవుల కాటుతో మృతి చెందారు. సవరించిన లెక్కలను ఇప్పుడు సోమవారం అధికారికంగా మీడియాకు వెలువరించారు. సంబంధిత కేసులు పెరిగిపోతూ ఉండటంతో పరిస్థితిపై రాష్ట్ర ఆరోగ్య మంత్రి వీణా జార్జి స్పందించారు.అత్యవసర రీతిలో మంచినీటి భద్రత, ఇతరత్రా వైద్యపరమైన చర్యకు ఆదేశించారు. సాధారణంగా ఈ అమీబియా మనిషిని నీటి ద్వారా కబళిస్తుంది. కలుషిత నీరు తాగినా, దీనితో స్నానాలు చేసినా ఇది మనిషి మెదడులోకి చేరుకొంటోంది. కణాలను దెబ్బతీస్తుందని వెల్లడైంది. కొన్నికేసులలో ఇది ముదిరి ప్రాణాంతకం అవుతోంది. శాస్త్రీయంగా ఈ



## ముగిసిన హెల్త్ ఇన్నోవేషన్ సమ్మిట్ 2025

హెల్త్ ఆర్క్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఆర్‌డబ్ల్యుఈ సెర్చ్ అండ్ హెల్త్ ఇన్నోవేషన్ సమ్మిట్ -2025 సోమవారం ముగిసింది. హైదరాబాద్‌లో మూడు రోజుల పాటు నిర్వహించిన ఈ సమ్మిట్‌లో 13 దేశాల నుండి 2,800 మందికి పైగా ప్రతినిధులు పాల్గొన్నారు. 62 మంది ప్రముఖులు, 42 అగ్రశ్రేణి సంస్థల ప్రతినిధులు పాల్గొని ఆరోగ్యరంగంలో వాస్తవ ప్రపంచ సాక్ష్యాలు, కృత్రిమ మేధస్సు, డిజిటల్ హెల్త్, ఇన్నోవేషన్ పై చర్చలు జరిపారు. ఈ సమ్మిట్‌ను రాష్ట్ర ఐటీ, ఎలక్ట్రానిక్స్, కమ్యూనికేషన్స్, ఇండస్ట్రీస్ అండ్ లెజిస్లేటివ్ అఫైర్స్ శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ

మిగతా 2లో

# ముగిసిన హెల్త్ ఇన్నోవేషన్ సమ్మిట్ 2025

ఆరోగ్యరంగం, లైఫ్ సైన్సెస్ విప్లవాత్మక మార్పులకు లోనవుతున్న ఈ సమయంలో ఇలాంటి వేదిక అత్యంత సమయోచితమైందన్నారు. గ్లోబల్ నిపుణులను ఒకే వేదికపైకి తీసుకువచ్చిన హెల్త్ ఆర్క్ బృందం అభినందనీయమని పేర్కొన్నారు.

మాజీ భారత శాశ్వత ప్రతినిధి, ప్రస్తుత కౌటిల్య స్కూల్ ఆఫ్ పబ్లిక్ పాలసీ డీన్ రాయబారి సయ్యద్ అక్బరుద్దీన్ ఔషధరంగం, లైఫ్‌సైన్సెస్ రంగాల అగ్రనేతలతో జరిగిన ప్రత్యేక సమావేశంలో ప్రసంగించారు. ఆయన ప్రస్తుత జియోపాలిటికల్ క్లిష్ట పరిస్థితులు, వాటి వ్యాపార ప్రభావం పై ప్రసంగిస్తూ మారుతున్న ప్రపంచ సమీకరణలు రంగంపై చూపుతున్న అవకాశాలు, సవాళ్లను విశ్లేషించారు. స్విట్జర్లాండ్ మాజీ అసెంబ్లీ సభ్యులు ఆదిత్య ఎల్లిపెద్ది గ్లోబల్ హెల్త్‌కేర్ ఇన్నోవేషన్‌లో భారత జీసీసీల పాత్ర పై ప్రసంగించారు. భారత గ్లోబల్ కెపబిలిటీ సెంటర్ల వ్యూహాత్మక ప్రాముఖ్యతను ఆయన హైలైట్ చేశారు. సమ్మిట్‌లో ముఖ్యమైన జీసీసీల్లో లైఫ్‌సైన్సెస్, హెల్త్‌కేర్ రంగాల చర్చల్లో అగ్రనేతలు పాల్గొన్నారు. ఈ ప్యానెల్‌లో మోహిన్ హింగ్రా, నిలయ్ శాస్త్రి, మహేష్ నటరాజన్ తదితరులు ఉన్నారు. ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్, ఆటోమేషన్ వల్ల గ్లోబల్ కెపబిలిటీ సెంటర్లు ఎలా మారుతున్నాయో వివరించారు.ఇవి కేవలం ఆపరేషనల్ సామర్థ్యాలకే కాకుండా ఆర్‌అండ్‌డి క్లినికల్ ట్రయల్స్, పేషెంట్ అవుట్‌కమ్స్‌లో ఇన్నోవేషన్‌ను ముందుకు తీసుకెళుతున్నాయని, హెడ్ కౌంట్ ఆధారిత మోడల్స్ నుండి నాలెడ్జ్–డ్రైవన్, ఇంపాక్ట్–డ్రైవన్ గ్రోత్ వైపు మార్పు స్పష్టమవుతోందని ప్యానెల్ అభిప్రాయపడ్డారు. హెల్త్ ఆర్క్ సిఈఓ డాక్టర్ పురవ్ గాంధీ, హెల్త్ ఆర్క్ కో ఫౌండర్ సుదీప్ కృష్ణ నాయకత్వంలో జానక్ జోషి, జూలీ క్రోమెన్‌హోక్ సహాధ్యక్షులుగా 25 ప్రత్యేక సెషన్లు నిర్వహించారు. వీటిలో ఆర్‌డబ్ల్యుఈ వినియోగం, రెగ్యులేటరీ ఫ్రేమ్‌వర్క్, ఏఐ ఆధారిత క్లినికల్ రీసెర్చ్, డీసెంట్రలైజ్డ్ ట్రయల్స్ వంటి అంశాలపై చర్చలు జరిగాయి. సమ్మిట్‌లో నిపుణులు ఏఐ, ఆర్‌డబ్ల్యుఈ వల్ల క్లినికల్ ట్రయల్స్ వేగవంతమవుతున్నాయని, డేటా నాణ్యత మెరుగుపడుతోందని, పేషెంట్ రిక్రూట్‌మెంట్ సమర్థవంతంగా జరుగుతోందని చెప్పారు. అలాగే డేటా బయాస్, ఇంటరాపరబిలిటీ, రెగ్యులేటరీ కంప్లయెన్స్ వంటి సవాళ్లను అధిగమించాల్సిన అవసరాన్ని కూడా ప్రస్తావించారు. మూడు రోజుల చర్చల అనంతరం భారత్ గ్లోబల్ హెల్త్‌కేర్ ఇన్నోవేషన్ హబ్‌గా ఎదుగుతోందని స్పష్టమైంది. టెక్నాలజీ, డేటా, మల్టీడిసిప్లినరీ సహకారం ద్వారానే పేషెంట్–సెంట్రిక్ కేర్ సాధ్యమని ఈ సమ్మిట్ మరోసారి నిరూపించింది.

# ఫీజుల చర్చలు సఫలం

అంశం పై ఆదివారం అర్ధరాత్రి డిప్యూటీ సిఎం భట్టి విక్రమార్క ప్రైవేట్ యాజమాన్యాలతో చ ర్చించినప్పటికీ ప్రభుత్వం నుంచి స్పష్టమైన హామీ రాకపోవడంతో ప్రైవేట్ యాజమాన్యాలు సోమవారం కాలేజీలు మూసివేసి బంద్‌ను పాటించాయి. ఈ అంశంపై సోమవారం సచివాలయంలో డిప్యూటీ సిఎం భట్టివిక్రమార్క,మంత్రి శ్రీధర్‌బాబు, ఉత్తమ్‌కుమార్‌రెడ్డి, సిఎస్ రామకృష్ణారావు, ఉన్నత విద్యామండలి చైర్మన్ బాలకిష్టారెడ్డి ప్రైవేట్ కళాశాలల యాజమాన్యాల ప్రతినిధులతో జరిపిన చర్చలు సఫలమయ్యాయి. అనంతరం మంత్రులు, కళాశాల యాజమాన్యాలు సంయుక్తంగా మీడియా సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా డిప్యూటీ సిఎం మల్లు భట్టివిక్రమార్క మాట్లాడుతూ..విద్యార్థుల భవిష్యత్తు తె లంగాణ ప్రభుత్వానికి అత్యంత ప్రాధాన్యతతో కూడిన అంశం అని పేర్కొన్నారు. ఫీజు రీయింబర్స్‌మెంట్ ప థకం పేద, మధ్యతరగతి విద్యార్థులకు వరంలాంటిదని వ్యాఖ్యానించారు. గత బిఆర్‌ఎస్ ప్రభుత్వం ఫీజు రీయింబర్స్‌మెంట్ పథకాన్ని ఛిన్నాభిన్నం చేసిందని, పదేళ్ల పాటు ఫీజు రీయింబర్స్‌మెంట్ నిధులను పెండిగ్‌లో పెట్టి భారంగా మార్చిందని మండిపడ్డారు. గత ప్రభుత్వం విధ్వంసం చేసిన అంశాలను తాము క్రమక్రమంగా సరిదిద్దుతున్నామని తెలిపారు. విద్యార్థుల భవిష్యత్తు దృష్ట్యా ఫీజు రీయింబర్స్‌మెంట్ సమస్యను పరిష్కరిస్తామని ప్రకటించారు.ఈ పథకానికి సంబంధించి కళాశాలల వద్ద రూ.600 కోట్ల విలువైన టోకెన్లు ఉన్నాయని, ఇప్పటికే టోకెన్లు ఇచ్చిన రూ.600 కోట్ల నిధులు ఈ వారంలోనే విడుదల చేస్తామని హామీ ఇచ్చామని తెలిపారు. తమ విజ్ఞప్తి మేరకు కళాశాలల బంద్‌ను విరమించుకున్నట్లు యాజమాన్యాలు చెప్పాయని, బంద్ విరమణకు ముందుకొచ్చిన యాజమాన్యాలకు డిప్యూ టీ సిఎం భట్టి విక్రమార్క ధన్యవాదాలు తెలిపారు. భవిష్యత్తులో ఫీజు రీయింబర్స్‌మెంట్ అంశంపై సమస్య తలెత్తకుండా యాజమాన్యాల ప్రతినిధులు కొన్ని సూచనలు చేశారని, దాని లోతుగా అధ్యయనం చేసి రేషనలైజేషన్ కోసం కమిటీని నియమిస్తామని వెల్లడించారు. రెండు మూడు రోజుల్లో అధికారులు, యాజమాన్యాలతో కలిసి కమిటీని ప్రకటించనున్నట్లు పేర్కొన్నారు.తమ కష్టాలను అర్థం చేసుకుని ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిల్లో రూ.600కోట్లు ప్రభుత్వం విడుదల చేయ డం శుభసూచికం అని ఫెడరేషన్ ఆఫ్ అసోసియేషన్ ఆఫ్ తెలంగాణ హయ్యర్ ఎడ్యుకేషన్(ఫతి) చైర్మన్ రమేష్ పేర్కొన్నారు. ప్రభుత్వం నుంచి స్పష్టం హామీ లభించిన నేపథ్యంలో తాము తలపెట్టిన సమ్మెను విరమిస్తున్నట్లు ప్రకటించారు. తాము ఎప్పుడూ ప్రభుత్వానికి అన్ని విధాలా సహకారం అందించామని, భవిష్యత్తులో కూడా ప్రభుత్వానికి అన్ని విధాలా సహకారం అందిస్తామని తెలిపారు.

# వక్ఫ్‌పై పాక్షిక స్టే

బిఆర్ గవా య్, న్యాయమూర్తి ఆగస్టీన్ జార్జి మసిహ్‌తో కూ డిన ధర్మాసనం సుదీర్ఘరీతిలో 128 పేజీల మ ధ్యంతర ఉత్తర్వులు వెలువరించింది. ఇక ఇప్పు డు చట్ట సవరణల్లో భాగంగా ఉన్న వక్ఫ్ బోర్డుల ఏర్పాటు అర్హత విషయంపై స్పష్టత ఇ చ్చింది. ఐదు సంవత్సరాలుగా ఇస్లామ్ మతాచారాలను పాటించే వారే వక్ఫ్ ఏ ర్పాటుకు అర్హులనే క్లా జ్‌ను నిలిపివేసింది. ఏ విషయంలో అయినా సం స్థల రా జ్యాంగబద్ధతకు ఎక్కువగా అనుకూలత ఉంటే , ఆ ప్రక్రియ విధించడం జరిగిందని, ఈ విధంగా తమ రూలింగ్ సమతూకత , సమానత పాటింపులను గుర్తించాలని తెలిపారు. వక్ఫ్ ఆస్తులకు సంబంధించి జిల్లాల కలెక్టర్ల నిర్ణయాధికారంపై స్టే వెలువరించారు. ఇక కేంద్రీయ వక్ఫ్‌బోర్డులో మొత్తం 20 మంది సభ్యులకుగాను నలుగురికి మించి ముస్లిమేతరులు ఉండకుండా చూడాలని స్పష్టం చేసింది. ఇక రాష్ట్రాల వక్ఫ్‌బోర్డులలో మొత్తం 11 మంది సభ్యులలో ముగ్గురికి మించి ముస్లిమేతరులను తీసుకోరాదని కోర్టు ఆదేశించింది. ఈ ఏడాది ఎప్రిల్‌లో పార్లమెంట్‌లో వక్ఫ్ చట్టం సవరణ బిల్లును ఆమోదించిన కొద్ది గంటల వ్యవధిలోనే సుప్రీంకోర్టులో వరుసగా వందకుపైగా దాఖలైన పిటిషన్లపై విచారణ జరిపిన సుప్రీం తాజాగా మధ్యంతర ఉత్తర్వులు వెలువరించింది.వక్ఫ్ ఆస్తులను ఏ విధంగా పరిగణనలోకి తీసుకోవాలనేది ఉత్తర్వుల్లో కోర్టు స్పష్టం చేసింది. నియుక్త అధికారి ఒకవేళ సంబంధిత ఆస్తులు ప్రభుత్వ ఆస్తులని తేల్చివేస్తే దీనికి సంబంధించి సదరు అధికారి రెవెన్యూ రికార్డులలో మార్పులు చేయాల్సి ఉంటుంది. తరువాత రాష్ట్ర ప్రభుత్వానికి నివేదిక అందించాల్సి ఉంటుందని ధర్మాసనం స్పష్టం చేసింది. సంబంధిత ట్రిబ్యునల్ లేదా అధికారి సరైన నిర్థారణ చేయనంత వరకూ వక్ఫ్ బోర్డు వారు ఎట్టి పరిస్థితుల్లోనూ అట్టి భూములను క్రయ విక్రయాలకు పెట్టరాదు, రెవెన్యూ రికార్డుల్లోకి చేర్చరాదు. బోర్డు రికార్డులను తారుమారు చేయరాదు. సవరిత చట్టంలోని సెక్షన్ 83 పరిధిలో పేరొన్న అంశాలు తేలేవరకూ వక్ఫ్ ఆస్తుల నిర్థారణ సంబంధిత సెక్షన్ 3 సి పరిధిలోకి ఆస్తులు చేరడానికి వీల్లేదు. కోర్టులు , ట్రిబ్యునల్ పూర్తి స్థాయి నిర్ధారణ జరిగే వరకూ హై కోర్టు తుది ఆదేశాలు వెలువడే వరకూ మూడో వ్యక్తుల లేదా బృందాలు ఈ ఆస్తుల్లో జోక్యం చేసుకోవడానికి వీల్లేదు.అయితే సాధ్యమైనంత వరకూ బోర్డు సంబంధించిన కార్యనిర్వాహక అధికారిగా, ప్రత్యేకించి ముస్లిం వర్గానికి చెందిన ఎక్స్ అఫిషియో సెక్రెటరీని నియమించాల్సి ఉంటుంది. ఈ మేరకు చేసిన సవరణను సుప్రీంకోర్టు యధాతథంగా ఉంచింది. ఇక ఆస్తులు ఇతర విషయాలకు సంబంధించి తమ రూలింగ్ మధ్యంతరం తాత్కాలికం అయి ఉంది. ప్రాథమిక స్థాయి నిర్ధారణగా భావించాల్సి ఉంటుంది, ఈ క్రమంలో ఇప్పుడు వెలువరించిన రూలింగ్‌పై పిటిషనర్లు కానీ ప్రభుత్వం కానీ తుది విచారణ దశలో అప్పీలుకు వెళ్లే రాజ్యాంగపరమైన హక్కు ఉంటుంది. అన్నింటికి మించి వక్ఫ్ చట్టంతో అనుసంధానం అయిన విషయం ఏమిటంటే ఆస్తులను అమ్మకాలకు పెట్టరాదు, దానాలకు లేదా వారసత్వ ధారాదత్తానికి లేదా వేరే వారికి సంక్రమింపచేసేందుకు వీల్లేదు. వక్ఫ్ అనేది కేవలం సంబంధిత మతపరమైన లేదా ధార్మిక ఉద్దేశాలకు సంబంధించినదే. అంటే మసీదుల నిర్మాణాలు , మదర్సాలు, ఆసుపత్రులు, ప్రజా సేవా సంస్థల ఏర్పాటు సంబంధితమే అని తేల్చిచెప్పారు. దీనిని ఎవరూ కాదనడానికి వీల్లేదని తెలిపారు.

# వక్ఫ్ సవరణ చట్టం 2025పై సుప్రీంకోర్టు మధ్యంతర ఉత్తర్వులను స్వాగతించిన కెటిఆర్

వక్ఫ్ సవరణ చట్టం 2025పై సుప్రీంకోర్టు ఇచ్చిన మధ్యంతర ఉత్తర్వులను బిఆర్‌ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కెటిఆర్ స్వాగతించారు. ఈ చట్టంలోని వివాదాస్పద నిబంధనలపై బిఆర్‌ఎస్ మొదటి నుంచి తన ఆందోళనలను గట్టిగా వినిపించిందని ఆయన పేర్కొన్నారు. ఈ చట్టం ప్రగతిశీలత ముసుగులో దేశంలో విభజన రాజకీయాలకు, మత సామరస్యానికి విఘాతం కలిగించడానికి ప్రయత్నిస్తోందని తాము ఎప్పుడూ చెబుతూనే ఉన్నామని అన్నారు. వక్ఫ్ సవరణ చట్టంలోని సమస్యలపైన తాము పోరాడామని తెలిపారు. ఒక వ్యక్తి ముస్లిం అని ఎవరు నిర్ణయిస్తారు.. ప్రభుత్వ అధికారి ఏకపక్షంగా వక్ఫ్ ఆస్తుల యాజమాన్యాన్ని ఎలా నిర్ణయిస్తారు.. ఇలాంటి అనేక సమస్యలు ఈ చట్టంలో ఉన్నాయి, ఇవి విభజన రాజకీయాలకు ఆజ్యం పోయగలవు అని వ్యాఖ్యానించారు. బిఆర్‌ఎస్ పార్టీ ఎల్లప్పుడూ దేశంలోని మత సామరస్య వాతావరణాన్ని పరిరక్షించడానికి కృషి చేస్తోందని కెటిఆర్ స్పష్టం చేశారు. రాజకీయాల కన్నా దేశ ఐక్యత ముఖ్యమని



తాము విశ్వసిస్తామని తెలిపారు.వక్ఫ్ సవరణ బిల్లుకు వ్యతిరేకంగా రాజ్యసభలో తమ పార్టీ సభ్యులు పూర్తి శక్తితో పోరాడారని, భవిష్యత్తులో కూడా అవసరమైనప్పుడు దేశ సమగ్రత కోసం పోరాడుతూనే ఉంటామని తెలిపారు. బిఆర్‌ఎస్ అధ్యక్షుడు కెసిఆర్ నాయకత్వంలో తెలంగాణ మైనార్టీల సంక్షేమంలో గొప్ప పురోగతి సాధించిందని గుర్తు చేశారు. కెసిఆర్ పది సంవత్సరాల పాలనలో రాష్ట్రంలో ఒక్క మత ఘర్షణ కూడా జరగలేదని, ఇది తమ ప్రభుత్వ నిబద్ధతకు నిదర్శనం అని వ్యాఖ్యానించారు. తమ స్వార్థ రాజకీయాల కోసం దేశ మత సామరస్యాన్ని దెబ్బతీయాలని చూసే ఎవరికైనా వ్యతిరేకంగా తాము పోరాడుతామని స్పష్టం చేశారు. బిఆర్‌ఎస్ పార్టీ భారత రాజ్యాంగాన్ని గౌరవిస్తుందని, దాని విలువలను నిలబెట్టడానికి కృషి చేస్తుందని తెలిపారు.కెసిఆర్ పాలనలో మైనార్టీలు పరిపాలనలో కీలక భాగమయ్యారని, షాదీ ముబారక్, రంజాన్ తోఫా వంటి అనేక మైనార్టీ సంక్షేమ పథకాలను తాము రూపొందించి, అమలు చేశామని పేర్కొన్నారు. ఈ పథకాలు తమ ప్రభుత్వ హయాంలో మైనార్టీలకు ఎంతో లబ్ధి చేకూర్చాయని తెలిపారు.

# చట్టవిరుద్ధమైతే సర్ రద్దు చేస్తాం

%న్యూఢిల్లీ : బీహార్ ఓటరు జాబితా ప్రత్యేక సమగ్ర సవరణకు ఎన్నికల కమిషన్ అనుసరించిన పద్ధతిలో ఏదైనా చట్టవిరుద్ధంగా కనిపిస్తే మొత్తం 'ఎస్‌ఐఆర్'ను రద్దు చేస్తామని సుప్రీం కోర్టు ఎన్నికల కమిషన్‌ను సో మవారం హెచ్చరించింది. అయితే రా జ్యాంగ సంస్థ అయిన ఎన్నికల సంఘం ఎన్నికల నిర్వహణలో సరైన నిబంధనలను పాటించిందని భావిస్తున్నట్టు పేర్కొంది. బీ హార్‌లో ఈసీ చేపట్టిన ఓటరు జాబితా సర్వే కు వ్యతిరేకంగా దాఖలైన వ్యాజ్యాన్ని విచారించిన జస్టిస్ సూర్యకాంత్, జస్టిస్‌జోయ్ మాల్య బాగ్చిలతో కూడిన ధర్మాసనం ఈ వ్యాఖ్యలు చేసింది. ప్రస్తుతం ఈ విషయంపై తాము అసంపూర్తి అభిప్రాయాలు వెల్లడించలేమని, అక్టోబర్ 7న తుది వాదనలు విన్న తరువాత తీర్పును వెలువరిస్తామని, బీహార్ ఎస్‌ఐఆర్‌పై తమ తీర్పు పా న్‌ఇండియా ఎస్‌ఐఆర్‌కు వర్తిస్తుందని అ త్యున్నత న్యాయస్థానం స్పష్టం చేసింది.దే శం మొత్తం మీద నిర్వహించే ఇలాంటి కసరత్తును తాము ఆపబోమని కోర్టు స్పష్టం చేసింది. సెప్టెంబర్ 30 న ప్రచురించిన ఓటర్ల తుది జాబితాకు ఈ కేసు విచారణకు ఎటువంటి తేడా ఉండదని వివరించింది. తేడా ఏమిటంటే అందులో ఏవైనా అక్రమా లు జరిగాయని తాము సంతృప్తి చెందితే ఈ ప్రక్రియను పక్కన పెడతామని పేర్కొం ది. బీహార్ ఎస్‌ఐఆర్ ప్రక్రియలో 12వ గు ర్తింపు పత్రంగా ఆధార్‌ను చేర్చాలంటూ సె ప్టెంబర్ 8న ఎన్నికల కమిషన్‌కు ఇచ్చిన ఉత్తర్వులను సవరించేందుకు సుప్రీం కోర్టు నిరాకరించింది. ఎలక్షన్ కమిషన్ తరుఫు న విచారణకు హాజరైన సీనియర్ అడ్వకేట్ రాకేష్ ద్వివేది ఎస్‌ఐఆర్ ప్రక్రియ తుది స మీక్ష



పూర్తయ్యేవరకు విచారణను వా యిదా వేయాలని కోర్టును అభ్యర్థించారు. అసోసియేషన్ ఫర్ డెమొక్రటిక్ రిఫార్మ్ (ఎడిఆర్) అనే ఎన్‌జివొ తరఫున హాజరైన సీనియర్ అడ్వకేట్ గోపాల్ శంకర్‌నారాయణన్ ఇతర రాష్ట్రాల్లోనూ ఎస్‌ఐఆర్ నిర్వహించడానికి ఎన్నికల కమిషన్ సన్నాహాలు చేస్తోందని,ఈ ప్రక్రియ లోని చట్టపరమైన అంశాన్ని కోర్టు దృష్టికి తెస్తున్నామని, రా జ్యాంగ పథకం యొక్క వక్రీకరణ కనిపిస్తే ఇది కొనసాగకూడదని తాము ఒత్తిడి తెస్తామని పేర్కొన్నారు. ఉన్న ఫలంగా అమలు లోకి వచ్చిన ఈ నిర్ణయం ఇతర రాష్ట్రాల్లో కొనసాగకూడదన్నారు. కాంగ్రెస్ తరఫున సీనియర్ అడ్వకేట్ అభిషేక్ సింఘ్వీ వాద న వినిపించారు. దేశం మొత్తం మీద ఎస్‌సిఆర్ నిర్వహిస్తామని ఎన్నికల కమిషన్ ప్రకటించినందున వీలైనంత త్వరలో ఈ విచారణ చేపట్టాని అభ్యర్థించారు.

## షాపుల ముందు కొత్త బోర్డులు పెట్టాల్సిందే..

ఉన్న నాలుగు (5%, 12%, 18%, 28%) పన్ను శ్లాబులను ఇప్పుడు రెండు కేటగిరీలకు (5%, 18%) సరళీకరించినట్లు ఆమె వివరించారు. ఈ సంస్కరణ ద్వారా దేశంలోని 140 కోట్ల మంది ప్రజలపై పన్ను భారం తగ్గుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు. జీఎస్టీ తగ్గింపును క్షేత్రస్థాయిలో పక్కాగా అమలు చేసే బాధ్యతను రాష్ట్ర ప్రభుత్వాలు తీసుకోవాలని, దీనిపై ఇప్పటికే అన్ని రాష్ట్రాలకు ఆదేశాలు జారీ చేశామని నిర్మలా సీతారామన్ పేర్కొన్నారు.

## నాకు డబ్బుకు కొదవలేదు... నా బుర్రలో రూ.200 కోట్ల విలువైన ఆలోచనలున్నాయి: గడ్కరీ

తన ఆర్థిక స్థితిగతులపై వస్తున్న విమర్శలకు కేంద్ర రవాణా శాఖ మంత్రి నితిన్ గడ్కరీ గట్టిగా బదులిచ్చారు. "నాకు డబ్బుకు కొదవలేదు. నా మెదడులో రూ.200 కోట్ల విలువైన ఆలోచనలు ఉన్నాయి. నేను మోసం చేయకుండానే సంపాదిస్తున్నాను" అని ఆయన స్పష్టం చేశారు.నాగ్‌పూర్‌లో జరిగిన ఒక కార్యక్రమంలో గడ్కరీ మాట్లాడుతూ, తనకు నెలకు రూ.200 కోట్ల ఆదాయం వస్తోందని చెప్పారు. "ఎవరినీ మోసం చేయాల్సిన అవసరం నాకు లేదు. నా వ్యాపారాలు నిజాయతీతో నడుస్తున్నాయి" అని స్పష్టం చేశారు. తన కుమారులు వ్యాపారాల్లో ఉన్నప్పటికీ, తాను వారికి కేవలం సలహాదారుడిగా మాత్రమే ఉన్నానని ఆయన తెలిపారు."ఇటీవల నా కుమారుడు ఇరాన్ నుంచి 800 కంటైనర్ల ఆపిల్స్‌ను దిగుమతి చేశాడు. అలాగే 1000 కంటైనర్ల అరటిపళ్లను ఎగుమతి చేశాడు. మా వ్యాపారాలు వ్యవసాయాన్ని ప్రోత్సహించేందుకే. నాకు డబ్బుకు కొదవలేదు" అని ఆయన పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఈ20 ఇంధనం (20 శాతం ఇథనాల్ కలిపిన పెట్రోల్)పై వస్తున్న విమర్శలపై గడ్కరీ తీవ్రంగా స్పందించారు. ఈ విధానం వల్ల తన కుటుంబానికి లాభం చేకూరుతోందంటూ వస్తున్న ఆరోపణలు పూర్తిగా అవాస్తవమని ఆయన ఖండించారు."ఇది పెట్రోల్ లాబీల కుట్ర. రాజకీయంగా నన్ను లక్ష్యంగా చేసుకుని పెయిడ్ సోషల్ మీడియా ప్రచారం చేస్తున్నారు. సుప్రీంకోర్టు కూడా ఈ20పై దాఖలైన పిల్‌ను తిరస్కరించింది" అని ఆయన గుర్తు చేశారు.ఈ ఇంధనం సురక్షితమైనదని, ఇది దిగుమతి ప్రత్యామ్నాయంగా, కాలుష్యాన్ని తగ్గించేందుకు, రైతులకు లాభం చేకూర్చే విధంగా రూపొందించామని గడ్కరీ వివరించారు.

పరిశ్రమలు – లాభం కాదు, వ్యవసాయ ప్రోత్సాహమే లక్ష్యం:ప్రస్తుతం తాము షుగర్ ఫ్యాక్టరీ, డిస్టిల్లరీ, పవర్ ప్లాంట్ లాంటి వ్యాపారాలు నిర్వహిస్తున్నట్టు గడ్కరీ తెలిపారు. కానీ ఇవన్నీ వ్యక్తిగత లాభం కోసం కాకుండా రైతులకు మద్దతుగా నిర్వహిస్తున్నట్టు ఆయన వెల్లడించారు.

## కేరళలో ప్రాణాంతక అమీబా.. మెదడు కణాలు తినేసే రకం.. 18మంది మృతి

బ్యాక్టీరియాను అమీబియాక్ మెనిన్‌గోఎన్‌సెఫాలిటిస్ కేసుగా వ్యవహరిస్తారు. తిరువనంతపురంలో ఓ 17 సంవత్సరాల బాబుకు ఈ బ్యాక్టీరియా సోకింది. దూర ప్రాంతాల నుంచి ఇక్కడికి వచ్చే యాత్రికులు దీని విషయంలో జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు.సంబంధిత కేసులతో అక్కులం టూరిస్ట్ గ్రామం వద్ద ఉన్న స్విమ్మింగ్ పూల్‌ను రాష్ట్ర ఆరోగ్య శాఖ వెంటనే సందర్శకులు రాకుండా మూసివేయించింది. ఈ స్విమ్మింగ్ పూల్‌లోనే జలకాలాడిన బాలుడికి ఈ అమీబియా సోకిందని నిర్థారణ అయింది. దీనితో ఇక్కడి జలాల నమూనాలను పరీక్షలకు పంపించారు. ప్రజలు నిలువ ఉండే లేదాద కలుషిత నీటి కొలనులలోకి దిగరాదని, తలస్నానాలకు దిగరాదని రాష్ట్ర ఆరోగ్య మంత్రి వీణా జార్జి సూచించారు. అధికార యంత్రాంగం వెంటనే అన్ని జాగ్రత్తలు తీసుకోవాలని ఆదేశించారు. సాధారణంగా ఈ బ్యాక్టీరియా ముక్కు ద్వారా లేదా తల నుంచి లోపలికి చేరుతోంది. కోజికోడ్ వైద్య కళాశాల ఆసుపత్రిలో ఇప్పటికే ఈ బ్యాక్టీరియాతో చికిత్స పొందుతూ ఇద్దరు మృతి చెందారు. దీనితో పలు ప్రాంతాలలో ఈ బ్యాక్టీరియాపై ఆందోళన నెలకొంది.

## నేపాల్ మంత్రివర్గ విస్తరణ.. ముగ్గురు కొత్త మంత్రులు ప్రమాణం

నేపాల్ అధ్యక్షుడు రామచంద్ర పౌడెల్ సోమవారం నియమితులైన ముగ్గురు మంత్రులతో ప్రమాణస్వీకారం చేయించారు. ఆ ముగ్గురిని కొత్తగా నియమితులైన తాత్కాలిక ప్రధాని సుశీలా కర్కి(73) తన మంత్రివర్గంలోకి చేర్చుకున్నారు. కర్కి నేపాల్ తొలి మహిళా ప్రధానిగా ఆదివారం బాధ్యతలు చేపట్టారు. తర్వాత ఆమె కుల్మాన్ ఘీసింగ్, రామేశ్వర్ ఖనాల్, ఓం ప్రకాశ్ ఆర్యల్‌ను మంత్రులుగా చేర్చుకున్నారు. ఇదిలావుండగా ముగ్గురు నూతన మంత్రుల ప్రమాణస్వీకార కార్యక్రమం ఇక్కడి మహారాజ్‌గంజ్‌లోని శీతల్ నివాస్‌లోని రాష్ట్రపతి కార్యాలయంలో జరిగింది.ప్రమాణస్వీకారం తర్వాత ఆ ముగ్గురు తమ బాధ్యతలు చేపట్టారు. కుల్మాన్ ఘీసింగ్‌కు మూడు మంత్రిత్వ శాఖలు అప్పగించారు. అవి: ఇంధనం, జనవనరులు నీటిపారుదల, భౌతిక మౌలిక సదుపాయాలు రవాణా, పట్టణాభివృద్ధి. రామేశ్వర్ ఖనాల్ ఆర్థిక మంత్రిగా ప్రమాణ స్వీకారం చేశారు. ఆయన కమ్యూనికేషన్స్, ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ మంత్రిత్వ శాఖను కూడా నిర్వహిస్తారు. ఓం ప్రకాశ్ ఆర్యల్ హోం వ్యవహారాలు, చట్టం, న్యాయం, పార్లమెంటరీ మంత్రిగా, కార్మిక, ఉపాధి, సమాజిక భద్రతా మంత్రిత్వ శాఖ మంత్రిగా ప్రమాణస్వీకారం చేశారు. నేపాల్‌లో అవినీతి, సామాజిక మాధ్యమాల నిషేధానికి వ్యతిరేకంగా దేశవ్యాప్తంగా 'జన్ జెడ్' గ్రూప్ చేసిన ఆందోళనలో కనీసం 72 మంది చనిపోయారు.. ప్రధాని కె.పి.శర్మ ఓలి పదవీచ్యుతుడయ్యారు.

## వంతరాపై సుప్రీం కోర్టు క్లీన్‌చిట్



న్యూఢిల్లీ : గుజరాత్ లోని జామ్‌నగర్‌లో జులాజికల్ రిస్కు, రీహేబిలిటేషన్ (వన్యమృగ ప్రమాద నివారణ, పునరావాస ) కేంద్రం వంతరాపై దర్యాప్తు చేపట్టిన ప్రత్యేక దర్యాప్తు బృందం క్లీన్‌చిట్ ఇచ్చినట్టు సుప్రీం కోర్టు సోమవారం వెల్లడించింది. ఈ కేంద్రానికి ఏనుగుల తరలింపును సవాలు చేస్తూ దాఖలైన ప్రజా ప్రయోజన వ్యాజ్యాన్ని జస్టిస్ పంకజ్ మిథల్, జస్టిస్ పిబి వరాలేలతో కూడిన ధర్మాసనం విచారించింది. వంతరాపై ప్రత్యేక దర్యాప్తు బృందం ఇచ్చిన నివేదికను పరిశీలించిన అనంతరం ఈ విషయంపై వివరణాత్మఖ ఉత్తర్వులు జారీ చేస్తామని సుప్రీం కోర్టు తెలిపింది.

వంతరాలో చట్టాలను పాటించట్లేదని, విదేశాలు, వివిధ రాష్ట్రాల నుంచి ఏనుగులను అక్రమంగా తీసుకు వస్తున్నారని ఆరోపిస్తూ దాఖలైన వ్యాజ్యాలపై సుప్రీం కోర్టు సిట్ దర్యాప్తునకు ఆదేశించింది. దీనిపై సుప్రీం కోర్టు జస్టిస్ జాస్తి చలమేశ్వర్ నేతృత్వంలో ఏర్పాటైన సిట్ ఈనెల 12న నివేదిక సమర్పించింది. సీ. ఆర్. జయసుకిన్ అనే వ్యక్తి దాఖలు చేసిన పిటిషన్ అస్పష్టమైనదిగా పేర్కొంటూ అత్యున్నత న్యాయస్థానం తోసిపుచ్చింది.

## ఇమిగ్రేషన్ దుష్ఫలితం.. భారతీయుడి హత్యపై ట్రంప్ స్పందన

హుస్టన్: అమెరికాలోని డల్లాస్‌లో మోటెల్ మేనెజర్ అయిన ఓ భారతీయ సంతతి వ్యక్తి దారుణ హత్యను ప్రెసిడెంట్ డొనాల్డ్ ట్రంప్ ఖండించారు. ఇది గర్హనీయం అన్నారు. దేశంలో అక్రమ రీతిలో ఉన్న ఇమిగ్రేషన్ విధానంతోనే ఇటువంటి దురాగతాలు జరుగుతున్నాయని విమర్శించారు. అక్రమ విదేశీయుడు, ఇంతకు ముందు నేరచర్యల రికార్డు ఉన్న క్యూబా వలసదారు చేతిలోనే అత్యంత క్రూరంగా ఈ భారతీయ సంతతి వ్యక్తి హతుడు కావడం బాధాకరం అన్నారు. కర్నాటకు చెందిన 50 సంవత్సరాల చంద్రమౌళి బాబ్ నాగమల్లయ్యను డల్లాస్‌లోని డౌన్‌టౌన్ సూట్స్ మోటెల్‌లోతాను అధికారిగా ఉన్న చోటనే ఈ నెల 10 వ తేదీన ఆయన భార్య, కుమారుడి ముందే అత్యంత కిరాతకంగా చంపివేశారు. నిందితుడిని 37 సంవత్సరాల యోర్డానిస్ కోబోస్ మార్టినెజ్, క్యూబావాసి అని నిర్ధారించారు.ఈ వ్యక్తిపై హత్యానేరం పై విచారణ సాగుతోంది. హతుడి అంత్యక్రియలు రెండు రోజుల క్రితం ఆయన స్నేహితులు, సమీప బంధువుల సమక్షంలో జరిగాయి.

సత్యమేవ జయతే

మంగళవారం16 సెప్టెంబర్ 2025

# ప్రజా సమస్యలను సత్వరమే పరిష్కరించాలి.





## వికారాబాద్ జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్.

సత్య మే వ జయతే వికారాబాద్ జిల్లా.. ప్రతినిధి : ప్రజా సమస్యలను సత్వరమే పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ ప్రతిక్ జైన్ అధికారులను ఆదేశించారు. సోమవారం నిర్వహించిన ప్రజావాణికి103 ఫిర్యాదులు వచ్చాయని తెలియజేశారు.సోమవారం సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయ సమావేశ మందిరంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమానికి 103 ఫిర్యాదులు వచ్చాయి. జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన ఫిర్యాదుదారులు తమ సమస్యలను కలెక్టర్ తో పాటు, అదనపు కలెక్టర్లు లింగ్యా నాయక్, సుధీర్, ట్రైనీ కలెక్టర్ హర్ష్ చౌదరి, డి ఆర్ ఓ మంగ్లీ లాల్, ఆర్ డి ఓ వాసు చంద్ర, లకు విన్నవిస్తూ ఫిర్యాదు లు సమర్పించారు. అట్టి ఫిర్యాదులను పెండింగ్ లో ఉంచకుండా ఎప్పటికప్పుడు పరిశీలన జరుపుతూ, సమస్యలను సత్వరమే పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో వివిధ శాఖల జిల్లా అధికారులు పాల్గొన్నారు..

# ప్రైవేట్ విద్యాసంస్థలపై ట్రేడ్ లైసెన్స్ పేరుతో కోరాడా జులిపించడం తగదు

## మాజీ కార్పొరేటర్ సురేష్ రెడ్డి..




కుత్బుల్లాపూర్, సెప్టెంబర్ 15,సత్యమేవ జయతే ప్రతినిధి:- కుత్బుల్లాపూర్ మున్సిపల్ పరిధిలోని ప్రైవేట్ పాఠశాలలకు ట్రేడ్ లైసెన్స్ పేరుతో నోటీసులు జారీ చేయడం ఎంతవరకు సమంజసమని మాజీ కార్పొరేటర్ సురేష్ రెడ్డి ప్రభుత్వాన్ని దుయ్యాబట్టారు.సోమవారం ప్రజావాణి కార్యక్రమం లో డిప్యూటీ కమిషనర్ నరసింహ రెడ్డి కి కుత్బుల్లాపూర్ మండల ప్రైవేట్ పాఠశాల యాజమాన్యలతో కలిసి సురేష్ రెడ్డి వినతి పత్రం అందజేశారు.ఈ సందర్బంగా సురేష్ రెడ్డి మాట్లాడుతూ... హైకోర్టు ఆఫ్ తెలంగాణ , ప్రైవేట్ పాఠశాలలకు మరియు విద్యా సంస్థలకు ట్రేడ్ లైసెన్స్ అవసరంలేదని 2022 వ సంవత్సరం ఆర్డర్స్ కూడా ఇచ్చిందని ఉప-కమీషనర్ కి తెలిపారు. ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం తీసుకుంటున్న ఇలాంటి చర్యల వల్ల మధ్యతరగతి పాఠశాలపై తీవ్రప్రభావం చూపుతుందని, పాఠశాల యాజమాన్యాలు దివాళా తీసే పరిస్థితి నెలకొంటుందని పేర్కొన్నారు.ఈ చర్యను తాము తీవ్రంగా ఖండిస్తూ ఇలాంటి అక్రమ చర్యలను,అక్రమ వసూళ్లను ఇకమీదట చేయొద్దని, ఇకమీదట ఇలా జరిగితే పాఠశాల సిబ్బందితోపాటు విద్యార్థిని విద్యార్థులతో కలిసి పెద్ద ఎత్తున ధర్నా చేస్తామని హెచ్చరించారు.అలాగే మున్సిపల్ పరిధిలోని ఇండ్లకు చాలా వరకు 100% వంద శాతం పన్ను వేస్తున్నారని, తమ డివిజన్ గల కడు పేద వారిపై పన్నుల పేరుతో అధిక భారం వెయ్యొద్దని ప్రజావాణిలో స్థానికులతో కలిసి వినతిపత్రం అందించారు.ఈ కార్యక్రమంలో సురేష్ రెడ్డి తో పాటు డివిజన్ అధ్యక్షులు శ్రీకాంత్, ప్రధాన కార్యదర్శి శివాజీ,ప్రైవేట్ పాఠశాల యాజమాన్య కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

# వృద్ధులకు పింఛన్ పెంచాలని తహశీల్దార్ కార్యాలయం ముట్టడి

## యం యస్ పి జిల్లా కార్యదర్శి గంధగల్ల ప్రసాద్ మాదిగ



సత్యమేవ జయతే:హత్నూర/ పద్మశ్రీ మందకృష్ణ మాదిగ పిలుపుమేరకు వికలాంగుల హక్కుల పోరాట సమితి ఏమ్మార్పియాస్ ఎమ్మెస్పీ మండల ఇంచార్జీ నల్లోల్ల మొగులయ్య మాదిగ ఆధ్వర్యంలో హత్నూర తహసీల్దార్ కార్యాలయన్ని ముట్టడించారు. ఈ కార్యక్రమనికి ముఖ్య అతిథులుగా ఎమ్మెస్పీ జిల్లా కార్యదర్శి గంధగల్ల ప్రసాద్ మాదిగ హాజరై మాట్లాడారు తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గత ఎన్నికల సమయంలో తమ కాంగ్రెస్ ప్రభుత్వం అధికారలోకి రాగానే వికలాంగులకు రూ. 6000 వృద్దులకు వితాంతువులకు ఒంటరి మహిళలకు నేత గీత బీడీ కార్మికులతో పాటు ఇతర పెన్షన్ దారులకు రూ. 2000 నుండి రూ 4000 పెంచుతానని హామీ ఇచ్చారు కాంగ్రెస్ పార్టీ ఎన్నికల మేనిఫెస్టోలో కూడా వాగ్దానం చేశారు కాని ప్రభుత్వం ఏర్పడి 22 నెలలు గడిచిన ఎప్పటివరకు ఇచ్చిన మాటప్రకారం పెన్షండ్లు పెంచలేదని అన్నారు.ప్రస్తుతం వస్తున్న పెన్షన్ ఏమాత్రం సరిపోవడం లేదని ప్రస్తుత నీతవసర ధరలు విపరితంగా పెరగడంతో పెన్షన్ దారులు ఇబందులు పడుతున్నారని మాండ్డిపడ్డారు.స్వయంగా ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి అన్నారు. రాష్ట్ర ఆర్థిక బడ్జెట్ పెరిగింది ఈక్కడ సూర్యుడు అక్కడ మొలిసిన అక్కడ సూర్యుడు ఎక్కడ మొలిసిన ఏదిఎమైన పెన్షన్ పెంచితీరుతానని అన్నారు. కనుక ఇచ్చినమాటకు కట్టుబడి నిస్సహాయస్థితి నిరాధరన వల్ల ఏప్పటికే ఎన్నో అవమానాలు అవహెలనలు ఎదురుకొంటున్న అందవికర వికలాగులు వృద్దులు వితాంతువులతో పాటు ఇతరపెన్షన్ దారుల యొక్క దినమైన పరిస్థిని అర్థం చేసుకొని పెన్షన్ పెంచాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో యం అర్ పి యస్ మండల ఇంచార్జీ మొగులయ్య మాదిగ, ఎల్లయ్య మాదిగ, రాజు మాదిగ, వికలాగులు వృద్దులు వితాంతువులతో పాటు ఇతర పెన్షన్ దారులు పాల్గొన్నారు.

# అధిక ధరలకు యూరియా విక్రయాలు..

## యూరియా బస్తా వెనుక రూ..30 వసూలు

## వ్యవసాయ అధికారి సమక్షంలోనే ఈ తతంగం




సత్యమేవ జయతే/హత్నూర:ఒక పక్క యూరియా దొరకక రైతులు నానా గోస పడుతుంటే మరో పక్క యూరియా దొరికినా రైతులనుండి అదనంగా బస్తా కు 30 రూపాయలు వసూల్ చేస్తూ రైతులను నిలువు దోపిడీ చేస్తున్నారు. ఈ తతంగం సంగారెడ్డి జిల్లా హత్నూర మండలం దౌల్తాబాద్ లోని ఆగ్రో రైతు సేవా కేంద్రం ఫార్టిలైజర్ లో జరిగింది.రైతులు యూరియా కోసం రాత్రి పగలు అనకుండా పడిగాపులు కాస్తు లైన్లో నిలబడి నిరీక్షిస్తుంటే దానిని ఆసరాగా చేసుకొని ,సోమవారం ఆగ్రో రైతు సేవా కేంద్రం లో సాక్షాతూ మండల వ్యవసాయ అధికారి శ్రీనివాస్ రావు సమక్షంలోనే రైతులనుండి యూరియా బస్తాకు 30 రూపాయల చొప్పున డీలర్ వసూల్ చేస్తున్నారు.ప్రభుత్వం కేటాయించిన ధర రెండు వందల అరువది ఏడు రూపాయల యాభై పైసల కు అమ్మాల్సి ఉండగా రూపాయలు మూడువందల కు అమ్మడం పట్ల రైతులు తమ ఆవేదనను వ్యక్తం చేస్తున్నారు.అధికారులే డీలర్ లతో కుమ్మొక్క రైతులను నిలువు దోపిడీ చేస్తున్నారని పలువురు రైతులు ఆరోపిస్తున్నారు. వత్తాసు అక్కడే ఉన్న వ్యవసాయ అధికారిని , యూరియా బస్తా వెనుక 30రూపాయలు అదనంగా ఎందుకు వసూల్ చేస్తున్నారని విలేకరులు ప్రశ్నించగా సదరు వ్యవసాయ అధికారి హమాలీ పేరిట వసూల్ చేస్తున్నట్లు తెలిపారు.

## ట్రిబుల్ ఆర్ లో భూములు కోల్పోతున్న రైతుల ధర్నా %-% వికారాబాద్ ఆర్డీవోకు మెమోరండం.. తెలంగాణా రాష్ట్ర బీసీ మాజీ మెంబర్.. శుభప్రద పటేల్..



సత్య మే వ జయతే వికారాబాద్ జిల్లా..వికారాబాద్ జిల్లా నవాబ్‌పేట్ మండలానికి చెందిన ట్రిబుల్ ఆర్ పరిధిలో భూములు కోల్పోతున్న రైతులు ఈరోజు వికారాబాద్ ఆర్డీవో కార్యాలయం ముందు ధర్నా నిర్వహించారు. అనంతరం ఆర్డీవోకు తమ సమస్యలపై మెమొరాండం సమర్పించారు.
రైతులు మాట్లాడుతూ %-% "ట్రిబుల్ ఆర్ పాత అలైన్‌మెంట్‌ను కొనసాగించాలి. కొత్తగా మార్పులు చేస్తే మేము ఒప్పుకోము. ఈ మార్పులు కేవలం కొంతమంది పెద్దలకు మేలు చేకూర్చేందుకే చేస్తున్నారని మేము భావిస్తున్నాము" అని అన్నారు.అదే విధంగా, "ట్రిబుల్ ఆర్ పై ఎవరైనా అభ్యంతరాలు ఉంటే 15 రోజుల్లో తెలియజేయాలని ప్రభుత్వం చెప్పింది. ఈరోజుతో ఆ గడువు ముగిసింది. ఇక మేము మూడు రోజుల సమయం మాత్రమే ఇస్తున్నాం. ఆ తర్వాత మా ఉద్యమాన్ని తీవ్రతరం చేస్తాం" అని రైతులు హెచ్చరించారు.

## వికలాంగుల పెన్షన్ 6000 /- వృద్ధులు వితంతువులు ఒంటరి మహిళలకు 4000. కండరాల బలహీనతన గల వారికి 15000 పెన్షన్ పెంచాలి..

నవాబ్ పేట్ ఎం ఆర్ పి ఎస్ ఇంచార్జి.సుధాకర్ మాదిగ.




సత్య మేవ జయతే వికారాబాద్. జిల్లా.. ఎం ఆర్ పి ఎస్ మందకృష్ణ మాదిగ పిలుపుమేరకు వికారాబాద్ జిల్లా వ్యాప్తంగా వికలాంగులు తహసీల్దార్ కార్యాలయం వద్ద ధర్నా నిర్వహించడం జరిగింది.
కాంగ్రెస్ ప్రభుత్వం వికలాంగులకు చేయూత పింఛన్దారులకు ఇచ్చిన హామీని నెరవేర్చాలి పెన్షన్లు పెంచే వరకు కాంగ్రెస్ ప్రభుత్వం పై పోరాటం ఆగదు
సోమవారం ఎం ఆర్ పి ఎస్ వికలాంగుల హక్కుల పోరాట సమితి చేయూత పెన్షన్ దారుల పోరాట సమితి ఆధ్వర్యంలో లో వికలాంగుల పెన్షన్ 6000చేయూత పెన్షన్ దారుల పెన్షన్ 4000కొత్త పెన్షన్ లు మంజూరు చేయాలనీ రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తూ నవాబుపేట్ మండలం తహసీల్దార్ కార్యాలయం ముందు ధర్నా కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమం లో వికారాబాద్ జిల్లా మహిళా అధ్యక్షురాలు పుష్ప రాణి మాదిగ మండల ఇంచార్జి సుధాకర్ మాదిగ పాల్గొని మాట్లాడుతు. రేవంత్ రెడ్డి వికలాంగులకు చేయూత పెన్షన్ పెంచడం లో నిర్లక్ష్యంవహిస్తే ప్రభుత్వం పై పోరాటం ఉధృతం చేస్తాం అన్నారు అనంతరం డిప్యూటీ తహసీల్దార్ గారికి వినతి పత్రం అందించారు ఈ కార్యక్రమం లో పెన్షన్ దారులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## చేసిన సేవలు గుర్తింపునిస్తాయి హత్నూర ఏపీఎం రాజశేఖర్





సత్యమేవ జయతే/హత్నూర: విధి నిర్వహణలో చేసిన సేవలు గుర్తింపునిస్తాయని హత్నూర ఏపిఎం రాజశేఖర్ అన్నారు. సోమవారం మండలంలోని కాసాల గ్రామ సీసీగా పనిచేసిన కిష్టయ్య బదిలీపై వెళ్తుండడంతో సోమవారం గ్రామ మహిళ సమైక్య సంఘం ఆధ్వర్యంలో సిసితో పాటు ఏపీఎంను శాలువా కప్పి ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఏపీఎం మాట్లాడుతూ అధికారులకు బదిలీ సహజమని ఎక్కడ ఉన్న విధుల పట్ల నిబద్ధతతో పనిచేయాలన్నారు. విధి నిర్వహణలో ఉద్యోగులకు బదిలీ సహజమని విధి నిర్వహణలో బాధ్యతగా మేదలగాలన్నారు. అనంతరం నూతనంగా వచ్చిన సిసి సునీతను శాలువాతో సన్మానించి స్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో గ్రామ మహిళా సంఘం అధ్యక్షురాలు హుస్నా బేగం, జిఓఏ మంజుల, మహిళా సంఘాల సభ్యులు పాల్గొన్నారు.

# సత్యమేవ జయతే



### ఐజ అఖిలపక్ష కమిటీ ఆధ్వర్యంలో ఐజ మున్సిపాలిటీ కార్యాలయం ముట్టడి విజయవంతం

### - అధికారులను నిలదీసిన అఖిలపక్షం.



సత్యమేవ జయతే – జోగులాంబ గద్వాలజోగులాంబ గద్వాల : జోగులాంబ గద్వాల జిల్లా, ఐజ మున్సిపాలిటీ కేంద్రంలో ఈరోజు అఖిలపక్ష కమిటీ ఆధ్వర్యంలో ఐజ పట్టణంలో మున్సిపాలిటీ కార్యాలయం ముందు బైఠాయించి పెద్ద ఎత్తున నిరసన చేపట్టారు. పన్నుల వసూళ్లు రాష్ట్రంలోనే 4వ స్థానానికి చేరుకున్న పనులు చేయడంలో మాత్రం అధమ స్థానంలో అధ్వానంగా ఉందని నాయకులు తీవ్ర నిరసనను వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ పన్నుల వసూళ్లలో కొలమానం లేదని ఇష్టం వచ్చిన తీరుగా పద్ధతి లేకుండా లక్షల రూపాయలు వసూలు చేశారని సొంతంగా ఇష్టం వచ్చినట్టు పన్నులు ఎక్కువ తక్కువ చేసిన ఆరోపణలు ఉన్నాయి. కేవలం టార్గెట్ కోసం మున్సిపల్ అధికారులు ఇష్టం వచ్చినట్టు రేట్లు పెంచి వసూలు చేసినట్టు ప్రజలు ఆరోపిస్తున్న కనీసం వసూలు చేసిన డబ్బుతో పట్టణంలో అభివృద్ధి చేయలేదని ఈ మున్సిపల్ కమిషనర్ నిర్లక్ష్యంగా అవినీతిపరంగా అంతులేని వ్యవహారం చేస్తున్నాడని ఆరోపిస్తూ అఖిలపక్షం ఈరోజు కార్యాలయం ముట్టడి కార్యక్రమానికి వస్తున్నారని తెలిసిన నాయకులకు సమాధానం చెప్పి గ్రామ అభివృద్ధిలో భాగస్వామ్యం చేయకుండా సెలవుపై ఈరోజే వెళ్లడం ఏమిటని వారు అధికారులను నిలదీశారు. కార్యాలయం లోపలికి పోతున్న నాయకులను అయిజ ఎస్సై ఆధ్వర్యంలో నిలువరించారు.

ఐజ పట్టణంలోని మురికినీరు ఎక్కడికక్కడే మడుగులు మడుగులుగా నీళ్లు ఆగుతున్నాయని దీంతో దోమల బెడద విపరీతంగా ఉందని నాయకులు ఆవేదన వ్యక్తం చేశారు. ముఖ్యంగా ఐజ పట్టణంలోని అన్ని వార్డుల్లో సీసీ రోడ్లు ఏర్పాటు చేయకపోవడంతో రోడ్ల ఆక్రమణ జరుగుతున్నదని ఏ రస్తా ఎటు పోతుందో ఏ వీధిలో ఏ కంప ఉందో తెలవని అగమ్య గోచర పరిస్థితి ఉందని ఈ పరిస్థితి నీ గతంలో ఎన్నడూ చూడలేదని వర్షాకాలంలో వస్తున్న వానలకు ముందు చూపులేని అధికారులు ముందస్తు చర్యలు చేపట్టలేదని ముఖ్యంగా డ్రైనేజీతో కలుషితమైన తాగునీరు వస్తున్నదని ఆరోపణలు ఉన్న పట్టించుకోవడంలేదని మడ్డి గుంత, తెలుగు పేట, చాకలి వీధి, దేవనగర్, భరత్ నగర్, గాజులపేట, బుడగ జంగాల కాలనీ, శరణ బసప్ప దొడ్డి, మాదిగ, మేకలపేట, దుర్గా నగర్, మాల పేట, కొత్త బస్టాండు తదితర సోట్ల చెరువులు తలపిస్తున్న మడుగులు ఉన్నాయని అన్నారు. గ్రామంలో పారిశుద్ధ్య కార్యక్రమాలు డ్రైనేజ్ వ్యవస్థను సిసి రోడ్లను ఏర్పాటు చేయాలని వారు ఇంజనీర్ కు మరియు మేనేజర్ కు మో మరాండం సమర్పించారు. కంపు కొడుతున్న మున్సిపాలిటీ సరిదిద్దకపోతే తీవ్ర ఆందోళన చేస్తామని హెచ్చరించారు.

ఈ కార్యక్రమంలో అఖిలపక్ష కమిటీ నాయకులు, వివిధ రాజకీయ పార్టీల నాయకులు, కుల సంఘాల నాయకులు, ప్రజాసంఘాల నాయకులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## వడ్డీ కండ్రిగ %-% పుల్లూరు గ్రామ సమస్యలు

## పరిష్కరిస్తామన్న జనసేన



సత్యమేవ జయతే – నెల్లూరు నెల్లూరు : గంగాధర నెల్లూరు నియోజకవర్గంలోని ఎస్.ఆర్.పురం మండలం ఎగువ కమ్మ కండ్రిగ పంచాయతీ పరిధిలోని వడ్డీ కండ్రిగ, పుల్లూరు గ్రామాలు అనేక సమస్యలతో బాధపడుతున్నాయి. గ్రామంలో వీధి లైట్లు లేక చీకట్లో ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు. వర్షాకాలంలో గ్రామానికి రాకపోకలు పూర్తిగా ఆగిపోవడం వల్ల లోపల ఉన్నవారు బయటకు రాలేక, బయట ఉన్నవారు గ్రామంలోకి వెళ్లలేక తీవ్రమైన ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. విద్యార్థులు కూడా పాఠశాలకు వెళ్లలేని పరిస్థితి ఏర్పడుతోంది. ఈ సమస్యల పరిష్కారానికి బలమైన బ్రిడ్జి నిర్మాణం అత్యవసరమని గ్రామస్తులు చెబుతున్నారు.

బ్రిడ్జి లేకపోవడం వల్ల గర్భిణీ స్త్రీలు, వృద్ధులు ఎక్కువగా ఇబ్బందులు పడుతున్నారని వారు తెలిపారు. గుర్రప్ప దేవాలయం నిర్మాణ దశలో ఉండగా పైన కరెంట్ తీగలు ఉండటంతో గోడల పనులు నిలిచిపోయాయి. గత సంవత్సరం దేశమ్మ అనే మహిళ ఎనిమిది నెలల గర్భవతిగా ఉన్న సమయంలో ఉధృత వర్షపు నీరు కారణంగా హాస్పిటల్‌కు వెళ్లలేక గర్భస్రావం కావడం గ్రామంలో కలకలం రేపింది. ఈ సమస్యలను ప్రభుత్వ విప్ మరియు ఎమ్మెల్యే డాక్టర్ బి.ఎం. థామస్, అలాగే గౌరవ కలెక్టర్ మరియు జిల్లా మేజిస్ట్రేట్ దృష్టికి తీసుకెళ్లి పరిష్కారం సాధిస్తామని జనసేన పార్టీ జీడీ నెల్లూరు నియోజకవర్గ ఇన్చార్జి, ఏపీ మాల వెల్ఫేర్ కోఆపరేటివ్ ఫైనాన్స్ కార్పొరేషన్ స్టేట్ డైరెక్టర్ డాక్టర్ యుగంధర్ పొన్న హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఎస్.ఆర్.పురం మండల అధ్యక్షులు చిరంజీవి, ఉపాధ్యక్షులు చార్లెస్, మహిళా నాయకురాలు సుబ్బులక్ష్మి, గ్రామస్తులు పాల్గొన్నారు.

### వికారాబాద్ తహసీల్దార్ కార్యాలయం వద్ద ధర్నా..

### వికలాంగుల పెన్షన్ 6000 /-

### వృద్ధులు వితంతువులు ఒంటరి మహిళలకు 4000. కండరాల

### బలహీనతన గల వారికి 15000 పెన్షన్ పెంచాలి

### .. వికలాంగుల హక్కుల పోరాట సమితి.. వికారాబాద్ జిల్లా అధ్యక్షులు

### ఊరడి శ్యామ్ ప్రసాద్...



సత్య మే వ జయతే వికారాబాద్ జిల్లా.. ఎం ఆర్ పి ఎస్ అధినేత మందకృష్ణ మాదిగ పిలుపుమేరకు వికారాబాద్ ఇక తహసీల్దార్ కార్యాలయం ముందు ధర్నా నిర్వహించారు.. ఈ సందర్భంగా ఊరడి శ్యామ్ ప్రసాద్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికలు ఇచ్చిన వాగ్దానాలను నెరవేర్చాలని ఆయన అన్నారు లేనిపక్షంలో రాష్ట్ర లో ఉన్న వికలాంగులతా సీఎం ఇంటిని ముట్టడిస్తామని వారు హెచ్చరించారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రతి ఒక్క వికలాంగుల ను గౌరవించాలని ఆయన అభిప్రాయపడ్డారు. పెన్షన్లు పెంచే వరకు కాంగ్రెస్ ప్రభుత్వం పై పోరాటం ఆగదు. వికారాబాద్ తహసిల్దార్ కార్యాలయం ముందు ఎమ్మార్పీఎస్ మహాధర్నా సోమవారం ఎం ఆర్ వికలాంగుల హక్కుల పోరాట సమితి చేయూత పెన్షన్ దారుల పోరాట సమితి ఆధ్వర్యంలో లో వికలాంగుల పెన్షన్ 6000చేయూత పెన్షన్ దారుల పెన్షన్ 4000కొత్త పెన్షన్ లు మంజూరు చేయాలనీ రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తూ వికారాబాద్ మండలం తహసీల్దార్ కార్యాలయం ముందు ధర్నా కార్యక్రమాన్ని నిర్వహించరు ఈ కార్యక్రమం లో ఎం ఆర్ పి ఎస్ జిల్లా అధికార ప్రతి నిది రామకృష్ణ వికారాబాద్ జిల్లా మహిళా నాయకురాలు పద్మ మ్మ సుశీల వెంకటయ్య రాజు హుస్సేన్ బి పాల్గొని మాట్లాడుతు. రేవంత్ రెడ్డి వికలాంగులకు చేయూత పెన్షన్ పెంచడం లో నిర్లక్ష్యంవహిస్తే ప్రభుత్వం పై పోరాటం ఉధృతం చేస్తాం అన్నారు అనంతరం ఎలక్షన్ డిప్యూటీ తహసీల్దార్ అనిత కు వినతి పత్రం అందించారు ఈ కార్యక్రమం లో పెన్షన్ దారులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు..

## సైబర్ నేరాలపై

## ప్రతి ఒక్కరు అవగాహన పెంచుకోవాలి..

సత్యమేవ జయతే/హత్నూర:సైబర్ నేరాలపై ప్రతి ఒక్కరూ అవగాహన పెంచుకోవాలని హత్నూర ఎస్సై శ్రీధర్ రెడ్డి అన్నారు. సోమవారం హత్నూర పోలీస్ స్టేషన్ ఆవరణలో సైబర్ మోసాల బారిన పడితే తక్షణమే 1930 కు కాల్ చేసి ఫిర్యాదు చేయండి అను ఫ్లెక్సీనీ ఏర్పాటు చేశారు.

అనంతరం ఎస్సై శ్రీధర్ రెడ్డి మాట్లాడుతూ, సైబర్ నేరాలపై ప్రతి ఒక్కరు అవగాహన పెంచుకోవాలి అన్నారు.ఇటీవల చదువుకున్న వాళ్ళు కూడా సైబర్ నేరగాళ్ల చేతిలో మోసపోతుండడం ఆందోళన కలిగిస్తుంది అన్నారు.కొందరు కొరియర్ల పేరుతో మోసాలకు పాల్పడుతున్నారని లోన్ యాప్, హాని డ్రాప్,లటరీలపేరుతో ఓటిపి మోసాలు జరుగుతున్నాయని తెలిపారు.మరికొందరు వీడియో కాల్ చేసి స్క్రీన్ రికార్డ్ చేసి బ్లాక్ మెయిలింగ్ తదితర నేరాలకు పాల్పడుతున్నారని అన్నారు . స్మార్ట్ ఫోన్లు మంచి కోసం ఉపయోగించుకుంటే జీవితం సాఫీ గా ఉంటుందన్నారు. సోషల్ మీడియా లో ఫేక్ ఫోటోలను చూసి ఆకర్షణలకు లోనై మోసపోకూడదని సూచించారు.ఇతర దేశాలు రాష్ట్రాల నుంచి ఎక్కువగా సైబర్ నేరాలకు పాల్పడుతున్నారన్నారు.మనబ్యాంకు ఖాతాలు భద్రతగా ఉండడానికి పటిష్టంగా పాస్వర్డ్ లను ఎంచుకొని సైబర్ నేరాల బారిన పడకుండా తగు జాగ్రత్తలు వహించాలన్నారు. ఎవరైనా సైబర్ నేరగాళ్ల చేతిలో మోసపోతే వెంటనే 1930 నంబర్




కు డయల్ చేసి సమాచారం అందించాలన్నారు.లేదా నేషనల్ సైబర్ క్రైమ్ పోర్టల్ లో ఫిర్యాదు చేయాలని సూచించారు.

## అంగన్ వాడి టీచర్స్ అక్రమ అరెస్టులను తీవ్రంగా ఖండిస్తున్నాం కాంగ్రెస్ ప్రభుత్వం

## ప్రజా పాలన పేరుతోనే మహిళలని అవమానకరంగా అరెస్టు చేస్తూ లాఠీచార్జ్

## చేయడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నాం.

### కేవీపీస్ జిల్లా ప్రధాన కార్యదర్శి ఉప్పలి మల్కయ్య.

.సత్య మే వ జయతే వికారాబాద్ జిల్లా..అంగన్ వాడి ఉద్యోగులను అక్రమంగా అరెస్ట్ చేసి యాలాల పోలీస్ స్టేషన్ కి తీసుకు రావడం జరిగింది. వారిని ఉద్దేశించి ఉప్పలి మల్కయ్య, బుగ్గప్ప గార్లు మాట్లాడుతూ.......సిఐటియు తెలంగాణ అంగన్వాడీ టీచర్స్ అండ్ హెల్పర్స్ రాష్ట్ర కమిటీ పిలుపుమేరకు తెలంగాణ రాష్ట్ర మంత్రుల ఇండ్ల ముందు ధర్నా కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని అందులో భాగంగా సోమవారం కొడంగల్ లో తెలంగాణ రాష్ట్రముఖ్యమంత్రి కార్యాలయం ముట్టడి అంగన్వాడి టీచర్లు హెల్పర్లు జిల్లా వ్యాప్తంగా అలాగే కోడంగల్ నియోజకవర్గంలోని ఎనిమిది మండలాల ఆధ్వర్యంలో అలాగే వికారాబాద్ జిల్లాలో ఉన్నటువంటి ఐదు ప్రాజెక్టులు అంగన్వాడి టీచర్లు ఫ్రీ ప్రైమరీ ఎడ్యుకేషన్ను అంగన్వాడీలకు ఇవ్వాలని నూతనంగా పెట్టేటటువంటి ఫ్రీ ప్రేమ ఎడ్యుకేషన్లో కొత్తగా టీచర్ ని మరియు హెల్పర్ ని పనిచేసే టీచర్కు 8 వేల రూపాయలు హెల్పర్ కు 6000 రూపాయల చొప్పున ఇవ్వడము తీవ్రంగా సిఐటియుగా వ్యతిరేకిస్తున్నాం ఫ్రీ ప్రైమరీ అంగన్వాడీలకే కేటాయించాలని ఇంకా ఉత్సవంతో పని చేస్తారని డిమాండ్ చేస్తున్నాం కొడంగల్ నియోజకవర్గంలో అంగన్వాడీల ధర్నా బుస్స చంద్రయ్య ఆధ్వర్యంలో జరిగింది.ముఖ్యమంత్రి ఇల్లు ముట్టడించడం జరిగింది ఈ కార్యక్రమానికి అంగన్వాడి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి జయలక్ష్మి గార ముఖ్యఅతిథిగా వచ్చారులి ప్రజాస్వామ్యబద్ధంగా శాంతియుతంగా చేస్తున్నటువంటి అంగన్వాడిలో పోరాటానికి పోలీసులు అత్యుస్సాం ప్రదర్శించారు. ఎక్కడికి అక్కడ అరెస్టులు కూడా చేయడం జరిగింది. ముఖ్యమంత్రి ఇంటిదగ్గర అంగన్వాడి టీచర్లకు తెలంగాణ రాష్ట్ర కార్యదర్శి జయలక్ష్మి గారికి అంగన్వాడి జిల్లా అధ్యక్షురాలు నరసమ్మ గారితో టీచర్లు హెల్పర్లు అందరితో పోలీసులకు వారికి బాగా ఘర్షణ జరగడం జరిగింది. పోలీసులు శాంతియుతంగా నిరసన చెబుతున్నటువంటి వారిని అనేక పోలీస్ స్టేషన్లో అరెస్టు చేయడం జరిగింది తాండూర్,బషీరాబాద్ పెద్దేముల్,యాలాలు బొమ్మరాజు పెట్ దుద్యాల దౌల్తాబాద్ తీసుకెళ్లడం జరిగింది కేంద్ర ప్రభుత్వము ఐసిడిఎస్ తో పాటు విద్యా వ్యవస్థను పూర్తిగా నిర్వీర్యం చేయడం కోసము నూతన జాతీయ విద్యా విధా నం చట్టాన్ని తెచ్చింది ఇంతటి ప్రమాదకరమైన విధానాలకు వ్యతిరేకంగా నిలబడవలసిన బాధ్యత రాష్ట్ర ప్రభుత్వంపై ఉంది కానీ రాష్ట్ర ప్రభుత్వం దీనికి భిన్నంగా ఐసిడిఎస్ ను పూర్తిగా నిర్వీర్యం చేయాలని కోణంలో ఎన్ ఈ పిని అమలు చేయాలని నిర్ణయం చేయడం అత్యంత దుర్మార్గం ఫ్రీ ప్రైమరీ పీఎం శ్రీ ఇంగ్లీష్ మీడియం విద్యా విధానంతో ఐదు సంవత్సరాలలోపు పిల్లలకు పిల్లలను విద్యాశాఖకు అప్పగించడం అన్యాయం ఈ నిర్ణయాన్ని రాష్ట్ర ప్రభుత్వం తక్షణమే వెనక్కి తీసుకోవాలి ఫ్రీ ప్రైమరీ పీఎం శ్రీవిద్యను అంగన్వాడి కేంద్రాలలోని నిర్వహించాలి విద్యాబోధన బాధ్యతను అంగన్వాడీ టీచర్స్ హెల్పర్స్ కు ఇవ్వాలి.అదనపు వేతనం తదితర సమస్యల పరిష్కారం కోసం ముఖ్యమంత్రి ఇల్లును ముట్టడించడం జరిగింది అంగన్వాడి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి జయలక్ష్మి గారు మాట్లాడుతూ ఆరు సంవత్సరాల లోపు పిల్లలకు అందించే విద్యకు వ్యతిరేకం కాదు ఫ్రీ ప్రైమరీ పీఎం శ్రీ విద్యాపైన రాష్ట్ర ప్రభుత్వం చేసిన నిర్ణయం సరి అయింది కాదు ప్రభుత్వ విద్యను బలోపేతం చేయకపోగా ప్రభుత్వంలో భాగమైన ఆరు సంవత్సరాల లోపు పిల్లల మానసిక శారీరక ఎదుగుదలతో కీలకపాత్ర పోషిస్తున్న ఐసిడిఎస్ వ్యవస్థను నిర్వీర్యం చేసే విధంగా




ఉంది ఆరు సంవత్సరాల పిల్లలకు విద్య ఒకటే కాదు విద్య కంటే కూడా పౌష్టికాహారం అత్యంత ముఖ్యమైనవి 90% మెదడు మానసిక అభివృద్ధి ఈ వయసులోనే జరుగుతుంది. లక్షల కోసం 50 సంవత్సరాల క్రితం పుట్టింది ఈ వెదుగు ఆర్థిక ఇబ్బందుల్లో రక్తహీనత బాలింతలకు.గర్భిణులకు కూడా తగ్గడానికి అంగన్వాడి కేంద్రాలు,కీలకమైనమూలకం.

డిమాండ్స్ ఫ్రీ ప్రైమరీ పీఎం శ్రీవిద్యను అంగన్వాడి కేంద్రాలలో నిర్వహించాలి విద్యా బోధన బాధ్యతను అంగన్వాడీ టీచర్స్.హెల్పర్లకు ఇవ్వాలి విద్యా వాలంటీర్లకు నిర్ణయించిన వేతనాన్ని అదనంగా అంగన్వాడి టీచర్లకు హెల్పర్లకు చెల్లించాలి ఆరు సంవత్సరాల లోపు పిల్లలకు ప్రైవేటు స్కూల్స్ నడపడానికి అనుమతిఇవ్వకూడదు.

ఐసిడిఎస్ కు సంబంధం లేని బి ఎల్ ఓ తదితర అదనపు పనులను వెంటనే రద్దు చేయాలి.అంగన్వాడీ టీచర్స్ అండ్ హెల్పర్స్ కాళీ పోస్టులను వెంటనే భర్తీ చేయాలి ముట్టడి అంగన్వాడి టీచర్లు హెల్పర్లు జిల్లావ్యాప్తంగా అలాగే కోడంగల్ నియోజకవర్గంలోని ఎనిమిది మండలా ఆధ్వర్యంలో అలాగే వికారాబాద్ జిల్లాలో ఉన్నటువంటి ఐదు ప్రాజెక్టులు అంగన్వాడి టీచర్లు ఫ్రీ ప్రైమరీ ఎడ్యుకేషన్ను అంగన్వాడీలకు ఇవ్వాలని నూతనంగా పెట్టేటటువంటి ఫ్రీ ప్రేమ ఎడ్యుకేషన్లో కొత్తగా టీచర్ ని మరియు హెల్పర్ ని పనిచేసే టీచర్కు 8 వేల రూపాయలు హెల్పర్ కు 6000 రూపాయల చొప్పున ఇవ్వడము తీవ్రంగా సిఐటియుగా వ్యతిరేకిస్తున్నాం ఫ్రీ ప్రైమరీ అంగన్వాడీలకే కేటాయించాలని ఇంకా ఉత్సవంతో పని చేస్తారని డిమాండ్ చేస్తున్నాం కొడంగల్ నియోజకవర్గంలోఅంగన్వాడీల ధర్నా కు బుస్స చంద్రయ్య ఆధ్వర్యంలో జరిగింది. ముఖ్యమంత్రి ఇల్లు ముట్టడించడం జరిగింది ఈ కార్యక్రమానికి అంగన్వాడి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి జయలక్ష్మి గారు ముఖ్యఅతిథిగా వచ్చారు శాంతియుతంగా చేస్తున్నటువంటి అంగన్వాడిలో పోరాటానికి పోలీసులు లిఅత్యుస్సాంప్రదర్శించారు ఎక్కడికి అక్కడ అరెస్టులు కూడా చేయడం జరిగింది. ముఖ్యమంత్రి ఇంటిదగ్గర అంగన్వాడి టీచర్లకు రాష్ట్ర కార్యదర్శి జయలక్ష్మి గారితో అంగన్వాడి జిల్లా అధ్యక్షురాలు నర్సమ్మ గారితో టీచర్లు హెల్పర్లు అందరితో పోలీసులకు వారికి బాగా ఘర్షణ జరగడం జరిగింది పోలీసులు శాంతియుతంగా నిరసన చెబుతున్నటువంటి వారిని అనేక పోలీస్ స్టేషన్లో అరెస్టు చేయడం జరిగింది యాలాలు బొమ్మరాజు పెట్ దుద్యాల దౌల్తాబాద్ తీసుకెళ్లడం జరిగింది.కేంద్ర ప్రభుత్వము ఐసిడిఎస్ తో పాటు విద్యా వ్యవస్థను పూర్తిగా నిర్వీర్యం చేయడం కోసము నూతన జాతీయ విద్యా విధా నం చట్టాన్ని తెచ్చింది ఇంతటి ప్రమాదకరమైన విధానాలకు వ్యతిరేకంగా నిలబడవలసిన బాధ్యత రాష్ట్ర ప్రభుత్వంపై ఉంది కానీ రాష్ట్ర ప్రభుత్వం దీనికి భిన్నంగా ఐసిడిఎస్ ను పూర్తిగా నిర్వీర్యం చేయాలని కోణంలో ఎన్ ఈ పిని అమలు చేయాలని నిర్ణయం చేయడం అత్యంత దుర్మార్గం ఫ్రీ ప్రైమరీ పీఎం శ్రీ ఇంగ్లీష్ మీడియం విద్యా విధానంతో ఐదు సంవత్సరాలలోపు పిల్లలకు పిల్లలను విద్యాశాఖకు అప్పగించడం అన్యాయం ఈ నిర్ణయాన్ని రాష్ట్ర ప్రభుత్వం తక్షణమే వెనక్కి తీసుకోవాలి ఫ్రీ ప్రైమరీ పీఎం శ్రీవిద్యను అంగన్వాడి కేంద్రాలలోని నిర్వహించాలి. విద్యాబోధన బాధ్యతను అంగన్వాడీ టీచర్స్ హెల్పర్స్ కు ఇవ్వాలి అదనపు వేతనం తదితర సమస్యల పరిష్కారం కోసం ముఖ్యమంత్రి ఇల్లును ముట్టడించడం జరిగింది అంగన్వాడి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి జయలక్ష్మి మాట్లాడుతూ ఆరు సంవత్సరాల లోపు పిల్లలకు అందించే విద్యకు వ్యతిరేకం కాదు ఫ్రీ ప్రైమరీ పీఎం శ్రీ విద్యాపైన రాష్ట్ర ప్రభుత్వం చేసిన నిర్ణయం సరి అయింది కాదు ప్రభుత్వ విద్యను బలోపేతం చేయకపోగా ప్రభుత్వంలో భాగమైన ఆరు సంవత్సరాల లోపు పిల్లల మానసిక శారీరక ఎదుగుదలతో కీలకపాత్ర పోషిస్తున్న ఐసిడిఎస్ వ్యవస్థను నిర్వీర్యం చేసే విధంగా ఉంది ఆరు సంవత్సరాల పిల్లలకు విద్య ఒకటే కాదు విద్య కంటే కూడా పౌష్టికాహారం అత్యంత ముఖ్యమైనవి 90% మెదడు మానసిక అభివృద్ధి ఈ వయసులోనే జరుగుతుంది ఈ లక్షల కోసం 50 సంవత్సరాల క్రితం పుట్టింది ఈ వెదుగు ఆర్థిక ఇబ్బందుల్లో రక్తహీనత బాలింతలకు.గర్భిణులకు కూడా తగ్గడానికి అంగన్వాడి కేంద్రాలు కీలకమైన మూలకం

ఇతర డిమాండ్స్

ఫ్రీ ప్రైమరీ పీఎం శ్రీవిద్యను అంగన్వాడి కేంద్రాలలో నిర్వహించాలిలి విద్యా బోధన బాధ్యతను అంగన్వాడీ టీచర్స్.హెల్పర్లకు ఇవ్వాలిలి విద్యా వాలంటీర్లకు నిర్ణయించిన వేతనాన్ని అదనంగా అంగన్వాడి టీచర్లకు హెల్పర్లకు చెల్లించాలి.ఆరు సంవత్సరాల లోపు పిల్లలకు ప్రైవేటు స్కూల్స్ నడపడానికి అనుమతి ఇవ్వకూడదు.

ఐసిడిఎస్ కు సంబంధం లేని బి ఎల్ ఓ తదితర అదనపులి లిపనులను వెంటనే రద్దు చేయాలి అంగన్వాడీ టీచర్స్ అండ్ హెల్పర్స్ ఖాళీ పోస్టులను వెంటనే భర్తీ చేయాలి డిమాండ్ చేశారు.

## నకిలీ విత్తనాలతో నష్టపోయిన పొలాలను పరిశీలించిన ఎమ్మెల్యే

సత్యమేవ జయతే – వేంసూరు

వేంసూరు : వరుణ్ ఆగ్రో టెక్ కంపెనీ వారు కందుకూరు, భరణిపాడు గ్రామ రైతులకు సుమారు 3,000 ఎకరాలు రైతులకు 2782 నెంబర్ గల వరి విత్తనాలు అందించటం వల్ల ఆ విత్తనాలు తో వరి వేసిన రైతుల పంట పొలాలు తీవ్రంగా నష్ట పోయిన విషయం తెలుసుకున్న అభివృద్ధి ప్రదాత,ఎమ్మెల్యే డాక్టర్ మట్టా రాగమయి దయానంద్, రాష్ట్ర కాంగ్రెస్ సీనియర్ నాయకులు ఉచిత వైద్య ప్రదాత,టైగర్ డాక్టర్ మట్టా దయానంద్ విజయ్ కుమార్ సోమవారం ఉదయం కందుకూరు, భరణిపాడు రైతుల పొలాలకు వెళ్లి వరి పంటలను నేరుగా రైతులతో కలిసి పరిశీలించారు. అనంతరం రైతులతో కలిసి కందుకూరు గ్రామ పంచాయతీ కార్యాలయం లో అధికారులతో కలిసి సమావేశం లో పాల్గొన్నారు. అనంతరం భరణిపాడు గ్రామం లో రైతులతో కలిసి అధికారులతో సమావేశం అయ్యారు. నకిలీ విత్తనాలు, నష్ట పోయిన రైతుల వివరాలు, పంట పొలాలు గురించి పూర్తి వివరాలను వ్యవసాయ శాఖ అధికారులు, సంబంధిత అధికారుల నుండి పూర్తి వివరాలు సమాచారం తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం అంటేనే రైతుల ప్రభుత్వం అని, నకిలీ విత్తనాలు ద్వారా నష్ట పోయిన రైతులకు అన్ని విధాలా నష్ట పరిహారం అందె విధంగా కాంగ్రెస్ ప్రభుత్వం అండగా ఉంటుంది అని తెలిపారు. నకిలీ విత్తనాలు తయారు చేసిన కంపెనీ లపై అమ్మిన వారి పై ప్రభుత్వం కఠిన



చర్యలు తీసుకుంటుంది అని తెలిపారు. వ్యవసాయ శాఖ అధికారులు పూర్తి విచారణ చేసి తగిన నివేదిక ను వెంటనే ప్రభుత్వం కు అందించాలి అని ఆదేశించారు. నకిలీ విత్తనాలు ద్వారా నష్ట పోయిన రైతులకు ధైర్యం చెప్పి, రైతులకు అన్ని విధాల పూర్తి సహాయ సహకారాలు అందిస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమం లో సత్తుపల్లి ఎఎంసి చైర్మన్ దోమ ఆనంద్, వైస్ చైర్మన్ వెంకటప్ప రెడ్డి, వ్యవసాయ శాఖ ఏడి, తహశీల్ధార్, ఎంపీడీఓ, ఎస్సై, ఏవో, ఏఈవో సెక్రటరీ, ప్రభుత్వ అధికారులు, రైతు సోదరులు, సీనియర్ నాయకులు వెల్ది జగన్మోహన్ రావు, దొడ్డా శ్రీను, సుబ్బారెడ్డి, ఫజుద్దీన్, వెంకటేశ్వర రెడ్డి, నాని, కందుకూరు, భరణిపాడు కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, మహిళా, యూత్ నాయకులు, పాల్గొన్నారు.

సత్యమేవ జయతే



## మంచిర్యాలలో నేతకాని కమ్యూనిటీ హాల్ విస్తరణకు భూమి పూజ



సత్యమేవ జయతే – మంచిర్యాల మంచిర్యాల : మంచిర్యాల సున్నం బట్టి వాడ 100 ఫీట్ రోడ్‌లో గల నేతకాని సాంస్కృతిక కమ్యూనిటీ హాల్ విస్తరణ పనులకు భూమి పూజ కార్యక్రమం ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమంలో కార్మిక మైనింగ్ శాఖ మంత్రి వివేక్ వెంకటస్వామి, పెద్దపల్లి ఎంపీ గడ్డం వంశీకృష్ణ పాల్గొన్నారు. నేతకాని సంఘ సభ్యుల విజ్ఞప్తి మేరకు ఎంపీ వంశీకృష్ణ స్పందించి ఎంపీ లాడ్స్ నిధుల నుండి 50 లక్షలు కేటాయించగా, సంఘం నాయకులు, కమిటీ సభ్యులు ధన్యవాదాలు తెలిపారు.

ఈ సందర్భంగా ఎంపీ వంశీ మాట్లాడుతూ నేతకాని కులానికి సంబంధించిన స్పెల్లింగ్‌లో తలెత్తిన మిస్టిక్ విషయం గురించి పార్లమెంట్‌లో తనవంతు గొంతు వినిపించినట్లు గుర్తుచేశారు. ఈ తప్పిదం కారణంగా నేతకాని కుల సంఘం ఇబ్బందులు పడుతున్నారని పేర్కొన్నారు. అందరం కలిసికట్టుగా ఉంటేనే విజయాలు సాధించగలమని కాక గారు ఎల్లప్పుడూ చెప్పినట్లు ఆయన ప్రస్తావించారు. ఎస్సీలకు కాంట్రాక్టులు ఇవ్వాలని తాను అధికారులను కోరినట్లు తెలిపారు.

మంత్రి వివేక్ వెంకటస్వామి మాట్లాడుతూ ఎన్నికల హామీల ప్రకారం మంచిర్యాలలో నేతకాని భవనానికి నిధులు కేటాయించడం జరిగిందని చెప్పారు. నేతకాని కులానికి ప్రత్యేక ప్రాధాన్యం ఇస్తూ వారి అభివృద్ధికి కృషి చేస్తానని హామీ ఇచ్చారు. నేతకాని కార్పొరేషన్ ఏర్పాటు చేయాలని అసెంబ్లీలో మాట్లాడిన విషయాన్ని గుర్తుచేసుకుంటూ, ఆ కార్పొరేషన్ ద్వారా ఆర్థికాభివృద్ధి సాధ్యమవుతుందని పేర్కొన్నారు. చెన్నూరు నియోజకవర్గంలోని నేతకాని సంఘాలకు అధిక నిధులు కేటాయిస్తానని తెలిపారు. నేతకాని సమాజానికి రిజర్వేషన్ కల్పించేలా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలను కోరతానని స్పష్టం చేశారు.

## గట్టు మండల కేంద్రం బీసీ కాలనీ ప్రాథమిక పాఠశాల లో అర కొర గదులతో విద్యార్థులు.

### స్కూల్ బిల్డింగ్ నిర్మాణం చేపట్టాలని అడిషనల్ కలెక్టర్ గార్కి వినతి పత్రం ఇచ్చిన.

**- బిఎస్పీ గద్వాల నియోజకవర్గ అధ్యక్షులు బండారి ఎస్ రాజ్.**



సత్యమేవ జయతే – జోగులాంబ గద్వాలజోగులాంబ గద్వాల : గట్టు మండల కేంద్రం లో బీసీ కాలనీ ప్రాథమిక పాఠశాల (ఇంగ్లీష్ మీడియం స్కూల్) అరకొర గదులతో ఇబ్బందులు పడుతున్న విద్యార్థులకు వెంటనే నూతన బిల్డింగ్ నిర్మాణం చేపట్టాలి అడిషన్ కలెక్టర్ గారి కి వినతి పత్రం ఇచ్చిన బిఎస్పీ నాయకులు, మండల కేంద్రం లో ప్రాథమిక పాఠశాల లో (ఇంగ్లీష్ మీడియం) దాదాపు 60 నుండి 70 మంది దాక విద్యార్థుల అ స్కూల్ కి రావడం జరుగుతుంది,

ఒకటవ తరగతి నుండి ఐదవ తరగతి వరకు ఓకే రూమ్ లో విద్యార్థులకు ఉపాధ్యాయ లు పాఠాలు బోదించడం వల్ల విద్యార్థులు చాలా ఇబ్బందులు పడుతున్నారు, గత అయిదు 5 సంవత్సరల నుండి ఓకే రూమ్ లో పిల్లలకు పాఠాలు చెప్పుతున్నరు అని అ విద్యార్థుల తల్లి దండ్రులు చెప్పుతున్నారు, విద్యార్థుల భవిష్యత్తు ను దృష్టిలో పెట్టుకొని వెంటనే స్కూల్ బిల్డింగ్ ని నిర్మించాలని బహుజన సమాజ్ పార్టీ నాయకులు అడిషనల్ కలెక్టర్ గారి కి వినతి పత్రం ఇచ్చిరు. ఈ కార్యక్రమం లో బిఎస్పీ నాయకులు చింత రేవుల సురేష్, అంజి పాల్గొన్నారు.

## బషీర్బాగ్ ప్రెస్ క్లబ్‌లో తెలంగాణ పొలిటికల్ జేఏసీ ఆధ్వర్యంలో రౌండ్ టేబుల్ సమావేశం




సత్యమేవ జయతే – శేరిలింగంపల్లిశేరిలింగంపల్లి : బషీర్బాగ్ ప్రెస్ క్లబ్‌లో తెలంగాణ పొలిటికల్ జేఏసీ అధ్యక్షుడు నాగుల శ్రీనివాస్ యాదవ్ ఆధ్వర్యంలో రౌండ్ టేబుల్ సమావేశం జరిగింది. ప్రారంభంలో నాగుల శ్రీనివాస్ యాదవ్ స్వాగత ప్రసంగం చేశారు. ఆయన మాట్లాడుతూ దేశంలోనే కాక తెలంగాణలో కూడా అవినీతి, నిరుద్యోగం, స్వార్థ రాజకీయాలు, గుండాయిజం వల్ల ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని పేర్కొన్నారు. పోలీసులు, రెవెన్యూ సహా ప్రభుత్వ విభాగాల్లో లంచగొండితనం విపరీతంగా పెరిగి సామాన్యుల జీవితం కష్టమైందని విమర్శించారు.

ఈ సందర్భంలో రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో నిజాయితీ పరులైన సర్పంచులు, వార్డు మెంబర్లు, ఎంపీటీసీలు, జడ్పీటీసీలు, మున్సిపల్ కౌన్సిలర్లు, చైర్మన్లు, కార్పొరేషన్ మేయర్లను ఎన్నుకోవాలని ప్రజలకు పిలుపునిచ్చారు. ప్రజాసేవలో నిస్వార్థంగా ఉన్న నాయకులను ముందుకు తేవాలని, అవినీతి నాయకులను పక్కన పెట్టాలని సూచించారు. అధ్యక్షుల ఆహ్వానం మేరకు బీసీ ఐక్యవేదిక రాష్ట్ర అధ్యక్షుడు బేరి రామచంద్ర యాదవ్ పాల్గొని మాట్లాడారు. బహుజనులంతా కలసి నిజాయితీ గల అభ్యర్థులను గెలిపిస్తేనే విద్య, వైద్యం, ఉపాధి, ఉద్యోగం, సామాజిక న్యాయం సాధ్యమవుతుందని ఆయన అన్నారు. పేదల అన్యాయాన్ని తొలగించాలంటే బహుజనుల అధికారమే "మాస్టర్ కీ" అని పేర్కొన్నారు. మేధావులు, సేవాపరులు, యువత ముందుకు వచ్చి స్థానిక ఎన్నికల్లో పోటీ చేసి ప్రజాసేవ చేయాలని పిలుపునిచ్చారు. ప్రజలు అందరూ సహకరించి నిజాయితీ గల నాయకులను గెలిపించాలని ఆయన ఆకాంక్షించారు. ఈ సమావేశంలో బేరి రామచంద్ర యాదవ్‌తో పాటు బి.జి.ఆర్. నారగోని గౌడ్, జాతీయ బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు ఎర్ర సత్యనారాయణ, బొట్టు ప్రభాకర్, చీమల జగదీష్ యాదవ్, అరుణ్ కుమార్, వెంకట్ ఇంద్రపాలీ, పోగాల ప్రతాప్ కుమార్, బి.సంపత్ కుమార్, బీఎస్ఎన్ఎల్ శ్రీనివాస్ యాదవ్, కొత్త హరి ప్రసాద్, శేరిలింగంపల్లి ఉపాధ్యక్షుడు సత్యనారాయణ యాదవ్, జేఏసీ సభ్యులు, పెద్దలు, కార్యకర్తలు పాల్గొన్నారు. వందన సమర్పణతో సమావేశం విజయవంతంగా ముగిసింది.

# స్మశాన వాటిక దారి మూసివేతపై చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి





సత్యమేవ జయతే – సంగారెడ్డి సంగారెడ్డి : సంగారెడ్డి మున్సిపాలిటీ 29వ వార్డు సిద్దార్థ నగర్‌లోని స్మశాన వాటికకు ప్రధాన రహదారి నుండి వచ్చే దారి గేట్‌ను మూసివేయడంతో స్థానికులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ప్రైవేట్ రియల్ ఎస్టేట్ వ్యాపారి ఈ దారిని మూసివేసిన నేపథ్యంలో, వెంటనే చర్యలు తీసుకొని స్మశాన వాటిక దారిని తిరిగి తెరవాలని సిద్దార్థ నగర్ సంక్షేమ సంఘం నాయకులు జిల్లా అధికారులను కోరారు.

జిల్లా కలెక్టర్ కార్యాలయంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో సిద్దార్థ నగర్ సంక్షేమ సంఘం అధ్యక్షుడు జి. మల్లయ్య, ఉపాధ్యక్షుడు రాములు గౌడ్, నాయకులు శ్రీనివాస్ రెడ్డి, భీం రెడ్డి, నర్సింలు, కృష్ణతో కలిసి జిల్లా అదనపు కలెక్టర్ చంద్రశేఖర్‌కు వినతిపత్రం సమర్పించారు. ఈ కార్యక్రమంలో ఫోరమ్ ఫర్ బెటర్ సంగారెడ్డి అధ్యక్షుడు శ్రీధర్ మహేంద్రతో పాటు పలువురు స్థానికులు పాల్గొన్నారు.

# కట్టంగూర్‌లో హరిత శోభతో మెరిసే శివాంజనేయ ఆలయం

సత్యమేవ జయతే – కట్టంగూర్‌కట్టంగూర్ : పచ్చని చెట్ల మధ్య వెలసి భక్తులకు ఆహ్లాదకర వాతావరణాన్ని అందిస్తున్న శివాంజనేయ ఆలయం కట్టంగూర్ శివారులో దర్శనమిస్తోంది. ఆలయ ముఖద్వారం నుంచి ఆవరణమంతా పచ్చని చెట్లు, రంగురంగుల పూల మొక్కలతో భక్తులకు స్వాగతం పలుకుతున్నాయి. ఏపుగా పెరిగిన చెట్లతో చుట్టూ పచ్చదనం అలుముకొని ఆలయానికి వచ్చే ప్రతి ఒక్కరికి ప్రశాంతతను పంచుతోంది. మండలంలోని బొలెపల్లి గ్రామానికి చెందిన గ్రంథాలయ సంస్థ మాజీ కార్యదర్శి జె. కృష్ణాజీ 2003లో కట్టంగూర్ శివారులో జాతీయ రహదారి పక్కన శ్రీకృష్ణానగర్ వద్ద శివాంజనేయ, నరసింహస్వామి ఆలయాలను నిర్మించారు. ఆలయం చుట్టూ పూలు, పండ్లతో పాటు ఔషధ మొక్కలను నాటి వాటికి నీరు అందించేందుకు డ్రిప్ సిస్టమ్ ఏర్పాటు చేశారు. నీడనిచ్చే చెట్లను కూడా నాటడంతో ఆ ప్రదేశం హరితశోభితంగా మారింది. 2017లో కృష్ణాజీ మరణం తరువాత ఆలయ నిర్వహణ బాధ్యతను కుటుంబ సభ్యులు స్వీకరించి, నిత్యపూజలు నిర్వహించేందుకు పూజారి, మొక్కల సంరక్షణ కోసం ప్రత్యేకంగా వ్యక్తిని నియమించారు. పూజారి కూడా మరిన్ని మొక్కలు



నాటి వాటిని సంరక్షిస్తూ ఆలయాన్ని మరింత ఆకర్షణీయంగా మార్చుతున్నారు.

ప్రస్తుతం ఆలయంలో వందలాది ఔషధ, పూలు, పండ్ల మొక్కలు పెరుగుతున్నాయి. పనస, పారి జాత, దేవగన్నేరు, మందార, నందివర్ధనం, పసుపు మందారం, స్వీట్ పూలు వంటి అరుదైన పూల మొక్కలతో పాటు మామిడి, మర్రి, మోదుగు, ఉసిరి, రుద్రాక్ష వంటి చెట్లు విరివిగా ఉన్నాయి. పురుషపాల, వామ, తులసి, లవంగ,



శంఖపువ్వు, గుగ్గిలం వంటి ఔషధ మొక్కలు కూడా విస్తృతంగా ఉన్నాయి. ఆలయ ప్రాంగణం అంతా పచ్చదనంతో కళకళలాడుతుండటంతో భక్తులు దైవదర్శనం అనంతరం చెట్ల నీడలో సేదతీరుతూ ఆహ్లాదకరమైన వాతావరణాన్ని ఆస్వాదిస్తున్నారు.

# మంచిర్యాలలో మంత్రి వివేక్, ఎంపీ వంశీకృష్ణ రివ్యూ మీటింగ్

సత్యమేవ జయతే – మంచిర్యాలమంచిర్యాల : మంచిర్యాల కలెక్టరేట్‌లో జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్‌తో కలిసి వివిధ శాఖల అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించిన కార్మిక, మైనింగ్ శాఖ మంత్రి వివేక్ వెంకటస్వామి, పెద్దపల్లి ఎంపీ గడ్డం వంశీకృష్ణ జిల్లా సమస్యలను సమీక్షించారు. జిల్లాలో యూరియా కొరత, అభివృద్ధి పనులు, ప్రజా సంక్షేమ పథకాల అమలు తదితర అంశాలపై చర్చించారు.

యూరియా కొరతను సృష్టించే వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని అధికారులకు మంత్రి ఆదేశాలు జారీ చేశారు. ప్రభుత్వాన్ని బద్నాం చేసే ప్రయత్నాలు చేస్తున్న వారి పై కూడా తగిన చర్యలు తీసుకోవాలని ఆయన హెచ్చరించారు. ప్రభుత్వం అందిస్తున్న



సంక్షేమ పథకాలు నిజంగా ప్రజలకు చేరుతున్నాయా లేదా అనే వివరాలు అధికారులను అడిగి తెలుసుకున్నారు.

అదే విధంగా డబుల్ బెడ్‌రూం ఇండ్ల నిర్మాణ పనులు నాణ్యతతో జరుగుతున్నాయా లేదా అన్న అంశంపై సమగ్ర నివేదికను అడిగారు. ఇటీవల కురిసిన వర్షాలతో పంటలకు ఎంత నష్టం జరిగింది, బాధిత రైతులకు నష్టపరిహారం అందించారా లేదా అనే విషయాలను తెలుసుకున్నారు. గ్రామాల్లో రహదారులు, డ్రైనేజీ నిర్మాణ పనుల స్థితిగతులపై కూడా మంత్రి సమీక్షించారు.

# కొడంగల్ ముఖ్య మంత్రి ఇల్లు ముట్టడి లో పాల్గొన్న అంగన్ వాడి టీచర్లపై పోలీస్ ల లాఠీచార్జి అక్రమ అరెస్టు సిగ్గు చేటు..





**అరెస్టులను తీవ్రంగా ఖండిస్తున్న సీఐటీయూ.**

. సత్య మే వ జయతే వికారాబాద్ జిల్లా.. అర్ధరాత్రి నుండి అక్రమ అరెస్టులు చేసి ఆయా పోలీస్ స్టేషన్ లలో బంధించిన అంగన్వదందులను వెంటనే విడుదల చెయ్యాలి సీఐటీయూ జిల్లా అధ్యక్షులు కార్యదర్శులు ఆర్ మహిపాల్, రామకృష్ణ డిమాండ్ చేశారు పోటీ సెంటర్లు రద్దు చెయ్యాలి. ప్రిప్రైమరి స్కూల్, శ్రీ విద్యను అంగన్వాడీ కేంద్రాలకు అప్పచెప్పాలని చలో కొడంగల్ సీఎం ఇల్లు ముట్టడి నిర్వహించిన తెలంగాణ అంగన్వాడీ యూనియన్ సీఐటీయూ అంగన్వాడీ ఉద్యోగుల సమస్యలు పరిష్కరించాలని సీఐటీయూ ఆధ్వర్యంలో వికారాబాద్ జిల్లా కొడంగల్ లో రేవంత్ రెడ్డి ఇల్లు ముట్టడి సందర్భంగా పోలీసులు జులుం లాఠీ చార్జీ తీవ్రంగా గాయపాడారు. అంగన్ వాడి యూనియన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పి.జయలక్ష్మి, జిల్లా అధ్యక్షులు కార్యదర్శులు నరసమ్మ భారతి లక్ష్మి లక్ష్మమ్మ మంజుల సుజాత జిల్లా 20మండలాల నుండి పాల్గొన్నారు తదితరులుపాల్గొన్నారు..

# ప్రజావాణిలో కలెక్టర్ కి వినతి

## మహాదేవపురం కాలనీ రెవెన్యూ సమస్య పరిష్కరించాలి... అధ్యక్షులు వెంకట్ రెడ్డి.

కుత్బుల్లాపూర్, సెప్టెంబర్ 15, సత్యమేవ జయతే ప్రతినిధి:–

కుత్బుల్లాపూర్ మండల రెవెన్యూ పరిధిలోని మహదేవపురం లే ఔట్ లో గల సర్వే నెంబర్స్ 329/4 నుండి 329/10 వరకు గల ప్లాట్ల భూమి ప్రభుత్వ జీవో 22/%ూ% లో ఉన్నందున, ప్లాట్ల క్రయవిక్రయాలు, పర్మిషన్లు, నిర్మాణాలు చేసుకోవడానికి ఇబ్బందిగా ఉన్నందున జీవో 22/%ూ% లో నుండి సదరు భూమిని తొలగించి తమ సమస్యను పరిష్కరించాలని కాలనీ సంక్షేమ సంఘం అధ్యక్షులు వెంకట్ రెడ్డి, ఉపాధ్యక్షులు జగదీశ్వర్ రెడ్డి ఆధ్వర్యంలో సంఘ సభ్యులు, నాయకులు, కాలనీ ప్లాట్ ఓనర్స్ తో కలిసి శు క్రవారం నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జ్ కొలాన్ హన్మంత్ రెడ్డి దృష్టికి తీసుకెళ్లారు. అందుకు సానుకూలంగా స్పందించిన హన్మంత్ రెడ్డి భూ సమస్యకు సంబంధించి పూర్తి వివరాలతో కూడిన విషయాలు తన లెటర్ ప్యాడ్ పై రెవెన్యూ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డికి వినతి పత్రం రాసి సమస్య పరిష్కరించాలని కోరారు. ఆ వినతి పత్రాన్ని సదరు వ్యక్తులు పొంగులేటి శ్రీనివాస్ రెడ్డికి



అందించారు. సమస్యను పూర్తిగా పరిశీలించిన ఆయన వెంటనే స్పందించి తగు భూమిని జీవో 22/%ూ% నుండి తొలగించి సదరు మహదేవపురం కాలనీ ప్రజలకు న్యాయం చేయాలని కోరుతూ జిల్లా కలెక్టరుకు ఆ లెటర్ ని ఫార్వర్డ్ చేయడం జరిగింది. సదరు వినతి పత్రాన్ని సోమవారం కలెక్టర్ కార్యాలయం ప్రజావాణిలో జిల్లా అదనపు కలెక్టర్ విజేందర్ రెడ్డికి కాలనీవాసులు అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో వెంకట్ రెడ్డి, జగదీశ్వర్ రెడ్డి, నరేందర్ రెడ్డి,రామకృష్ణారెడ్డి,రామచంద్రారెడ్డి, నరేందర్ రెడ్డి, శ్రీనివాస్ రెడ్డి, మరియు కాలనీవాసులు పాల్గొన్నారు.

## ఉన్నత విద్యాసంస్థల ఫెడరేషన్ చేపడుతున్న కళాశాలల బంద్ కు సంపూర్ణ మద్దతు. ఫీజు రియంబర్స్మెంట్ స్కాలర్షిప్లు వెంటనే విడుదల చేయాలి ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి అక్బర్..







సత్య మే వ జయతే వికారాబాద్ జిల్లా..సోమవారం వికారాబాద్ జిల్లా కేంద్రంలోనీ డిగ్రీ ప్రైవేట్ కాలేజీ యాజమాన్యాలతో కలిపి ఎస్ఎఫ్ఐ 600 మంది విద్యార్థులతో భారీ ర్యాలీ నిర్వహించి ఆర్డిఓ గారికి వినతి పత్రం అందించడం జరిగింది కార్యక్రమం లో యస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి అక్బర్ మాట్లాడుతూ గత 5 సంవత్సరాల నుండి గత ప్రభుత్వం ఇప్పుడు అధికారం లోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం కూడా విద్యార్థులకు మోసం చేస్తుంది కాంగ్రెస్ అధికారంలో ఉన్నప్పుడు తెచ్చిన పథకం కాబట్టి మేము విద్యార్థులకు న్యాయం చేస్తామని ఎప్పటికప్పుడు ఫీజు నెంబర్స్ మెంట్ స్కాలర్షిప్ విడుదల చేస్తామని ఎన్నికల అప్పుడు హామీ ఇచ్చారు అధికారంలోకి వచ్చి 28 నెలలు గడుస్తున్న ఒక్క రూపాయి ఫీజు రీయింబర్స్మెంట్ స్కాలర్షిప్ విడుదల చేయలేదు. దీనివల్ల ఇంటర్ డిగ్రీ పీజీ బి.ఎడ్ ఇంజనీరింగ్ బీఫార్మసీ వాటి చదువులు చదువుతున్న విద్యార్థులు పై చదువులకు వెళ్లాలంటే కాలేజీలు వారికి సర్టిఫికెట్లు ఇవ్వడం లేదు ఎందుకు అంటే మాకు ప్రభుత్వం నుండి వచ్చే రియంబర్స్మెంట్ రాలేదు మేము కోట్ల రూపాయల అప్పుల్లో ఉన్నాం లెక్చరర్ లకు జీతాలు కూడా ఇవ్వలేక పోతున్నాం కాబట్టి ఫీజు రియంబర్స్మెంట్ స్కాలర్ షిప్ విడుదల చేసే వరకు రాష్ట్ర వ్యాప్తంగా ప్రైవేట్ కాలేజీల యాజమాన్యాలు నిరవధికంగా కళాశాల బంద్ కు పిలుపునివ్వడం జరిగింది దీనికి ఎస్ఎఫ్ఐ భారత విద్యార్థి ఫెడరేషన్ సంపూర్ణ మద్దతు ప్రకటిస్తూ 8200 కోట్లకు పైగా పెండింగ్ స్కాలర్షిప్లు ఫీజు నెంబర్స్ మెంట్ విడుదల చేయాలని, రాష్ట్రానికి విద్యాశాఖ మంత్రిని కేటాయించాలని లేకుంటే విద్యార్థులతో పెద్ద ఎత్తున ఉద్యమాలు నిర్వహిస్తామని హెచ్చరించడం జరిగింది.

## ఆన్లైన్ పోగ్రామ్స్ నుండి ఏ న్ ఎం లను తొలగించాలని. ప్రభుత్వ ఉద్యోగులు గా గుర్తించాలని జిల్లా కలెక్టర్ కార్యాలయం ముందు ధర్నా అనంతరం మెమొరాండం ఇచ్చిన ఏ న్ ఎం లు సీఐటీయూ నాయకులు.....





సత్య మేవ జయతే వికారాబాద్ జిల్లా.. సోమవారం తెలంగాణ యునైటెడ్ మెడికల్ అండ్ హెల్త్ ఎంప్లాయిస్ యూనియన్ సీఐటీయూ రాష్ట్ర కమిటీ పిలుపులో భాగంగా వికారాబాద్ జిల్లా కలెక్టర్ కార్యాలయం ముందు ధర్నా చెయ్యడం జరిగింది. ఈ సందర్భంగా ఏ న్ ఎం ల యూనియన్ జిల్లా అధ్యక్షులు కార్యదర్శులు లీలావతి, వెంకటమ్మ, రజియా పాపమ్మ, లు మాట్లాడుతూ ఈ ప్రభుత్వం మెడికల్ హెల్త్లో పనిచేస్తున్న మమ్ములను అదనపు పనులను చేయిస్తుంది.ఆన్ లైన్ పోగ్రామ్స్ నుండి రద్దు చెయ్యాలి. ఆఫ్ లైన్ పనులు అ%శీ%టే మాకు 12గంటల పనిభారం పెరుగుతుంది. కావున ప్రభుత్వం, కలెక్టర్ %ణవీ,నూ% వెంటనే స్పందించి ఆన్లైన్ పనులు రద్దు చేసి, మేము రెగ్యులర్గా చేసే అఫ్ లైన్ పనులు గ్రామలలో డ్యూటీలు చేసుకోవాలని, 8గంటల పని విధానం అమలు చేయాలని ప్రభుత్వం డిమాండ్ చేస్తున్నాము అన్నారు. ఈ కార్యక్రమంలో సీఐటీయూ నాయకులు మహిపాల్ అమృత, ఏ న్ ఏం లు నాయకురాలు,కే.లీలావతి, వెంకటమ్మ భారతీ కవిత, రోజ పాపమ్మ అనిత వెంకటమ్మ అనంతలక్ష్మి భారతీ రజియా చంద్రకళ శాంత సుమలత, జయ మాల, తదితరులు పాల్గొన్నారు.

## పెండింగ్ స్కాలర్ షిప్ లు వెంటనే విడుదల చేయాలి. అఖిలపక్ష నాయకులు..



సత్య మేవ జయతే వికారాబాద్ జిల్లా.. వికారాబాద్ రెవిన్యూ డివిజన్ కార్యాలయం వరకు భారీ ర్యాలీ తీశారు. పెండింగ్ లో ఉన్న స్కాలర్ షిప్ లను విడుదల చేయాలని డిమాండ్ చేస్తూ వికారాబాద్ జిల్లా కేంద్రంలో పెద్ద ఎత్తున ఆందోళన చేపట్టారు తెలంగాణ ప్రైవేట్ డిగ్రీ మేనేజ్మెంట్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నిర్వహించారు. అనంతరం ఆర్డిఓ కు వినతి సమర్పించారు ఈ కార్యక్రమంలో మాజీ బీసీ కమిషన్ సభ్యులు శుభ ప్రద్ పటేల్ బిజెపి దిశా కమిటీ సభ్యులు వడ్ల నందు బీజేవైఎం జిల్లా అధ్యక్షులు చరణ్ రెడ్డి పాల్గొన్నారు స్కాలర్ షిప్ లు ప్రభుత్వం విడుదల చేయాలని వారు డిమాండ్ చేశారు. ప్రభుత్వం స్కాలర్ షిప్ లు విడుదల చేయకపోతే రాష్ట్ర వ్యాప్త ఆందోళన చేస్తామని వారు హెచ్చరించారు..

# వృద్ధులకు పింఛన్ పెంచాలని తహశీల్దార్ కార్యాలయం ముట్టడి

సత్యమేవ జయతే కోహిర్/ జహీరాబాద్ సెప్టెంబర్ 15 పద్మశ్రీ మందకృష్ణ మాదిగ పిలుపుమేరకు వికలాంగుల హక్కుల పోరాట సమితి ఏమ్మార్పియాస్ కోహిర్ మండల అధ్యక్షులు బాపన్ పల్లి రవికుమార్, మాదిగ ఆధ్వర్యంలో కోహిర్ తహసీల్దార్ కార్యాలయన్ని ముట్టడించారు. ఈ కార్యక్రమనికి ముఖ్య అతిథులుగా జాతీయ ఉపాధ్యక్షులు జహీరాబాద్ ఇంచార్జ్ జలదంకి నరశింగరావు మాదిగ, ఎం ఈ ఎఫ్ జిల్లా అధ్యక్షులు రాంచందర్ లు హాజరై మాట్లాడారు. తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గత ఎన్నికల సమయంలో తమ కాంగ్రెస్ ప్రభుత్వం అధికారలోకి రాగానే వికలాంగులకు రూ. 6000 వృద్ధులకు వితాంతువులకు ఒంటరి మహిళలకు నేత గీత బీడీ కార్మికులతో పాటు ఇతర పెన్షన్ దారులకు రూ. 2000 నుండి రూ 4000 పెంచుతానని హామీ ఇచ్చారు కాంగ్రెస్ పార్టీ ఎన్నికల మేనిఫెస్టోలో కూడా వాగ్దానం చేశారు కాని ప్రభుత్వం ఏర్పడి 22 నెలలు గడిచిన ఎప్పటివరకు ఇచ్చిన మాటప్రకారం పెన్షండ్లు పెంచలేదని



అన్నారు.ప్రస్తుతం వస్తున్న పెన్షన్ ఏమాత్రం సరిపోవడం లేదని ప్రస్తుత నీతవసర ధరలు విపరితంగా పెరగడంతో పెన్షన్ దారులు ఇబందులు పడుతున్నారని మాండ్డిపడ్డారు.స్వయంగా ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి అన్నారు.ఈ కార్యక్రమంలో రాజేంద్ర మాదిగ కోహిర్ మండల ప్రధాన కార్యదర్శి పద్మారావు మాదిగ ఎం ఎస్ ఎఫ్ జిల్లా సహాయ కార్యదర్శి అంజయ్య మండల నాయకులు బి. దిలీప్ మైనొ మండల నాయకులు ఆలీ షాప్ నాయకులు అనంత్ తదితరులు పాల్గొన్నారు...

# కాణిపాకం-వినాయకుడు

**సత్య ప్రమాణాలకు నెలవుగా.. అసత్యాలు చెప్పేవారికి సింహస్వప్నంగా చిత్తూరు జిల్లా కాణిపాకం- శ్రీ వరసిద్ధి వినాయకుని ఆలయం భాసిల్లుతోంది. కాణిపాకం వద్ద బహుదా నది ఒడ్డున ఈ ఆలయం ఉంది. సర్వమత ఆరాధ్యుడుగా కాణిపాకం వరసిద్ది వినాయకుడు పూజలందుకుంటున్నారు. ఈ స్వామికి హిందువులే కాదు. ఇతర మతస్థులూ మొక్కులు తీర్చుకుంటారు. ముఖ్యంగా స్వామివారి దర్శనార్థం నిత్యం వందల సంఖ్యలో ముస్లింలు రావడం విశేషం. దేవుడు ఒక్కడే అన్న నిదర్శనం ఇక్కడ కనిపిస్తుంది. స్వామివారి బ్రహ్మోత్సవాల్లో సైతం ఇతర మతస్థులు పాల్గొంటారు. క్షేత్రచరిత్ర/ స్థలపురాణం: సుమారు 1,000 ఏళ్ల కిత్రం ఈ ఆలయ నిర్మాణం జరిగినట్టు చారిత్రక ఆధారాలున్నాయి. పూర్వం విహారపురి అనే గ్రామంలో ధర్మాచరణ పరాయణులైన ముగ్గురు గుడ్డి, మూగ, చెవిటి వాళ్లుగా జన్మించారు. కర్మఫలాన్ని అనుభవిస్తూ.. ఉన్న పొలాన్ని సాగు చేసుకొంటూ జీవించేవారు. ఒక దశలో ఆ గ్రామం కరవు కాటకాలతో అల్లాడింది. గ్రామస్థులకు కనీసం తాగేందుకు గుక్కెడు నీళ్లు కూడా దొరకని దుస్థితి నెలకొంది. కరవును జయించాలని సంకల్పించిన ముగ్గురు సోదరులు తమ పొలంలో ఉన్న ఏతం బావిని మరింత లోతు చేయాలనుకున్నారు. ఆ మేరకు బావిలో తవ్వుతుండగా ఓ పెద్ద బండరాయి అడ్డుపడింది.**



కాణిపాకం వరసిద్ధి వినాయకుడు సత్య ప్రమాణాల దేవుడిగానూ ప్రసిద్ధికెక్కారు. స్వామివారి ఎదుట ఎవరైనా తప్పుడు ప్రమాణం చేస్తే.. వారిని స్వామియే శిక్షిస్తాడని భక్తుల ప్రగాఢ విశ్వాసం. వ్యసనాలకు బానిసలైన వారు (తాగుడు, దురలవాట్లు) స్వామివారి ఎదుట ప్రమాణం చేస్తే వాటికి దూరం అవుతారని భక్తుల నమ్మకం. అసెంబ్లీలో సైతం రాజకీయ నేతలు 'కాణిపాకం'లో ప్రమాణం చేద్దామా? అని సవాల్ విసురుకోవడం స్వామి మహిమను చెప్పకనే చెబుతోంది..!

నిత్యం పెరిగే స్వామి: వరసిద్ధి వినాయకుడు నిత్యం పెరుగుతున్నాడు. దీనికి ప్రత్యక్ష నిదర్శనం ఉంది. యాభై ఏళ్లనాటి వెండి కవచం ప్రస్తుతం స్వామివారికి సరిపోవడం లేదు. 2002 సంవత్సరంలో భక్తులు స్వామివారికి విరాళంగా సమర్పించిన వెండి కవచం సైతం ప్రస్తుతం స్వామివారికి ధరింపచేయడం సాధ్యం కావడం లేదు.

కాణిపాకం శివ-వైష్ణవ క్షేత్రంగా భాసిల్లుతోంది. ప్రధాన గణనాథుని ఆలయం దగ్గర్నుంచి అనుబంధ ఆలయ నిర్మాణాలకు సంబంధించి విశిష్ట పురాణ ప్రాధాన్యం ఉంది. ఒకే చోట వరసిద్ధి వినాయకస్వామి ఆలయం, మణికంఠేశ్వర, వరదరాజులు, వీరాంజనేయ స్వామి వారి ఆలయాలున్నాయి.

బ్రహ్మహత్యా పాతక నివారణార్థం: స్వయంభువు వరసిద్ధి వినాయకస్వామి గుడికి వాయువ్య దిశగా ఉన్న మణికంఠేశ్వరస్వామి ఆలయం ప్రధాన ఆలయానికి అనుబంధ నిలయం. దీన్ని 11 వ శతాబ్దంలో చోళరాజు కుళొత్తుంగ మహారాజు నిర్మించినట్టు చారిత్రక ఆధారాలున్నాయి. బ్రహ్మహత్యా పాతక నివ ృత్తి కోసం శివుడి ఆజ్ఞ మేరకు ఈ ఆలయం నిర్మించారట! అద్భుత శిల్పకళ ఈ ఆలయం సొంతం. ఇక్కడ మహాగణపతి, దక్షిణామూర్తి, సూర్యుడు, షణ్ముఖుడు, దుర్గాదేవి విగ్రహాలు ప్రతిష్ఠించారు. ఆలయ గాలి గోపురం, ప్రాకార మండపాల్లో శిల్పకళ ఉట్టిపడే దేవతామూర్తుల ప్రతిమలు భక్తులను విశేషంగా ఆకట్టుకుంటాయి. లోపల మరగదాంబిక అమ్మవారి గుడి ఉంది. ఇక్కడ సర్పదోష నివారణ పూజలు చేస్తారు. ఏటా అమ్మవారి ఆలయంలో విజయదశమి వేడుకలు ఘనంగా నిర్వహిస్తారు.

దక్షిణామూర్తికి ప్రత్యేక పూజలు: మణికంఠేశ్వరస్వామి ఆలయంలో ప్రతి గురువారం దక్షిణామూర్తికి ప్రత్యేకపూజలు నిర్వహిస్తారు. ప్రత్యేక అభిషేకం, అర్చనలు చేస్తారు.

సర్పదోష పరిహారార్థం.. వరదరాజస్వామి ఆలయ నిర్మాణం

స్వయంభు వరసిద్ధి వినాయకస్వామి ఆలయానికి వరదరాజస్వామి ఆలయ నిర్మాణం జరిగింది. గణనాథుని ఆలయానికి ఎదురుగా ఉన్న ఈ ఆలయ నిర్మాణానికి సంబంధించి పురాణాల్లో ఓ కథ ప్రచారంలో ఉంది. జనమేజయ మహారాజు చేపట్టిన సర్పయాగ దోష పరిహారానికిగానూ శ్రీ మహావిష్ణువు ఆజ్ఞ మేరకు ఇక్కడ వరదరాజస్వామి ఆలయం నిర్మితమైనట్టు చెబుతారు. ఆలయంలోని మూలవిరాట్ ఆకారంలో సుందరశిల్ప కౌశల్యం ఉట్టిపడుతుంది. ఆలయంలో నిత్యం సత్యనారాయణస్వామి వ్రతం నిర్వహిస్తుంటారు.

పంచామ ృతాభిషేకం టిక్కెట్ ధర: రూ. 550

సేవాఫలితం: స్వామివారిని పంచామ ృతాలతో అభిషేకం చేయడం పుణ్యఫలం. ఈ సేవల్లో పాల్గొనడం వలన అన్ని కష్టాలు తొలగుతాయి.

గణపతి హెూమం టిక్కెట్ ధర: 500

సేవాఫలితం: 'కలౌ చండీ వినాయకః' అంటే ఈ కలియుగమున పిలవగానే పలికే దేవతలు.. చండి(దుర్గా), గణపతి. మన దైనందిన జీవితంలో ఎన్నో విఘ్నాలు, ప్రతి పనికి పోటీ, ఏదో ఒక ఆటంకం జరగవచ్చు. అన్ని విఘ్నాలను అధిగమించాలి. అంటే గణపతిని అగ్నియుక్తంగా పూజించాలి. స్వామివారి సన్నిధిలో గణపతి హెూమం చేసుకోవడం వల్ల విఘ్నాలు తొలగిపోతాయి. సకల శుభాలు కలుగుతాయి.

గణపతి మోదకపూజ టిక్కెట్ ధర: 300

గణపతి పురాణంలో సహస్రనామాల్లో 'మోదక ప్రియాయనమః' అని ఉంది. మోదకం అంటే కుడుములు అని అర్థం. హిందువులు ఏ శుభకార్యం చేయాలన్న ముందుగా వినాయకుడికి కుడుములు నైవేద్యంగా సమర్పిస్తారు. ఆలయంలో గణపతి మోదక పూజ చేయడం వల్ల స్వామివారి అనుగ్రహం పొందుతారు.

సహస్ర , వ్రతపూజ టిక్కెట్ ధర: రూ. 150, రూ. 58

సేవాఫలితం: 'కలౌ గణేశ' స్మరణామున్ముక్తి అన్న నానుడిని అనుసరించి స్వామివారికి 1008 నామాలు అర్పించడం వల్ల విశేషఫలం కలుగుతుంది.

మూల మంత్రార్చన టిక్కెట్ ధర: రూ. 300

సేవాఫలితం: వినాయకుని గణాధిపతిగా నియమించిన తర్వాత.. అక్కడ విష్ణుమూర్తి దర్శనమిచ్చారు. వినాయకుడు విష్ణువు చేతిలోని సుదర్శన చక్రాన్ని తీసుకున్నాడు. విష్ణువు అడిగినా తిరిగి ఇవ్వలేదు. దీనికి బదులుగా ఏదైనా వరం కోరుకొమ్మని విష్ణుమూర్తి అంటే త్రినేత్రములు గల శిరస్సు కావాలని గణపతి కోరతాడు. అప్పుడు విష్ణుమూర్తి బ్రహ్మదేవుని సహాయంతో నారికేళాన్ని స ృష్టించి ఇచ్చాడని పురాణాలు చెబుతున్నాయి. అందుకే గణపతిని అవాహనం చేసి నారికేళంతో పూజిస్తే మహాగణపతి సంతుష్ఠి చెందుతారు. సకల విఘ్నాలు తొలగి సుఖశాంతులు కలుగుతాయి.

సేవాఫలితం: గణేశ పురాణంలో ఈ వ్రతానికి విశేష స్థానం కల్పించారు. దీన్ని శ్రీ క ృష్ణుడు, బ్రహ్మదేవుడు తదితరులు ఆచరించారు. సంతానం, వ్యాపార అభివ ృద్ధి, సకల విఘ్నాలు తొలగడం, ముఖ్యంగా కోర్టు వ్యవహారాల్లో జయం కలగడానికి దీన్ని ఆచరిస్తారు. సేవాఫలితం: వివిధ రకాలైన పుష్పాలను గర్భాలయం, అంత్రాలయం, అర్ధమండపం, స్వామివారికి విశేష పుష్పాలకంరణ చేస్తారు. రంగుల పుష్పాలతో స్వామివారిని పూజించడం వల్ల లక్ష్మీ అనుగ్రహం, సౌభాగ్యం కలుగుతాయి.

అక్షరాభ్యాసం టిక్కెట్ ధర: రూ. 116

సేవాఫలితం: చదువుల తండ్రి వినాయకుడు. అలాంటి వినాయకుడి ఆలయం వద్ద అక్షరాభ్యాసం చేసుకుంటే పిల్లల చదువులు వ ృద్ధి చెందుతాయని భక్తుల నమ్మకం. ఆలయంలో నిత్యం అక్షరాభ్యాసం జరుగుతుంటుంది.

అన్నప్రాసన టిక్కెట్ ధర: రూ.116

సేవాఫలితం: పిల్లలకు అన్నప్రాసనం, విశిష్ఠరోజున చేస్తారు. విఘ్నాలను తొలగించే వినాయకుని ఆలయంలో అన్నప్రాసన చేయడం శుభం. ఇక్కడ అన్నప్రాసన చేయడం వల్ల పిల్లలకు జీవితంలో మంచి జరుగుతుంది. మొదటి పూజలు అందుకునే వినాయకుడి ఆలయంలో అన్నప్రాసన చేస్తే మంచిదని పురాణాలు చెబుతున్నాయి.

# తోటకూర.. అన్ని రుచుల కలిపిన ఆకు కూరని ఎలా సాగు చేయాలి?



మన రాష్ట్రంలో ఆకు కూరలన్నీ కలిపి ప్రస్తుతం సుమారుగా 16,740 ఎకరాలలో సాగుచేయబడి, 36,823 టన్నుల దిగుబడినిస్తున్నాయి. ఆకు కూరలు సమీకృత పోషకాహారంలో చాలా ముఖ్యమైన భాగం. ఇందులో ఎక్కువ లవణాలు, విటమిన్లు, ప్రోటీన్లు ఉన్నాయి.మనం పండించే ఆకుకూరల్లో తోటకూర ముఖ్యమైనది. ఎలాంటి పరిస్థితుల్లో పెంచటానికి అనువైనది. శీతాకాలంలో ఉష్ణోగ్రత 15 సెల్సియస్ కంటే తక్కువ ఉంటే పెరుగుదల సరిగా ఉండదు.ఇసుకతో కూడిన గరప నేలలు అనుకూలం. ఉదజని సూచి 6.0 - 7.0 ఉన్న నేలలు అనుకూలం.

నీరు నిలిచే బంకమట్టి నేలలు, ఇసుక నేలలు పనికిరావు. నేలను 4 - 5 సార్లు బాగా దుక్కిదున్నాలి. ఎకరాకు 10 టన్నుల పశువుల ఎరువును వేయాలి. మళ్ళను బాగా చదునుగా చేసుకోవాలి.తోటకూరని ఎక్కువగా వర్షాకాలం అయితే జూన్ నుండి అక్టోబరు నేలలో సాగు చేస్తారు. వేసవికాలంలో మే నేలలో సాగు చేస్తే మంచి దిగుబడి వస్తుంది. ఎకరాకు 800 గ్రాముల విత్తనం అవసరమవుతుంది. విత్తనం వేసేటప్పుడు 10 రెట్లు సన్నటి ఇసుకతో కలిపి వేయాలి. నారుమడిలో పోసుకొని కూడా 20 సెం.మీ. దూరంలో నాటుకోవచ్చు. ఈ విధంగా చేస్తే 1 కిలో విత్తనం సరిపోతుంది. విత్తనం వెదజల్లితే ఎకరాకు 2 కిలోల విత్తనం కావాలి.

**తోటకూర రకాలు:**

ఆర్.ఎన్.ఎ. 1: ఆకులు, కాండం లేత ఆకుపచ్చ రంగులో ఉంటాయి. ఈ రకంలో విటమిన్ 'ఎ','సి'లు అధికంగా ఉండటంతో పాటు కాండం కూడా పీచు లేకుండా చాలా మృదువుగా ఉండి, రుచికరంగా ఉంటుంది. నెలరోజుల్లో ఒక ఎకరాకు 6-7 టన్నుల వరకు దిగుబడినిస్తుంది. మొదటి కోత విత్తిన 15-20 రోజులకు వస్తుంది. కోత తరువాత బాగా శాఖలు విస్తరిస్తాయి. నీటి ఎద్దడి, తెల్ల ఆకుమచ్చ తెగులును తట్టుకొని అధిక దిగుబడి నిస్తుంది. ఆంధ్రప్రదేశ్ లోని అన్ని ప్రాంతాల్లో ఖరీఫ్, వేసవి కాలంలో పండించేందుకు అనువైనది.

ఆకులు,కాండం లావుగా ఉండి కండ కలిగి ఉంటాయి. ఒక ఎకరానికి 3-3.5 టన్నుల దిగుబడిని 25 రోజులలో ఇస్తుంది. ఆకులు వెడల్పుగా ముదురు ఆకుపచ్చ రంగుతో ఉంటాయి. విత్తనాలు చిన్నవిగా, నల్లగా ఉంటాయి.

ఆకులు కోలగ, ముదురు ఆకుపచ్చ రంగులో పొడవుగా ఉంటాయి. కాండం లేతగ, మృదువుగా ఉంటుంది. విత్తిన 30 రోజులకు కోతకు వస్తుంది. కాండం కూడ కూరగా పనికి వస్తుంది. ఎకరాకు 4-5 టన్నుల వరకు దిగుబడినిస్తుంది. విత్తనాలు పెద్దవిగా, నల్లగా ఉంటాయి.

మొక్కలు పొట్టిగా, ఆకులు చిన్నవిగా ఉంటాయి.

**సిరికూర :**

మొక్కలు పొట్టిగ, ఆకులు చిన్నవిగ ఉంటాయి. కాండం, వేరు కలిసే చోట గులాబిరంగులో ఉంటుంది. నాటిన 25 రోజులకు లేత మొక్కలను కాండంతో సహా కూరగా వాడుకొనవచ్చు. ఈ రకాలే కాకుండా పూసాకీర్తి, పూసాకిరణ్, పూసాలాల్ చౌలై, అక్క అర్క అరుణ రకాలను కూడా రైతులు సాగు చేస్తున్నారు. ఎకరాకు 20 కిలోల నత్రజని, 20 కిలోల భాస్వరం, 20 కిలోల పొటాష్ ల నిచ్చే ఎరువులను వేసి బాగా కలియదున్నాలి. కత్తిరింపులు తీసుకునే రకాలకు ఎకరాకు 30 కిలోల నత్రజనిని మూడు భాగాలుగా చేసి ప్రతి కత్తిరింపు తర్వాత నత్రజనిని వేసి నీరు పెట్టాలి.విత్తిన 15 %--% 20 రోజుల తర్వాత 20గ్రా యూరియా, ఒక లీటరు నీటికి, 20 పి.పి.యమ్ జిబ్బరెల్లిక్ ఆసిడ్ , ఒక లీటర్ నీటికి కలిపిన ద్రావణం పిచికారి చేస్తే అధిక లాభాలు వస్తాయి. అంతేకాక 25% నత్రజని ఆదా అవుతుంది. కలుపు నివారణకు ఎకరాకు డ్యుయల్ మందును తేలిక నేలలకు ఒక లీటరు లేదా బరువు నేలలకు 1.5 లీ. చొప్పున 200 లీటర్ల నీటిలో కలుపుకొని విత్తినలు నాటిన 24 - 48 గంటలలో భూమిపై పిచికారి చేయాలి. భూమిలో తేమను బట్టి 7 - 10 రోజుల వ్యవధితో నీరు కట్టాలి. వేసవిలో ప్రతి 5 - 6 రోజులకు ఒక తడిని ఇవ్వాలి.

ఆకుల అడుగు భాగాన తెల్లటి బుడిపెల వంటివి ఏర్పడతాయి. ఆకు పైభాగాన లేత పసుపు రంగు మచ్చలు ఏర్పడి, పండుబారి ఎండిపోతాయి. దీని నివారణకు లీటరు నీటికి 3గ్రా. కాపర్ ఆక్సీక్లోరైడ్ లేదా 2.5 గ్రా. మాంకోజెబ్ మందును కలిపి పిచికారి చేయాలి. ఆకుల అడుగు భాగం బాగా తడిచేలా చూడాలి.

చిన్న, పెద్ద పురుగులు ఆకులను కొరికి వేయడం వలన ఆకులు పనికి రాకుండా పోవడమేగాక, మార్కెట్ లో సరైన రేటురాదు. వీటి నివారణకు మలాథియాన్ 2 మి.లీ. లీటరు నీటికి కలిపి పిచికారి చేయాలి. పిచికారి చేసిన తర్వాత కనీసం 10 రోజుల వ్యవధి ఇచ్చి ఆకుకోయాలి.

కోత రకాలలో విత్తిన 25 రోజులకు మొదటి సారిగా తరువాత ప్రతి వారం నుండి 10 రోజులకు ఒక కోత చొప్పున 90 రోజులలో 4 %--% 5 టన్నుల వరకు దిగుబడి వస్తుంది. మొక్కను వేర్లతో సహా పీకి కట్టలు కట్టే రకాలలో 3 టన్నుల వరకు దిగుబడి వస్తుంది.

# ఈ కోడి మాంసం కిలో 1200 రూపాయలు.!






కరోనా తర్వాత అందరూ ఉద్యోగం కన్నా వ్యాపార చేసుకోవడమే మేలు అన్ని అనుకుంటున్నారు. సొంత గ్రామంలో ఉండి అక్కడే వ్యాపారం చేసుకోవడానికి అందరూ ఇష్ట పడుతున్నారు. గ్రామంలోనే ఉంటూ లక్షల్లో లాభాలిచ్చే బిజినెస్ ఐడియాలతో వ్యాపారం చేయాలి అనుకున్న వారికి కడక్‌నాథ్ కోళ్ల వ్యాపారం మార్కెట్లో ఈ మధ్య కాలంలో బాగా సందడి చేస్తుంది. కడక్‌నాథ్ కోళ్లు నలుపు రంగులో ఉండి, వాటి రక్త మాంసాలు కూడా నల్లగానే ఉంటాయి.కడక్‌నాథ్ కోళ్ళలో కొలెస్టరాల్ తక్కువగా ఉండటం వల్ల హార్ట్, షుగర్ పేషెంట్ల ఈ కోళ్లను తిన్నడం ఆరోగ్యానికి మంచిది. ఈ కడక్‌నాథ్ కోళ్ళలో ఐరన్, ప్రొటీన్లు ఎక్కువగా ఉంటాయి. కడక్‌నాథ్ కోళ్లను తిన్నడం వల్ల శరీరానికి చాలా పోషకాలు లభిస్తాయి. అందువల్ల మార్కెట్లో ఈ కోళ్ళకి మంచి డిమాండ్ ఉంది.మధ్యప్రదేశ్, ఛత్తీస్‌గఢ్ రాష్ట్రాల్లో కడక్‌నాథ్ కోళ్లను ఎక్కువగా పెంచుతున్నారు. ఈ ప్రాంతాల్లో కొడక్‌నాథ్ కోళ్లను కాలీమాసీ అని అంటారు. ఈ రాష్ట్రాల్లో కొడక్‌నాథ్ కోళ్ళకి మంచి డిమాండ్ ఉండటంతో కృషి విజ్ఞాన కేంద్రాలు కడక్‌నాథ్ కోడి పిల్లలను అందిస్తుంది. ఈ కడక్‌నాథ్ కోళ్లు మధ్యప్రదేశ్‌లోని ఝబువా జిల్లాలో పుట్టడం వల్ల ఆ కడక్‌నాథ్ కోళ్లుకు జిఐ ట్యాగ్ కూడా ఇచ్చారు.

ఈ కడక్‌నాథ్ కోళ్ల వ్యాపారాన్ని మధ్యప్రదేశ్, ఛత్తీస్‌గఢ్ ప్రభుత్వాలు సబ్సిడీలు, పథకాలు ఇస్తున్నారు. ఛత్తీస్‌గఢ్‌లో కడక్‌నాథ్ కోళ్ల వ్యాపారానికి 53,000 పెట్టుబడి అవుతుంది. ఈ 53,000 పెట్టుబడిని ప్రభుత్వ అకౌంట్లో డిపాజిట్ చేస్తే, ప్రభుత్వమే 1000 కోడిపిల్లలు, 30 కోళ్ల జాలీ, 6 నెలల పాటు ఉచిత దాణాను ఇచ్చి టీకా, ఆరోగ్య సంరక్షణ బాధ్యతను కూడా ప్రభుత్వమే తీసుకుంటుంది. ఈ కోళ్ల మార్కెటింగ్ కూడా ప్రభుత్వం సహాయం చేస్తుంది.

ఒక్క కడక్‌నాథ్ కోడిపిల్ల 70-100 రూపాయలు ఉంటుంది. ఈ కడక్‌నాథ్ కోడి గుడ్డు 20-30 అమ్ముతున్నారు.ఇతర రాష్ట్రలో 1000 కడక్‌నాథ్ కోడిపిల్లలతో వ్యాపారికి షెడ్ నిర్మించడానికి, కేజ్‌లల్లో పెంచడానికి, దాణా, ఇతర ఖర్చులు 4 లక్షలు వరకి పెట్టుబడి అవుతుంది. ఈ కడక్‌నాథ్ కోడిపిల్లలలు మూడు నాలుగు నెలల్లో అమ్ముకోవచ్చు.ఒక్క కడక్‌నాథ్ కోడి రెండు కిలోల వరకి పెరుగుతుంది. ఒక కిలో కడక్‌నాథ్ కోడి 1000-1200 వరకు మార్కెట్లో అమ్ముతున్నారు. ఈ కోళ్ల వ్యాపారం ఆన్లైన్ ద్వారా కూడా చేస్తున్నారు. ఆన్లైన్లో ఒక కోడి 800 వరకి అమ్ముతున్నారు. 1000 కోడి పిల్లలతో వ్యాపారం చేస్తే 9 లక్షల వరకి లాభాలు వస్తాయి.

# బీర సాగులో అద్భుతాలు.. లక్షల ఆదాయం.!



కూరగాయల సాగు, ఉత్పత్తిలో ప్రపంచంలోనే భారత్ నెంబర్ వన్. మన రైతులు ఎప్పటికప్పుడు అధునాతన పద్ధతులు, సంకరజాతి విత్తనాలు ఉపయోగిస్తూ కూరగాయల సాగులో అధిక దిగుబడులు సాధిస్తున్నారు. పూర్వ బీర సాగు చేసిన రైతులు నేలపై పాటించేవారు. ఆ విధానంలో పెద్దగా దిగుబడులు వచ్చేవి కావు. నేడు కొందరు రైతులు అడ్డ పందిరి విధానంలో బీర సాగు చేస్తూ లక్షల్లో సంపాదిస్తున్నారు. శ్రీకాకుళం జిల్లా సోంపేట సమీపంలో మండపిల్లి గ్రామ రైతు పార్వతీశం బీర సాగులో అపార అనుభవం గడించారు. ఏటా మూడు పంటల బీర సాగు చేస్తూ ఆదర్శ రైతుగా నిలిచారు.

అడ్డు పందిరి విధానంలో అధిక దిగుబడులు

నెల రోజులు పాకిన మొక్కలను అడ్డ పందికి పాకిస్తారు. ముందుగా అవు కర్రలు వాటిని అల్లుతూ లంగరు వైరు చుట్టి వాటికి బీర మొక్కలను పాకిస్తున్నారు. తీవ్రమైన గాలులు వచ్చినా అడ్డ పందిరి పడిపోకుండా కట్ట కర్రలు ఉపయోగిస్తున్నారు. లంగరు తీగ కేజీ రూ.300 ఉంటుంది. 25 సెంట్ల భూమికి 5 కేజీలు అవసరం అవుతుంది. అంటే 25 సెంట్లకు రూ. 1500 ఖర్చవుతోంది. లావు తాడు మరో 5 కేజీలు అవసరం ఉంటుంది. నెల రోజులు నేలపైన పాకిన మొక్కలను లంగరు వైరుకు పాకిస్తున్నారు. దీని వల్ల దిగుబడులు బాగా పెరుగుతున్నాయి. కాయ కోయడం కూడా చాలా తేలిక. 75 రోజులకే బీర లో మంచి దిగుబడులు తీయవచ్చని పార్వతీశం తెలిపారు. పంట వేసిన రెండున్నర నెలల నుంచి ఆ తరవాత మూడు నెలల వరకు దిగుబడి వస్తుంది. ఇలా 105 రోజుల పాటు రోజు విడిచి రోజు బీర కాయల దిగుబడులు వస్తున్నట్టు రైతు పార్వతీసం వారి అనుభవాలను పంచుకున్నారు.

ఈస్ట్ కోస్ట్ కంపెనీకి చెందిన రామా అనే వెరైటీ బీరను సాగు చేసి ఎకరాకు రూ.2 లక్షల ఆదాయం తీస్తున్నారు. 25 సెంట్లలో రోజు మార్చి రోజు వంద కేజీల దిగుబడి వచ్చిందని రైతు తెలిపారు. కిలో రూ.40కి విక్రయించారు. 25 సెంట్లలో 30 క్వింటాళ్ల దిగుబడి సాధిస్తున్నారు. ఇలా సగటున కిలో రూ.30 ధర అనుకున్నా 25 సెంట్లలో రూ.90 వేల ఆదాయం సంపాదిస్తున్నారు.

సొరసాగులో రైతు దిట్ట

సొర, బెండ సాగుతో ఏటా రూ.2 లక్షలు సంపాదిస్తున్నారు.కేవలం 90 సెంట్ల భూమిలో మూడు రకాల కూరగాయలు సాగు చేస్తూ సంవత్సరం పొడవునా దిగుబడులు సాధిస్తున్నారు. ఏటా మూడు పంటలు, మూడు రకాల కూరగాయల సాగుతో ప్రతి రోజూ ఆదాయం వస్తోందని రైతు పార్వతీశం చెబుతున్నారు. పొలం వద్దకే వచ్చి వ్యాపారులు కొనుగోలు చేసి తీసుకెళుతున్నారని ఆయన చెప్పారు.

# సేంద్రియ వ్యవసాయంలో చెరుకు సాగు చేయడం ఎలా ?



నీటి సదుపాయం ఉన్న మెరక భూములు లేదా తోట భూములు అనువైనవి. తేమను పోషకాలను ఎక్కువగా నిలుపుకోలేని తెలికనేలలను సేంద్రియ పదార్థాలువేసి అభివృధి పరచి చెఱకు నాటు కోవాలి . సారహీనమైన, లోతు తక్కువ కలిగి నేల పైపోరా గట్టి పడే భూమి లను లోతైన దుక్కిచేసి ఎకరాకు 1 టన్ను పొడిగా చేసిన వేరుసెనగ తొక్కలను లేక వారి ఊక వేసి అభివృద్ధి పరచుకోవాలి . పాల చౌడభూముల్లో చెఱకు నాటేటపుడు, ముందుగా లవణాలను మురుగు నీటి కలవ ద్వారా తిసివేయాలి. లవణ పరిమితి నేలలో సెంటి మీటరుకు 2 మీలీ మోస్ లకన్నా ఎక్కువ ఉండకూడదు. క్షారభుములకు జిప్సం వేసి అభివృధి పరచి నాటుకోవాలి రేగుర్ నేలలో నిజామాబాదు, చల్క భూముల్లో 45 సెం.మీ. వరకు లోతు దుక్కి చేస్తే వేళ్ళ వ్యాప్తి బాగా ఉంటుంది.

పూత పూయని చెరుక చిగురు భాగంగాని, 7-8 నెలల వయస్సు గల లేవడి తోటల చెరుకును గాని మూడు కళ్ళ ముచ్చెలుగా కొట్టి విత్తనంగా వాడాలి . లేవడి తోటలను పెంచేందుకు ముదురు తోగుల నుంచి సేకరించిన గడలను మొదలు, చివర 1/3 భాగాలకు తీసివేసి మూడు కళ్ళ ముచ్చెలుగా చేసి, వేడి నీటిలో 52 సెల్సియస్ వద్ద 30 నిముషాలు లేదా తేమతో మిళితమైన వేడి గాలి 54 సెల్సియస్ వద్ద 4 గంటలు విత్తన శుద్ధి చేయాలి . వేడి నీటి విత్తన శుద్ధి ద్వారా కాటుక, గడ్డిదుబ్బ, ఆకుమాడు తేగుళ్ళను అరికట్టవచ్చు.

%కోస్తా ఆంధ్రాలో జనవరి %--% మార్చి మాసాల్లో, తెలంగాణాలోని ఎక్సాలి పంటను డిసంబర్ జనవరిలో ఆడాల్సి ఆగష్టు, సెప్టెంబర్లోను, రాయలసీమ ప్రాంతంలో జనవరి, ఫెబ్రవరిలోను నాటుకోవచ్చు. ముందుగా ఆడుటకు నవంబరు, జనవరి , మధ్యకాలంలో ఆడుటకు ఫెబ్రవరి %--% మార్చి, ఆలస్యంగా ఆడుటకు మార్చి లో అనువైన రకా నేలను 25-30 సెం .మీ లోతు వరకు ఇనుప నాగలితో దున్ని మెత్తటి దుక్కి చేయాలి 4-6 వారాలకు ముందు ఎకరాకు 10 టన్నుల పశువుల ఎరువు లేదా 5 టన్నుల బాగా ఆరిన పొడి ఫిల్టర్ మడ్డి వేసి కలియ దున్నాలి. చదును చేసిన తరవాత కాలువలను, బోదెలను రిడ్జర్ లేదా రెక్కల నాగలితో వేసుకోవాలి. కాలువ వెడల్పు 30 సెం .మీ లోతు 20 సెం మీ వుండాలి . చాళ్ళ మధ్య స్వల్పకాలిక 80 సెం .మీ మద్యకాలిక రకాలకు 90 సెం .మీ ఆలస్యంగా వర్షాధారంగా నాటే చెఱకు కు 60 సెం.మీ ఎడం ఉండాలి.

పచ్చిరొట్ట ఎరువులు:

పొలంలో పైరు లేనపుడు పచ్చిరొట్ట పైర్లు జనుము, జీలుగ, పిల్లి పెసర పెంచుకొని 50 శాతము పుత దసలో ఉన్నపుడు భూమిలో కలియ దున్నాలి.

సేంద్రియ ఎరువులు:

4-6 వారాలకు ముందు ఎకరాకు 10 టన్నుల పశువుల ఎరువు లేదా 5 టన్నుల బాగా ఆరిన పొడి ఫిల్టర్ మడ్డి వేసి కలియ దున్నాలి. నత్రజని నందించే జీవన ఎరువులైన అజటోబాక్టర్ 2 కిలోలు ఎకరాకు లేదా అజోస్పైరిల్లం 4 కిలోలు ఎకరాకు 500 కిలోల పశువుల ఎరువులో కలిపి 2 దఫాలుగా నాటిన మూడవ రోజున సగభాగం నాటిన 45 వ రోజున మిగిలిన సగభాగాన్ని వేసుకోన్నట్లితే నత్రజని ఎరువుల్లో షుమారు 25 శాతం వరకు తగ్గించుకోవచ్చు. అలాగే ఎకరాకు 4 కిలోల ఫాస్ఫో బాక్టీరియా ముచ్చెలు నాటిన తరువాత ఆరవ రోజున జివ తడి ఇచ్చేముందు వేసుకుంటే భాస్వరపు ఎరువుల్లో షుమారు 25 శాతం వరకు ఆదా చేయవచ్చు.

పంట మొదటి నాలుగు నెలల్లో బాల్యదశ ఆరు రోజులకొకసారి, పక్వదశలో నవంబరు నుండి చెఱకు నరికే వరకు మూడు వారాలకొకసారి నీరు పెట్టాలి. బిందు సేద్యపద్ధతి అవలంభించడం వలన పరిమిత నీటి వనరులను పొదుపుగా వాడుకోవచ్చును జంట పాళ్ళ పద్ధతిలో 2.5లి3.5 చెరుకు సాగు చేసినప్పుడు, బిందు సేద్యపద్ధతి లో ఖర్చును తగిన్చుకోవచ్చును. నీటి ఎద్దడి పరిస్థితుల్లో చెరుకు నాటిన 3 వ రోజు ఎకరాకు 1.25 టన్నుల చొప్పున చెత్త కప్పటం ద్వారా భూమిలోని తేమ త్వరగా కోల్పోకుండా నివారించడంలో బాటు కలుపు, పీక పురుగుల ఉధృతి తగ్గించవచ్చు . ఈ యూరియా, మ్యురేట్ ఆఫ్ పోటాష్ 2.5 శాతాన్ని పైరు మీద పిచికారి చేయాలి . చెరువుల క్రింద వర్షాధారంగా సాగుచేసినపుడు, చెఱకు తోటకు బాల్య దశలో మొదటి తడిపెట్టిన 30 రోజులకు రెండవ తడిని పెట్టడం మంచిది వర్షాకాలంలో తోటల్లో నీరు నిల్వకుండా చూడాలి. మురుగునీటి కాల్వల ద్వారా గాని, నత్తగుల్ల లేదా ఆర్కిమెడిస్ సు ద్వారా నీటిని త్వరగా తీసివేయాలి. సాగునిటిలో లవణాల సాంద్రత అధికంగా ఉన్నపుడు 2 మి.ల్లీ మోస్లు సెం.మీ.కు, సోడియం కార్బోనేట్ అవశేషం లీటరు కు 5 మి.ల్లీ ఈక్వివలెంట్ల కన్నా అధికంగా ఉన్నపుడు పంచదార దిగుబడులు రసనాణ్యత తగ్గుతాయి.

# తాజా ఫ్రూట్స్‌తోనే ఆరోగ్యం..

## - పండ్లు,పండ్ల రసాలతో శరీరానికి పోషకాలు



మరి ఈ పండ్లలో ఉన్న పోషకాలు ఏంటో తెలుసా..?వేసవి నుంచి ఈ పండ్ల ద్వారా ఎలా రక్షణ పొందవచ్చో తెలుసా..?ఫిట్‌నెస్ కోసం యోగా, వాకింగ్, జాగింగ్, జిమ్ చేయడం, ఫిట్‌నెస్ సెంటర్లకు పరుగులు తీయడం మాత్రమే కాదు. మరి ఈ పండ్లలో ఉన్న పోషకాలు ఏంటో తెలుసా..?ఈ పండ్ల ద్వారా ఎలా రక్షణ పొందవచ్చో తెలుసా..?

ఫిట్‌నెస్ కోసం యోగా, వాకింగ్, జాగింగ్, జిమ్ చేయడం, ఫిట్‌నెస్ సెంటర్లకు పరుగులు తీయడం మాత్రమే కాదు.. ఆయా కాలాల్లో విరివిగా లభించే పండ్లను, పండ్ల రసాలనూ తీసుకోవడంతో ఆరోగ్యాన్ని ఫిట్‌గా ఉంచుకోవచ్చు. అంతేకాదు ఈ ఎండాకాలంలో 'పండంటి' ఆరోగ్యాన్ని మీ సొంతం చేసుకోవాలంటే 'మండే ఎండకు పండే రక్ష' అని మీరు తెలుసుకోక తప్పదు. అందుకే ఈ వేసవిలో లభించే పండ్లను, వాటిలో ఉండే పోషకాలను మీ కోసం అందిస్తున్నాం..

### పుచ్చకాయతో ఎంతో చలువ..

వేసవిలో లభ్యమయ్యే పుచ్చకాయ శరీరాన్ని చల్లబరచడంలో బాగా ఉపకరిస్తుంది. అత్యధిక శాతం నీరు కలిగి ఉండే పుచ్చ ప్రధానంగా వేసవిలో ఎంతో మేలు చేస్తుంది. ముదురు ఎరుపు లేక గులాబీ రంగు పుచ్చకాయ గుజ్జులో కెరోటినాయిడ్స్, బీటా కెరోటిన్లు పుష్కలంగా ఉంటాయి. వీటిని శరీరం 'ఏ' విటమిన్‌గా మార్చుకుంటుంది. ఇంకా పుచ్చకాయలో బీ6, 'సీ', పీచు పదార్థాలు బాగా లభిస్తాయి. నీటి శాతం ఎక్కువగా ఉండటంతో శరీర ఉష్ణోగ్రతను తొందరగా తగ్గించి చల్లబరచడంలో ప్రముఖ పాత్ర పోషిస్తుంది. సుక్రోజ్, గ్లూకోజ్, ఫ్రక్టోజ్‌లు పుచ్చకాయలో ఎక్కువగా లభిస్తాయి.

### పోషకాల సపోట..

సపోట మంచి పౌష్టికరమైనదని వైద్యులు చెబుతారు. కాల్షియం, ఐరన్‌లు ఈ పండు లో సమృద్ధిగా లభిస్తాయి. బీ1, బీ6, బీ12తో పాటు విటమిన్ ఈ విటమిన్ కూడా సపోటలో లభిస్తుంది. ఈ పండులో నీటి నిల్వ ఎక్కువగా ఉండటంతో వేసవి తాపం తీర్చడంలో బాగా ఉపకరిస్తుంది. జీర్ణం అయ్యేందుకు కాస్త ఎక్కువ సమయం తీసుకున్నా శరీరానికి ఎంతో మేలు చేసే పండుగా సపోటకు పేరుంది.

### దానిమ్మతో రక్తహీనత దూరం..

దానిమ్మ పండు రక్తహీనతను దూరం చేస్తుంది. రక్తం సరిపడ లేక ఇబ్బంది పడుతున్న వారు దానిమ్మ రసాన్ని ప్రతి రోజూ ఓగ్లాసు తాగితే రక్త హీనత నుంచి బయటపడొచ్చు. అలాగే ఈ పండు వేసవిలో వడ దెబ్బ నుంచి రక్షణ కల్పిస్తుంది. ఈ పండులో పొటాషియం 666 మిల్లీ గ్రాములు, పాస్ఫరస్ 102 మిల్లీగ్రా, మెగ్నీషియం 34 మిల్లీ గ్రా, కాల్షియం 28 మిల్లీ గ్రా ఉంటాయి.

### అరటితో జీర్ణం..

అరటి పండు సులభంగా జీర్ణమై రక్తంలో కలుస్తుంది. ఇది మలబద్ధకాన్ని నివారించడంలో బాగా పని చేస్తుంది. శరీరంలోని కొలెస్ట్రాల్ తగ్గించి అధిక రక్తపోటును కంట్రోల్‌లో ఉంచుతుంది. మినరల్స్, పొటాషియం అరటిలో ఎక్కువగా లభిస్తాయి. ఈ పండులో 70.1 గ్రాముల నీరు ఉంటుంది. ప్రోటీన్లు 1.2 గ్రాములు, కొవ్వు 0.3 గ్రాములు, పిండిపదార్థాలు 27.2 గ్రాములు, కాల్షియం 17 మిల్లీ గ్రాములు, ఇనుము 0.4 మిల్లీ గ్రాములు, సోడియం 37 మిల్లీ గ్రాములు, పొటాషియం 88మిల్లీ గ్రాములు, జింక్ 0.15 మి.గ్రాలు, క్రోమియం 0.004 మి.గ్రాలు, కెరోటిన్ 78 మైక్రోగ్రాములు, థయామిన్ 0.0.5 మిల్లీ గ్రాములు, శక్తి 116 కిలో కాలరీలు ఉంటాయి.

### పైనాపిల్‌లో ఎన్నో విలువలు..

పైనాపిల్‌లో బోలెడన్ని విలువలున్నాయి. 100 గ్రాముల పైనాపిల్(అనాస) పండులో 87.8 శాతం నీరు ఉంటుంది. 0.4 గ్రాముల ప్రోటీన్లుంటాయి. కొవ్వు 0.1 గ్రాము మాత్రమే ఉంటుంది. పిండి పదార్థాలు 10.8 గ్రాములు, కాల్షియం 20 మిల్లీ గ్రాములు వంద గ్రాముల పైనాపిల్‌లో లభిస్తాయి. అలాగే పాస్ఫరస్ 9 మిల్లీ గ్రాములు, ఇనుము 2.4 మిల్లీగ్రాములు, సోడియం 34.7 మిల్లీ గ్రాములు, పొటాషియం 37 మిల్లీ గ్రాములు, మాంగనీస్ 0.56 మిల్లీ గ్రాములు, కెరోటిన్ 18 మైక్రో గ్రాములు, శక్తి 46 కిలో కాలరీలు ఉంటాయి. వేసవి కాలంలో చల్లదనాన్ని చేకూర్చే ఈ పండును ఎక్కువగా జ్యూస్ రూపంలోనే సేవిస్తారు.

### జామతో జీవకణాల వృద్ధి..

జామ పండులో యాంటీ యాక్సిడెంట్లు చాలా ఎక్కువగా ఉంటాయి. జామ ఆరోగ్యానికి ఎంతో మేలు చేస్తుంది. ఇవి ఎంత ఎక్కువగా తింటే అంతమంచిదని వైద్యులు చెబుతున్నారు. మనిషి వయసుతోపాటే శరీరంలో ఉండే కొన్నిరకాల జీవ కణాలు పొడిబారిపోతాయి. జామలో ఉండే యాంటీ యాక్సిడెంట్లు ఈ ప్రత్యేకమైన కణాలను పాడవకుండా కాపాడుతాయి. వయసు పెరుగుతున్న కొద్దీ ఏర్పడే డీ-జనరేటివ్ వ్యాధులను, క్యాన్సర్ వ్యాధిని, ముసలితనాన్ని దరిచేరకుండా చేస్తుంది. బాగా ఎక్కువగా యాంటీ యాక్సిడెంట్లు లభించే 100 గ్రాముల పండులో 496 మిల్లీ గ్రాముల యాంటీయాంటీ యాక్సిడెంట్లు లభిస్తాయి.

### శరీర వేడి తగ్గించే కర్బూజ..

దోస జాతికి చెందిన ఈ పండు తినడం వల్ల వేసవిలో ఎంతో చలువ చేస్తుంది. శరీరంలో వేడిని గణనీయంగా తగ్గించడంలో కర్బూజ దిట్ట. కేలరీలు లేని తీపిదనం కర్బూజలో లభిస్తుంది.

ఆకలి మందగించడం, బరువు తగ్గడం, మలబద్దకం, మూత్రనాళ సమస్యలు, ఎసిడిటీ, అల్సర్‌లాంటి సమస్యలున్నవారు ఈ పండు గుజ్జును తగిన నీళ్లలో కలుపుకుని తాగితే ఎంతో మేలు చేస్తుంది.

ఆకలి పెంచడంతో పాటు అలసటా తీరుస్తుంది. రక్తపోటు, గుండె పనితనం పెంచడంలో బాగా సహకరిస్తుంది. కిడ్నీల్లో రాళ్లు ఏర్పడకుండా నివారిస్తుంది. ఎముకలకు బలం చేకూర్చడంతో పాటు శరీరానికి విటమిన్ 'సీ', ఫోలిక్ ఆమ్లం ఎక్కువగా అందుతాయి.

### యాపిల్‌కు సాటిలేదు..

రోజుకో యాపిల్ తింటే అసలు డాక్టర్‌తో పనే ఉండదు. పెక్టిన్ అనే రసాయనం దండిగా లభించే ఈ పండు పేగులను ఆరోగ్యంగా ఉంచుతుంది. క్రమం తప్పకుండా ఎక్కువ కాలం తింటే బ్యాక్టీరియా ఎక్కువగా వృద్ధి చెంది కొన్ని రకాల కొవ్వు ఆమ్లాల ఉత్పత్తిలో సాయం చేస్తుంది. యాపిల్ తినడం ద్వారా పేగులకు హాని చేసే సూక్ష్మక్రిముల నియంత్రణ జరుగుతుంది.

అంతేకాదు దేహాన్ని ఆరోగ్యంగా ఉంచేందుకు అవసరమైన బ్యూటీరేట్ రసాయనాన్ని యాపిల్ పండు ఉత్పత్తి చేస్తుందని శాస్త్రవేత్తలు చెబుతున్నారు. రక్తాన్ని వృద్ధి చేయడంలో ఈ పండుకు మరేదీ సాటిరాదని వైద్యులు సూచిస్తున్నారు. వేసవిలోనూ చాలా ఉపయోగకరం.

### నిమ్మకు తిరుగులేదు..

రోగ నిరోధక శక్తిని ఇనుమడింపజేయడంలో నిమ్మకు మరే పండూ సాటిరాదని వైద్యులు చెబుతున్నారు. ఇందులో ఉండే యాంటీ యాక్సిడెంట్ గుణాలు వ్యాధికారక క్రిములతో పోరాడే శక్తిని పెంచుతాయి. జీర్ణక్రియను వృద్ధి చేయడంతో పాటు చర్మ సౌందర్యాన్ని పెంచుతుంది.

ఇందులో పిండి పదార్థాలు 9 గ్రా, చక్కెర 2.5 గ్రా, పీచు పదార్థాలు 2.8 గ్రా, కొవ్వు పదార్థాలు 0.3 గ్రా, మాంసకృత్తులు 1.1 గ్రా, నీరు 89 గ్రా, విటమిన్ సి 53 మిల్లీ గ్రాములు, సిట్రస్ యాసిడ్ 5 గ్రాములు ఉంటాయి.

ఎండా కాలంలో ప్రతీవ్యక్తికి నిమ్మ రసం ఎంతో ఉపశమనం ఇస్తుంది. శరీర ఉత్తేజానికి సహకరిస్తుంది.

### రక్త ప్రసరణ పెంచే ద్రాక్ష..

ద్రాక్ష పండ్లలో రక్త ప్రసరణను పెంచే గుణముంది. శరీర వ్యవస్థల్లో కీలకమైన పాత్ర పోషించే మూత్ర పిండాల పనితనాన్ని పెంచడంతో పాటు కిడ్నీల్లో రాళ్లు రాకుండా ఈ పండ్లు కాపాడతాయి. అజీర్తి, మలబద్దకం తగ్గించడంలో ద్రాక్ష పండ్లకు ఏవీ సాటిరావు. నోరు, గొంతు భాగాలకు ఈ పండ్లలో ఉండే అనేక విటమిన్లు, ఖనిజాలు రక్షణ కల్పిస్తాయి. వీటిలో ఉండే పాలిఫినాల్‌లు కొలెస్ట్రాల్‌ని అదుపు చేయడంలో, క్యాన్సర్‌ను ఎదుర్కోవడంలో సహకరిస్తాయి. సోడియం, ఉప్పు పదార్థాలు ద్రాక్షలో చాలా ఎక్కువగా ఉంటాయి. ఈ ద్రాక్ష పండ్ల ద్వారా శరీరానికి విటమిన్ 'సీ'తోపాటు విటమిన్ 'కే' కూడా అందుతుంది.

### బొప్పాయిలో 'ఏ' విటమిన్ పుష్కలం..

బొప్పాయిలో 'ఏ' విటమిన్ పుష్కలంగా లభిస్తుంది.

కెరోటిన్, ఏ, బీ, సీ, ఈ విటమిన్లు కూడా ఇందులో బాగానే లభిస్తాయి. ఇక ఖనిజాలు, ఫ్లేవోనాయిడ్లు, పొలేట్లు, పాంథోనిక్ ఆమ్లాలు, పీచు పదార్థాలు వంటి పోషకాలు బొప్పాయిలో దొరుకుతాయి. మామిడి తర్వాత అధికంగా 'ఏ' విటమిన్ బొప్పాయిలోనే లభిస్తుంది. బీ1, బీ2, బీ3, సీ విటమిన్, కాల్షియం, ఇనుము, భాస్వరంవంటి ఖనిజాలు బొప్పాయిలో సమృద్ధిగా ఉంటాయి. ఇందులో ఉండే బిటాకెరోటిన్ కంటి సంబంధిత వ్యాధులు రాకుండా తోడ్పడుతుంది. అస్తమా, కీళ్ల వ్యాధులు రాకుండా కాపాడుతుంది.

### మామిడితో మజా..

మామిడిలో క్యాన్సర్ కణాలను అరికట్టే గుణం ఉంది. ఇందులో ఉండే పాలీఫినోల్ ఇందుకు ఉపకరిస్తుంది. తాజా మామిడిలో 15శాతం చక్కెర, ఒక శాతం మాంసకృత్తులు, ఏ,బీ,సీ విటమిన్లు ఉంటాయి. పిండి పదార్థాలు 17.00 గ్రాములు, చక్కెర 14.8 గ్రాములు, పీచు పదార్థాలు 1.8 గ్రాములు, కొవ్వు పదార్థాలు 0.27 గ్రా, మాంసకృత్తులు 51 గ్రా, థయామిన్ 0.058 గ్రా, సియాసిన్ 0.584 గ్రా, పాంటోథినిక్ ఆమ్లం 0.160 మిల్లీ గ్రా, విటమిన్ బీ6 0.134 మిల్లీ గ్రా, సీ విటమిన్ 27.7 మిల్లీ గ్రా, కాల్షియం 10 మిల్లీ గ్రా, ఇనుము 0.13 గ్రా, మెగ్నీషియం 9 గ్రా, బాస్వరం 11 మిల్లీ గ్రా, పొటాషియం 156 మిల్లీ మామిడి పండులో ఉంటాయి.

# మీ పిల్లలకు టీకాలు వేయిస్తున్నారా? అయితే ఈ విషయాలు తప్పకుండా గుర్తుంచుకోండి



పుట్టినప్పటి నుంచి బిడ్డకు ఎప్పటికప్పుడు ఎన్ని టీకాలు వేయాలో తల్లిదండ్రులకు తప్పనిసరిగా తెలిసే ఉంటుంది. ప్రతి బిడ్డకు సకాలంలో టీకాలు వేయడం చాలా అవసరం. పిల్లవాడు ఆరోగ్యంగా ఉండాలంటే పీడియాట్రిక్ వైద్యుడు సూచించిన టీకాలు వేయాలి. పిల్లలకు టీకాలు వేయడంలో తల్లిదండ్రుల పాత్ర కీలకం. అయితే పిల్లలకు టీకాలు వేయించే ముందు తల్లిదండ్రులు తప్పకుండా ఈ విషయాలు గుర్తుపెట్టుకోవాలి. అవేంటో తెలుసుకుందాం.

### రోగనిరోధక వ్యవస్థను మెరుగుపరుస్తుంది:

ప్రస్తుత కాలంలో టీకాలు కూడా ఖరీదైనవి. ముఖ్యంగా, నొప్పిలేని టీకాలు అందుబాటులో ఉన్నాయి. అంటు వ్యాధులతో పోరాడే ప్రయత్నంలో, మానవ రోగనిరోధక శక్తిని సున్నితం చేయడం ద్వారా టీకా ముఖ్యమైన పాత్ర పోషిస్తుంది. వ్యాక్సినేషన్ అనేది వ్యాధికారక లేదా వ్యాధికారక ప్రేరిత ప్రోటీన్‌లలో కొంత భాగాన్ని బహిర్గతం చేసిన తర్వాత మానవ రోగనిరోధక వ్యవస్థను మెరుగుపరుస్తుంది. రోగనిరోధక వ్యవస్థ వ్యాధికారక కారకాలకు వ్యతిరేకంగా ప్రతిరోధకాలను, జ్ఞాపకశక్తి కణాలను ఉత్పత్తి చేస్తుంది. వ్యాధిని కలిగించే సూక్ష్మజీవులతో పోరాడటానికి సహాయపడుతుంది. పిల్లలు అనేక వ్యాధులకు గురవుతారు. బాల్యంలో రోగనిరోధకత బలమైన రక్షణ ప్రతిస్పందన, సమర్థత, రక్షణ వ్యవధిని అందిస్తుంది.

### టీకాల విషయంలో వీటిని గుర్తుంచుకోండి:

- మీ శిశువైద్యునితో రోగనిరోధకత షెడ్యూల్ గురించి తెలుసుకోని వాటి గురించి చర్చించండి
- మునుపటి టీకాల రికార్డును డాక్టరుకు చూపించండి.
- మునుపటి టీకా దుష్ప్రభావాల గురించి చెప్పండి
- పిల్లల గురించి ముందుగా ఉన్న ఏవైనా వైద్య పరిస్థితులను తెలియజేయండి
- టీకాలు వేయడానికి ముందు పిల్లవాడు ఆరోగ్యంగా ఉన్నాడా లేదా పరీక్షించండి.
- నొప్పిని తగ్గించడానికి ఇంజెక్షన్ సైట్‌పై గట్టిగా నొక్కండి.
- టీకా నుండి ఏవైనా దుష్ప్రభావాల కోసం చెక్ చేయండి.

### టీకా విషయంలో ఇలా చేయకూడదు:

- టీకాలు వేయించే విషయంలో తల్లిదండ్రులు చాలా జాగ్రత్తలు తీసుకోవాలి. అర్హత ఉన్న వైద్యుడి దగ్గర మాత్రమే టీకాలు వేయించాలి.
- టీకా షెడ్యూల్‌ను మిస్ చేయవద్దు
- ఇంజెక్షన్ సైట్‌ను తీవ్రంగా రుద్దవద్దు
- టీకాకు ముందు డాక్టర్ సూచించని మందులు, యాంటీబయాటిక్స్ ఇవ్వవద్దు.



# హార్ట్ అటాక్‌కి ప్రధాన కారణాలివే..

## వీటికి దూరంగా ఉన్నారంటే మీ చిట్టి గుండె సురక్షితం..



ప్రస్తుత కాలంలో మానవాళిని వేధిస్తున్న ఆరోగ్య సమస్యలలో గుండెపోటు ప్రథమ స్థానంలో ఉంది. ఒక్క మాటలో చెప్పాలంటే.. ఈ రోజుల్లో మనం పాటిస్తున్న ఆహారపు అలవాట్లు, జీవనశైలి నేపథ్యంలో గుండె సంబంధిత సమస్యలు అనేవి సర్వసాధారణమని నిపుణులు.. ప్రస్తుత కాలంలో మానవాళిని వేధిస్తున్న ఆరోగ్య సమస్యలలో గుండెపోటు ప్రథమ స్థానంలో ఉంది. ఒక్క మాటలో చెప్పాలంటే.. ఈ రోజుల్లో మనం పాటిస్తున్న ఆహారపు అలవాట్లు, జీవనశైలి నేపథ్యంలో గుండె సంబంధిత సమస్యలు అనేవి సర్వసాధారణమని నిపుణులు పేర్కొంటున్నారు. ఇంకా గుండెపోటు ప్రాణాంతకమని అయితే దాని నుంచి తప్పించుకోవడం చాలా తేలిక అని వారు సూచిస్తున్నారు. అయితే అంతకంటే ముందు గుండెపోటుకు కారణాలేమిటో తెలుసుకుని, దానికి మూలమైన కారకాలకు దూరంగా ఉంటే చాలని చెబుతున్నారు. ఈ క్రమంలో గుండెపోటుకు కారణాలేమిటో ఇప్పుడు తెలుసుకుందా..

### గుండెపోటుకు కారణాలు

హైబీపీ: గుండెపోటు వంటి హృదయ సంబంధిత సమస్యలకు అధిక రక్తపోటు ప్రధాన కారణమని నిపుణులు చెబుతున్నారు. రక్త నాళాల్లో ప్రవహించే రక్తం ఒత్తిడి చాలా ఎక్కువగా ఉన్నప్పుడు గుండె పోటు వస్తుంది. అలాగే ఈ విధమైన రక్తపోటు గుండె ఆరోగ్యంతో పాటు కిడ్నీలు, బ్రెయిన్, కాలేయం వంటి ఇతర అవయవాల పనితీరు, ఆరోగ్యాన్నికూడా ప్రభావితం చేస్తుంది. ఈ నేపథ్యంలో రక్తపోటుకు కారణమయ్యే ఆహారాలకు దూరంగా ఉండాలని నిపుణులు చెబుతున్నారు. జీవనశైలి: శారీరక శ్రమ లేకపోవడం, ఎక్కువ సమయం కూర్చొని పనిచేయడం వంటి జీవనశైలి అలవాట్ల కారణంగా కూడా గుండెపోటు సంభవించే ప్రమాదం ఉందని కార్డియాలజిస్ట్‌లు పేర్కొంటున్నారు. ఈ మేరకు ప్రతిరోజు భోజనం తర్వాత కనీసం 10 నిముషాలు లేదా 400 మీటర్లు అయినా నడవడం మంచిదని వారు సూచిస్తున్నారు.

### ప్రకృతి సంరక్షణ కోసం ప్రధాని మోదీ పిలుపు..

ఆహారపు అలవాట్లు: తినే ఆహారమే ప్రధానంగా మన ఆరోగ్యంపై ప్రధానంగా ప్రభావం చూపుతుంది. ఎలా అంటే ఉప్పు, కొవ్వు, చక్కెర ఎక్కువగా ఉన్న ఆహారాలను తినడం వల్ల శరీరంలో కొలెస్ట్రాల్ స్థాయి పెరుగుతుంది. ఫలితంగా అది గుండె పోటుకు దారితీస్తుంది. కాబట్టి ఆహారం విషయంలో కూడా జాగ్రత్త వహించాలని నిపుణులు చెబుతున్నారు.

**మద్యపానం:** పరిమితమైన మోతాదులో మద్యం తాగితే ఆరోగ్యానికే ప్రయోజనం, కానీ మితిమీరితే ప్రాణాలకే ప్రమాదమని వైద్య నిపుణులు చెబుతున్నారు. గుండెపోటుకు కూడా అధిక మోతాదులో మద్యం తాగడమే కారణమని వారు అంటున్నారు.

**ధూమపానం:** పొగ తాగడం ఆరోగ్యానికి ఏ మాత్రం మంచిది కాదు.

ఎందుకంటే సిగరెట్లు, పొగాకు నుంచి వచ్చే పొగ రక్తనాళాల్లో ఫలకం ఏర్పడేలా చేసి గుండెపోటు ప్రమాదాన్ని పెంచుతాయి. కాబట్టి పొగ తాగకపోవడమే మీ గుండెకు, ఆరోగ్యానికి శ్రేయస్కరం.

# కూరగాయ పంటలనాశించే నులిపురుగులు సమగ్ర సస్యరక్షణ చర్యలు.!

కూరగాయ పంటలలో సాధారణ, చీడపీడలతో పాటు నులిపురుగులు కూడా ఆశించిన అధిక నష్టం వాటిల్లుతుంది. ముఖ్యంగా ఇవి హరితగృహంలో పండిరచే వివిధ రకాల పూలు మరియు కూరగాయ పంటలను పండిస్తున్నాయి. నులిపురుగులు చిన్నవిగా కంటికి కనపడని పరిమాణంలో ఉంటాయి. ఇవి ఆకారంలో సన్నటి దారంలాగా ఉండి ముక్కు ద్వారా చెట్ల రసాన్నిపీలుస్తూ ఉంటాయి. వీటి పరిమాణం సుమారు 0.5 నుండి 2 మి.మీ వరకు అంటుంది. నులిపురుగులు చెట్లవేర్లను, కొమ్మలను, ఆకులు మరియు పూలను ఆశించి నష్టం కలుగజేస్తాయి.

తల్లిపురుగులు దాదాపు 400 500 గ్రుడ్లను పెట్టి జిగురు పదార్థంతో కప్పి ఉంచుతుంది. గ్రుడ్లు నుండి వచ్చిన పిల్లపురుగులు మొక్కల వేర్ల నుండి రసాన్ని పీలుస్తాయి. ఈ విధంగా రసాన్ని పీల్చడం వలన వేరు భాగంలో కణాలు పక్కువగా ఉత్పత్తి చెంది బుడిపెలుగా మారతాయి. నులిపురుగుల జీవిత చక్రం 3 నుండి 4 వారాలలో పూర్తవుతుంది. కూరగాయ పంటలలో ముఖ్యంగా మెలాయిడోగైన్ ఇన్‌కాగ్నిటం, రోటిలెంకిన్ మరియు హెటిరోలెంకస్ అను రకాలు ఎక్కువగా ఆశిస్తున్నాయి.

నులిపురుగులు ఆశించిన కూరగాయ పంటల లక్షణాలు :

1. నులిపురుగులు టమాట, వంగ, మిరప, కీరదోస, పొట్ల, గుమ్మడి, కాకర, క్యారెట్, బీట్‌రూట్ మరియు ముల్లంగి వంటి పంటలలో పక్కువగా ఆశిస్తున్నాయి.

2. నులిపురుగులు నారుమడిలో గాని, ప్రధాన పొలంలో గాని ఆశించినప్పుడు ముందుగా మనకు మొక్కను గమనించినట్లైతే ధాతువుల లోహం లాగా కనపడుతుంది. ఆకుల ఈనెల మధ్య పసుపు రంగుకు మారడం, మొక్క ఎండిపోవడం, మొక్కలు కురసగా మారిపోవడం గమనించవచ్చు. ధాతువులు మొక్కలకు లభించవు

. నులిపురుగులు ఆశించాయా లేదా అనేది మొక్కల వేర్లపై బుడిపెలను బట్టి నిర్థారించుకోవాలి.

. వేర్ల పై ఉండే ఈ బుడిపెల పరిమాణం పంట రకాన్ని బట్టి మారుతూ ఉంటుంది. టమాట మరియు వంగ పంటల్లో బుడిపెల పరిమాణం పెద్దవిగా ఉంటాయి. మిరపలో బుడిపెల పరిమాణం చిన్నగా ఉండి వేర్లు సరిగ్గా పదగవు.

. తీగ జాతి కూరగాయల్లెనటువంటి కీరదోస, పొట్ల, కాకర, గుమ్మడి పంటలో నులిపురుగులు ఆశించడం వలన మొక్క కురుసగా ఉండి, పదుగుదల ఆగిపోతుంది. ఆకులు చిన్నవిగా ఉండి పసుపు రంగుకు మారతాయి. కాయలు సరిగ్గా పదగవు. వేర్లలో బుడిపెలు పెద్దవిగా ఉండి వేర్లు సరిగ్గా పదగవు.

దుంప జాతి కూరగాయలలో దుంపలలో చీలిక, దుంపసరిగ్గా పదగకపోవడం, బుడిపెలు చాలా పెద్దవిగా ఉంటాయి.

. వీటితో పాటు రక్షిత గృహాలలో ఒకే రకం కూరగాయ పంటలు పదే పదే వేయడం, నులిపురుగులను ఆశించిన మొక్కలను పెట్టుకోవడం అధిక ఉష్ణోగ్రత, అధిక తేమ శాతం, పరువులు పక్కువగా నాటడం వలన బయట పండిరచిన కూరగాలలో కంటే రక్షిత గృహాల్లో నులిపురుగులు 10 నుండి 30 రెట్లు పక్కువగా ఉంటాయి.

. ఈ విధంగా రక్షిత గృహాలలో నులిపురుగుల సాంద్రత 18 నెలలో దాదాపు 5-6 రెట్లు పక్కువయ్యే అవకాశం ఉంటుంది.

: ప్రస్తుతం తెలుగు రాష్ట్రలలో అవలంబిస్తున్ననూతన వ్యవసాయ విధానాలు.!

**నులిపురుగుల యాజమాన్యం**

1. సాగువిధానాలు : పంట మార్పిడి చేయడం, వేసవిలో లోతుగా దుక్కలు చేయడం, పరపంటలు వేయడం, సేంద్రియ పరువులను ఉపయోగించడం మరియు నులిపురుగులను తట్టుకొనే రకాలను సాగుచేయడం

2. కలుపు మొక్కలను కూడా నులిపురుగులను ఆశిస్తాయి కావున వాటిని లేకుండా చేసుకోవాలి.

3. బంతి పంటను వేయడం వలన నులిపురుగుల ఉధృతి తక్కువగా ఉంటుంది. బంతి పంట నులిపురుగులను చంపే విష పదార్థాన్ని వేర్ల ద్వారా విడుదల చేస్తుంది.

4. ఆవ పంటను కూడా వేయడం వలన మరియు దున్నడం వలన ఐసోటిక్లోనటిస్‌ని విడుదల చేయడం వలన నులిపురుగులు చనిపోతాయి.

5. వేప పిండి, వేపచెక్క వేయడం వలన కూడా నులిపురుగులు చనిపోతాయి.

6. జీవనియంత్రణ పద్ధతుల వాడకం : పర్‌ప్యూరియంసీలియం లేదా పెసిలోమైసిస్, పోటానియా, లాంటి శిలీంధ్రాల వాడకం వలన నులిపురుగుల గ్రుడ్లు మరియు తల్లి పురుగులు తగ్గుతాయి. ఆస్ఫర్జిల్లస్



న్జెజర్, ట్రైకోపెర్మా, ట్రైహార్జియానం లాంటి శిలీంధ్రాలతో కూడా నులిపురుగుల ఉధృతి తగ్గుతుంది.

ఒక టన్ను బాగా చిలికిన పశువుల పరువును 2-3 కిలోల సూడోమోనాస్ 2 కిలోల (ట్రైకోపెర్మా 2 కి. పెసిలోమైసిస్ (పరేషకీర్తిమో హిలీయం) కలిపి నీటిలో పెట్టుకోవాలి. 25%--30 తేమ ఉండేలాగా చూసుకొని ఒక గోనె పట్టాతో 15 రోజుల వరకు కప్పి ఉంచాలి. వారానికి ఒకసారి బాగా కలపాలి. ఈ మిశ్రమాన్ని ప్రధాన పొలంలో చల్లుకోవాలి.

. జీవనాశినులను పశువుల పరువుతో లేదా 250 గ్రా. వేప చెక్కను లేదా 500 గ్రా. వర్మికంపోస్టుకి కలిపి ఒక్కో మొక్కను నాటే సమయంలో మరియు నాటిన ఆరునెలల తర్వాత మళ్లీ వేసుకోవాలి.

. మట్టిని ప్లాస్టిక్ మల్చితో కప్పితే భూమిలో వేడి ఉత్పత్కె నులిపురుగలు చనిపోతాయి.

పై విధంగా వివిధ రకాల సమగ్ర సస్యరక్షణ చర్యలను చేపట్టి కూరగాయ పంటలను ఆశించు నులిపురుగులను నివారించుకోవచ్చు

# మేకలు, గొర్రెల ఫారం పెట్టుకునే వారికి సూచనలు.!



ప్రస్తుతం మన రాష్ట్రంలో మాంసానికి ఉన్న డిమాండ్ మరియు మాంసం ధరలను దృష్టిలో ఉంచుకొని జీవాల పెంపకం ప్రారంభించాలనుకునే వారు తమ వద్ద ఉన్న వనరులను గమనించి జీవాల్ని సాంద్ర పద్ధతిలో లేదా పాక్షిక సాంద్ర పద్ధతిలో పోషిస్తే లాభాలార్జించగలుగుతారు. అందుకుగాను క్రింది సూచనలు పాటించాలి.

జీవాల పెంపకం ప్రారంభించే వారు గొర్రెల్ని పెంచడమా లేదా మేకల్ని పెంచడమా అనేది ముందే నిర్ణయించుకోవాలి. శీతల పరిస్థితులున్న ప్రాంతాల్లో ఉన్ని ఉత్పత్తి చేసే జీవాల పెంపకం అనుకూలంగా ఉంటుంది. మార్కెట్టు కూడాబావుంటుంది. కాని మన రాష్ట్రంలోని వాతావరణ పరిస్థితుల దృష్ట్యా, మాంసంఉత్పత్తికి అనుకూలంగా ఉండే జీవాల పెంపకానికి ప్రాముఖ్యతనివ్వడ మంచిది. పెంపకానికి గొర్రెల్లో నెల్లూరు, దక్కని, బళ్ళారి జాతుల్ని, మేకల్లో స్థానికంగా లభించు మేకలు ఉస్మానాబాది, మహబూబ్నగరి, సిరోహి, జక్రానా, బ్లాక్బెంగాల్ జాతుల్ని ఎంపిక చేసుకోవాలి.

జీవాల్ని దృఢంగా, ఆరోగ్యంగా, పిల్లల్ని కనే శక్తి ఉండి పుష్కలమైన జాతి లక్షణాలున్న వాటిని, 2 సంవత్సరాలు వయస్సు ఉన్న వాటిని కొనాలి. చూడి కట్టిన జీవాల్ని కూడా ఎంపిక చేసుకోవచ్చు.

జీవాల్ని అక్టోబరు, నవంబరు లేదా ఫిబ్రవరి, మార్చి మాసాల్లో కొనుక్కోవడం మంచిది. మండుటెండల్లో, వర్షాలధికంగా ఉండే సమయంలో, అంటువ్యాధులు ప్రబలి ఉన్న సమయాల్లో కొనకూడదు. జీవాల్ని సంతలో కాకుండా మంద దగ్గరికి స్వయంగా వెళ్ళి ఎంపిక చేసుకుంటే మంచిది.జీవాల పెంపకం ప్రారంభించే ముందు కొన్ని ఫారాలను స్వయంగా సందర్శించి, పెంపకందార్ల అనుభవాల్ని తెలుసుకోవాలి.తక్కువ పెట్టుబడితో, మంద పెద్దది కాకుండా 100 గొర్రెలు/మేకలతో, చిన్న మందతో జీవాల పెంపకం ప్రారంభించడం మంచిది.పశుగ్రాసాల సాగుకు, పశుగ్రాసాన్నిచ్చే చెట్ల పెంపకానికి అనుకూలంగా ఉన్న స్థలం ఎంచుకోవాలి. జీవాలు త్రాగడానికి, పాకల్ని శుభ్రం చేయడానికి గ్రాసం పెంచుకోవడానికి నీళ్ళ సౌకర్యం ఉండేలా చూసుకోవాలి.

**మేకలలో ప్లేగు వ్యాధి ఎలా వస్తుంది.!**

జీవాల కొట్టాలను, పశుగ్రాసాలు సాగు చేయడం వీలు కాని వృథా భూమిలో ఎత్తైన ప్రదేశంలో నిర్మించాలి. పాకను తూర్పు పడమర దిశలో, తక్కువ ఖర్చుతో తాటాకులు వేసి నిర్మించుకోవాలి. ఒకవేళ పర్మనెంటు పాక వేయాలనుకుంటే, సిమెంట్ రేకులు లేదా పెంకులతో పాకలు నిర్మించుకోవాలి.పాకల్లో దాణా తొట్లు, నీటి తొట్లు, ఖనిజ లవణ ఇటుకలు సిద్ధంగా ఉంచుకోవాలి. పేడ కుప్ప వేయడానికి, పాకకు దూరంగా స్థలం కేటాయించాలి.100 గొర్రెలు / మేకలు పెంపకానికి నీటి సౌకర్యం ఉన్న 8 ఎకరాల భూమి అవసరం ఉంటుంది. 6 ఎకరాల భూమికి సంవత్సరం పొడవునా పశుగ్రాసాలు సాగు చేయడానికి నీటి సౌకర్యం ఉండాలి. ఒకటిన్నర ఎకరం స్థలం పశుగ్రాసాన్నిచ్చే చెట్ల సాగుకు (సిల్విపాశ్చర్) కు కేటాయించాలి. పాక కోసం జీవాలు తిరగడానికి చుట్టూ స్థలం కలిపి అర ఎకరం అవసరముంటుంది.

జీవాలు కొని తెచ్చే ముందే 6 మాసాలకు సరిపోవు పశుగ్రాసాన్ని, 2 వారాలకు సరిపోవు దాణాను నిలువ ఉంచాలి. ముందుగానే పశుగ్రాసాల సాగు ప్రారంభించాలి. చాఫ్కట్టర్ను కొని పెట్టుకోవాలి.లారీ సైజును బట్టి 60-100 జీవాల్ని ఎలాంటి గాయాలు తగలకుండా, జాగ్రత్తగా రవాణా చేసి తీసుకు రావాలి. ప్రయాణ సమయం తక్కువగా ఉండాలి. ఎండలేని సమయాల్లో రవాణా చేసుకోవాలి. దారిలో జీవాలకు మేత, నీరు ఎ ఇవ్వాలి. కొత్త జీవాలు పాకల్లో అలవాటు కావడానికి, వాటిని రోజూ 3-4 గంటలు బయట తిప్పుతూ క్రమక్రమంగా పాకల్లో ఉంచి నీరు, గడ్డి, దాణా అందిస్తూ అలవాటు చేయాలి. జీవాలన్నింటికి తప్పనిసరిగా బీమా చేయించాలి.జీవాల కొట్టాలను నివాస ప్రాంతాలకు, శబ్ద కాలుష్యానికి దూరంగా ఉండేటట్టు ఎంచుకోవాలి.

జీవాలను బంజరు భూములలో, అటవీ ప్రాంతాలలో, కొండ ప్రాంతాలలో మేపుకు పంపడం ద్వారా మేత ఖర్చును గణనీయంగా తగ్గించుకోవచ్చు. అదే విధంగా స్థానికంగా లభించు వ్యవసాయ ఉప ఉత్పత్తులను (ఉదాఎఎ వేరుశనగ చెత్త, గింజ తీసిన పొద్దు తిరుగుడు తలలు, శెనగ తీగలు) దాణా తయారీలో ఉపయోగించడం ద్వారా మేత ఖర్చును తగ్గించుకోవచ్చు.పండ్ల తోటలు ఉన్నవారు, జీవాల పెంపకం చేపట్టినట్లయితే అదనపు ఆదాయం పొందవచ్చు.జీవాల వివరాలు వ్రాసి ఉంచడానికి రిజిస్టర్లు సిద్ధంగా ఉంచుకోవాలి.

# టొమాటో ఆధారిత ఉత్పత్తుల తయారీ ఎలా చేస్తారు.!

కూరగాయల్లో టొమాటో ప్రధాన మైనది. ఇది ఉపయోగించని వంట కాలు వచ్చు. టొమాటోలు ఎరుపు రంగును, పులుపు రుచిని కలిగి వంటకాలకు మంచిరంగును ఇస్తాయి. లైకోపిన్ అనే రసాయనిక పదార్థం వల్ల టొమాటోలు ఎరుపు రంగులో ఉంటాయి.టొమాటోను కూరగాయగానే కాకుండా సూప్, జ్యూస్, కెచప్, సౌందర్య సాధనాల్లో విరివిగా వాడుతున్నారు. టొమా 'సి' విటమిన్తో పాటు లైకోపిన్, బీటాకెరోటిన్ ఉండటం వల్ల రోగనిరోధక శక్తిని పెంపొందిస్తాయి.సాధారణంగా మార్కెట్లో కొన్ని మాసాల్లో టొమాటో పండ్లు విరి విగా, చౌకగా లభిస్తాయి. ఈ సమయంలో పంట దిగుబడి విపరీతంగా పెరిగి రైతులకు కోతకూలీ, రవాణా ఖర్చులు కూడా గిట్టుబాటు గాక నష్టా లకు గురువుతున్నారు. కోయకుండా పొలాల్లోనే వదిలేయడం, పశు వులకు మేపడం, రోడ్ల పక్కన పారబోయడం చేస్తుంటారు. ఇలాంటి సందర్భాల్లో టొమాటో పండ్లనుంచి వివిధ రకాల నిల్వ పదార్థాలను తయారు చేసు కుంటే ఆర్థికంగా వెసులుబాటు లభిస్తుంది. దీన్ని చిన్న కుటీర పరిశ్రమగా కూడా చేపట్టవచ్చు.



టొమాటో గుజ్జు: బాగా రంగువచ్చిన టొమాటో పండ్లను పుచ్చులేకుండా ఏరి, శుభ్రంగా కడిగి, ముక్కలు చేయాలి. మెత్తగా ఉడికించి గుజ్జును వడగట్టుకోవాలి. ఒక కిలో గుజ్జుకు 5గ్రా. చక్కెర, 5 గ్రా. ఉప్పు, 5 మి.లీ. వెనిగర్ను కలిపి ఉడకనివ్వాలి. ఉడుకుతున్నప్పుడు పొంగును తీసి అడుగంటకుండా గరిటెతో కలియబెడుతూ వీలైనంత వరకు గుజ్జులా అయ్యేవరకు చిక్కబరచాలి. ఇలా మూడింట ఒకవంతు వరకు అనగా ఉన్న పదార్థంలో మూడోవంతుకు తగ్గేదాకా చిక్కబడేలా చేసి కిలో గుజ్జు/ప్యూరీకి 300 మి.గ్రా. సోడియం బెంజోయేట్ అనే నిల్వకు ఉపయోగపడే రసాయ నాన్ని కలపాలి. గుజ్జు/ప్యూరీని సీసాల్లో నింపి, మూతలు గట్టిగా బిగించి, చల్లని ప్రదేశంలో భద్రపరచుకోవాలి.



టొమాటో జామ్: బాగా రంగువచ్చిన టొమాటో పండ్లను పుచ్చులేకుండా ఏరి, శు భ్రంగా కడిగి, ముక్కలు చేయాలి. మెత్తగా ఉడి కించి గుజ్జును వడగట్టుకోవాలి. ఒక కిలో గుజ్జుకు 250 గ్రా. చక్కెర, 50 గ్రా. లిక్విడ్ గ్లూకోజ్ను కలిపి ఉడక నివ్వాలి. ఉడుకుతున్నప్పుడు పొంగును తీసి అడుగంటకుండా గరి టెతో కలియబెడుతూ వీలైనంత వ రకూ గుజ్జులా అయ్యేవరకు చిక్క రచాలి. వరకు ఇలా మూడింట ఒకవంతు అనగా ఉన్న పదార్థంలో మూడోవంతుకు తగ్గేదాకా చిక్కబ డేలా చేసి కిలోగుజ్జుకు 295 మి. గ్రా. సోడియం బెంజోయేట్ అనే నిల్వ రసాయనాన్ని కలిపి చల్లా ర్చాలి. బాగా శుభ్రంగా కడిగిన జాడీల్లో నింపి మూతలు గట్టిగా బిగించి భద్రపరచుకోవాలి. ఇలాతయారుచేసిన జామ్ కొద్దినెలల వరకు చెడిపోకుండా ఉంటుంది.

**టమాటో ఉడకబెట్టి తినడం వల్ల కలిగే లాభాలు.!**

**టొమాటో కెచప్ :** కెచప్ తయారీలో కిలో టొమాటో గుజ్జుకు 50గ్రా. చక్కెర, 50మి. లీ. వెనిగర్, 15గ్రా. ఉప్పు, 15గ్రా తరిగిన ఉల్లిపాయలు, 10గ్రా. వెల్లుల్లి, 20గ్రా. మిర్చిపొడి, 5గ్రా. మిరియాలు, 10గ్రా. జీలకర్ర, 5 గ్రా. యాలకులు, 5గ్రా. దాల్చిన చెక్క, 10 జాపత్రి ఆకులతో పాటు కిలో కెచప్కు 295 మి.గ్రా. సోడియం బెంజోయేట్ కావాలి.

తయారీ: బాగా రంగువచ్చిన టొమాటో పండ్లను పుచ్చులేకుండా ఏరి, శుభ్రంగా కడిగి, ముక్కలు చేయాలి. మెత్తగా ఉడికించి గుజ్జును వడగట్టాలి. చక్కె రలో మూడోవంతు భాగాన్ని గుజ్జుకు కలిపి మిగిలినది పక్కన ఉంచుకో వాలి. ఉల్లిపాయలు, వెల్లుల్లి, మసాలాలను కలిపి దంచుకొని తెల్లటి బట్టలో మూటగట్టాలి. మసాలా మూటను గుజ్జులో మునిగేలా ఉంచి గరిటెతో కలుపుతూ ఉడికించాలి.

టొమాటో గుజ్జు మూడోవంతుకు మరిగిన తర్వాత మసాలా మూటను తీసేసి రసాన్ని గుజ్జులో బాగా పిండాలి. మిగిలి చక్కెర, ఉప్పును గుజ్జుకు కలిపి కొన్ని నిమిషాల పాటు ఉడికించాలి. చివ రిగా వెనిగర్ను కలిపి కొన్ని నిమిషాల పాటు ఉడికించి దించేయాలి. చల్లా రిన తర్వాత సోడియం బెంజోయేట్ కలిపి సీసాల్లో నిల్వ ఉంచుకోవాలి.

# గిరిరాజ కోళ్లు పెంచుదాం..!



గ్రామాల్లో పెంచుకునే పెరటి కోళ్లు ఫాంల్లో పెంచే ఫారం, బ్రాయిలర్ కోళ్లతో పోలిస్తే గిరిరాజ కోళ్లు అధిక లాభాలు తెచ్చిపెడుతున్నాయి. సాధారణంగా కోడి 2 నుంచి 3 కిలోలు మాత్రమే ఉంటుంది. కానీ గిరిరాజ కోడి మాత్రం తక్కువ సమయంలోనే 7 నుంచి 8కిలోల బరువు పెరుగుతాయి. బ్రాయిలర్ కోళ్లతో పోలిస్తే వీటికి డిమాండ్ ఎక్కువే. ప్రస్తుతం పెంచుతున్న బ్రాయిలర్ ఫామ్స్ కంటే ఇవే ఎక్కువ లాభాలు తెచ్చి పెడతాయి. కానీ వీటివైపు రైతులు దృష్టి పెట్టడం లేదు. కేవలం కోళ్లతో మాత్రమే కాదు, గుడ్లతో కూడా లాభాలే. వీటి మాంసానికి, గుడ్లకు ధర ఎక్కువే. అయినా జనాలు వీటినే ఇష్టపడతారు. వీటికి ప్రత్యేకంగా ఫామ్ ఏర్పాటు చేయనవసరం లేదు. నాటు కోళ్లు తిరిగుతూ పెరుగుతున్నట్లుగానే ఇవి కూడా బయటే ఆహారం సేకరించుకుంటాయి.

కోడి ఎదిగిన 5 నుంచి 6 నెలల వరకు గుడ్లు పెడతాయి. ఒక్కసారి ఇవి గుడ్లు పెట్టడం మొదలు పెడితే 100 నుంచి 150 గుడ్లు పెడతాయి. బ్రాయిలర్ కోళ్లకు కేవలం కేజీకి రూ.200 నుంచి రూ.250 వరకు ఉంటుంది. నాటు కోళ్లకు కేజీకి రూ.400 నుంచి 600 వరకు ఉంటుంది. గిరిరాజ కోళ్లకు మాత్రం వీటన్నింటికంటే ధర ఎక్కువ. గిరిరాజ జాతి పెట్ట కోడి 40 వారాల్లో 3 నుంచి 4 కేజీలు, పుంజు 4 నుండి 5కేజీలు పెరుగుతుందని రైతులు అంటున్నారు.వీటికి కేజీకి రూ.800 వరకు ఉంటుంది. వీటి గుడ్డు ఒక్కోటి గ్రా.55 బరువు ఉంటుంది. ఒక్కో గుడ్డు ధర రూ.10 ఉంటుంది. కాబట్టి రైతులు వీటి పెంచితే మంచి లాభాలు పొందొచ్చు.గిరిరాజ జాతి పెట్ట కంటే పుంజు ఎక్కువ బరువు ఉంటుంది. కాబట్టి ధర కూడా ఎక్కువే.



# టమాట సాగుకు అనువైన రకాలు

సంవత్సరం పొడువునా అన్ని ఋతువుల్లోనూ సాగుచేయవచ్చు. అధిక ఉష్ణోగ్రత, ఎక్కువ వర్షపాతం మరియు వడగాల్పుల వల్ల మొక్కల పెరుగుదల తక్కువగా ఉంటుంది. అంతేకాకుండా అధిక ఉష్ణోగ్రతను తట్టుకునే రకాలు అందుబాటులో లేకపోవటం, చీడపీడల ఉధృతి కూడా అధికంగా ఉండటం వలన రైతులకు ఆశించిన స్థాయిలో దిగుబడులు రాకపోవటమే కాకుండా పెట్టుబడి వ్యయం అధికమవుతుంది. కావున రైతులు విత్తన ఎంపికలో తగిన జాగ్రత్తలు తీసుకొని సాగుకు అనువైన రకాలు ఎంచుకోవడం వలన మంచి రాబడి మరియు అధిక దిగుబడులను పొందవచ్చును.

**సాగుకు అనువైన రకాలు:**

పూసా రూబీ: ఈ రకం నాటిన 60-65 రోజులకే కోతకు వస్తుంది. పండ్ల పరిమాణం మధ్యస్థంగా వుండి లోతైన గాళ్ళు కలిగివుంటాయి. దీని మొత్తం పంటకాలం 130-135 రోజులు. మరియు ఇది ఎకరాకు 12 టన్నుల దిగుబడిని ఇస్తుంది.

పూసా ఎర్లీడ్వార్ఫ్: దీని పంట కాలం 120-130 రోజుల్లో పూర్తవుతుంది. మరియు నాటిన 60 రోజుల లోపే కాపునిస్తుంది. పండ్ల పరిమాణం పూసారూబీ కన్న పెద్దగా వుండి తేలికపాటి ఎరుపు రంగు కల్గి ఉంటుంది. వర్షాకాలం మరియు వేసవిలో ముందుగా నాటుకొనేందుకు అనుకూలం. దిగుబడి ఎకరాకు 12 టన్నులు వరకు వస్తుంది.

పి.కె.యం.-1 : ఈ రకం అన్ని కాలాలలో సాగుచేయడానికి అనుకూలంగా ఉంటుంది. మొక్కలు చిన్నవిగా ఉండుట వలన ఎకరానికి ఎక్కువ మొక్కలు నాటవచ్చును. దీని కాలపరిమితి 130-135 రోజులు. ఇది ఎకరాకు 10-12 టన్నుల దిగుబడిని ఇస్తుంది.

మారుతమ్: పండ్లు గుండ్రంగా, మధ్యస్థంగా వుంటాయి. ఇది వేసవి కాలానికి అనుకూలమైన రకం. పంటకాలం 135-140 రోజులు. ఎకరానికి 12-14 టన్నుల దిగుబడినిస్తుంది.

అర్క వికాస్: ఈ రకం వేసవి పంటకు అనుకూలం. పండ్ల పరిమాణం పెద్దగా, గుండ్రంగా చదునుగా ఉంటుంది. ఇది తాజా కాయకూరగా వాడుటకు అనుకూలమైనది. దీని పంటకాలం 105-110 రోజుల వరకు ఉంటుంది. మరియు ఎకరానికి 14.5-16 టన్నుల దిగుబడిని ఇస్తుంది.

అర్క సౌరభ్ : పండ్ల పరిమాణం పెద్దగా, గుండ్రంగా ఉంటుంది. ప్రాసెసింగ్ కు మరియు కాయగూరగా అనుకూలం. దీని పంటకాలం 105-110 రోజులు. ఎకరానికి 14 టన్నుల దిగుబడిని ఇస్తుంది.

పూసా హైబ్రిడ్ 4 బీ ఈ రకం నులిపురుగులను తట్టుకునే శక్తి కలిగి ఎకరాకు 10 నుండి 14 టన్నుల దిగుబడినిస్తుంది.

పూసా సదా బహార్ బీ ఈ రకం 8 డిగ్రీల సెల్సియస్ నుండి 30 డిగ్రీల సెల్సియస్ వరకు ఉన్న వాతావరణంలో పెరగటానికి అనుకూలంగా ఉంటుంది. ఎకరానికి 10 నుండి 14 టన్నుల వరకు దిగుబడినిస్తుంది.

అర్క మేఘాలి: ఇది వర్షాధార పంటగా వేయటానికి అనుకూలమైన రకం. మొత్తం పంటకాలం 130 రోజుల్లో పూర్తవుతుంది. ఎకరానికి 7-8 టన్నుల దిగుబడిని ఇస్తుంది.

అర్క అలోక్: ఈ రకం వడలు తెగులును తట్టుకునే శక్తి కలిగి వుంటుంది. తాజా కూరగాయగా అనుకూలం. ఎకరానికి 18 టన్నుల దిగుబడిని ఇస్తుంది.

అర్క రక్షక్: ఇది ఆకుముడత వైరస్, ఆకుమాడు తెగులు, మరియు వడల తెగులును తట్టుకునే శక్తి కలిగిన ఉత్తమమైన రకం. పండ్లు లోతైన ఎరుపు రంగు కలిగి మధ్యస్థంగా వుంటాయి. పంటకాలం 140 రోజుల వరకు ఉంటుంది. ఎకరానికి 30 టన్నుల వరకు దిగుబడిని ఇస్తుంది.

వేసవి పంటకు అనుకూలమైన రకాలు : మారుతమ్, పికెయమ్-1, అర్క వికాస్, అర్క సౌరభ్.



సంకర జాతి రకాలు : అర్క రక్షక్, అర్క సామ్రాట్, అర్క వర్ధన్, అర్క విశాల్, అర్క అభేద్, రూపాలి, రష్మి, నవీన్, మీనాక్షి, అవినాష్-2, బిఎస్ఎస్-20, అన్నపూర్ణ, యుఎస్-618, సిరి, లక్ష్మి, యు.ఎస్.-440, అభిలాష్, శుభం, ప్రభవ్. ప్రాసెసింగ్ కి అనుకూలమైన రకాలు: అర్క రక్షక్, అర్క రోషిణి, అర్క రేష్మి, అభినవ్.

తీగరకాలబీ అర్క సౌరబ్, ఆర్క వికాస్, పూసా రూబీ, పూసా ఉపహల్, పంత్ మహల్, పూసా దివ్య ఇవి తీగరకాలు.

పొదరకాలు బీ పూసా ఎర్లీ డ్వార్ఫ్, పూసా గ్రారావ్, పూసా సాదబాహర్, రత్న రూపాలు, అవినాష్ 2, కో3, హిస్సార్ లలిమ, రజని, రోమా మొదలైనవి పొద రకాలు.

# విదేశీ కూరగాయల సాగుతో కోటీశ్వరులు అయ్యే అవకాశం.!



పస్తుతం దేశీయంగా పండించే కూరగాయలను మనం వాడుతూ ఉంటాం అయితే ఇప్పుడు చెప్పుకునే కూరగాయలు మాత్రం విదేశీ పంటలుగా చెప్పవచ్చు. వీటి ప్రత్యేకత పరిశీలిస్తే వీటికి దిగుబడి రేటు చాలా ఎక్కువగా ఉంటుంది. కిలో సుమారు 1200 నుంచి 1500 రూపాయలు వరకు మార్కెట్ ఉంటున్నట్టు తెలుస్తుంది. ఇటువంటి పరిస్థితుల్లో చిన్న సన్నకారు రైతులు రెండు మూడు ఎకరాల్లో సాగు చేస్తే అనతి కాలంలోనే లక్షాధికారులు అయ్యే అవకాశాలు ఉంటాయి. భారతదేశంలోని రైతులు ఇప్పుడు ఉద్యానశాఖ పంటలపై ఎక్కువ ఆసక్తి చూపుతున్నారు. దీంతో రైతుల ఆదాయం పెరిగింది. రైతులు అత్యధికంగా కూరగాయలు సాగు చేస్తున్నారు. దీంతో దేశంలో చాలా మంది రైతులు కూరగాయలు అమ్ముకుని కోటీశ్వరులుగా మారారు. ఇటీవలి కాలంలో ద్రవ్యోల్బణం పెరగడంతో మహారాష్ట్ర, ఆంధ్రప్రదేశ్ , కర్ణాటక రాష్ట్రాల్లో చాలా మంది రైతులు టమోటాలు అమ్మి కోట్లాది రూపాయలు ఆర్జించారు.

**ఆస్పరాగస్ సాగు**

విదేశీ పంటల్లో దీనిని కూరగాయలుగా వినియోగించుకుంటూ ఉంటారు. బహిరంగ మార్కెట్లో వీటి ధర కిలో 1500 వరకు ఉంటుంది. సాధారణ మధ్యతరగతి వారు కాకుండా ధనవంతులు మాత్రమే వీటిని తినే అవకాశం ఉంది. వీటి ద్వారా మనిషి ఆరోగ్యం పెరుగుతుందని అనేక వ్యాధుల నుంచి ఉపశమనం కలుగుతుందని వైద్యులు చెబుతున్నారు. బోకు టీ కూడా విదేశీ కూరగాయ దీరు సాగు భారతలో ప్రారంభమైంది ఒక బుక్ 120 రూపాయల నుంచి ఉంటుంది దీనిని పది ఎకరాల్లో వ్యవసాయంగా ఎంచుకుంటే రెండు మూడేళ్ల కోటీశ్వరులు అయ్యే అవకాశాలు పుష్కలంగా ఉన్నాయి

టమాటాలో ఓరకమైన పంటగా గుర్తింపు ఉంది. దీని సైజు మాత్రం టమాటా అంత ఉండదు. కానీ కొద్ది చిన్నగా ఉంటుందని వైద్యులు సూచిస్తున్నారు. వీటిధర సాధారణ టమాటాలతో పోలిస్తే చాలా ఎక్కువగా ఉంటుంది. 400 నుంచి 500 రూపాయలు ధర ఉంటుందని మార్కెట్ వర్గాలు పేర్కొంటున్నాయి. దీనిని సాగు చేస్తే రైతు రాజుగా మారిపోతాడు అనడంలో సందేహం లేదు. దీని సాగులో మాత్రం మెలకువలతో పాటు జాగ్రత్తలు కూడా తీసుకోవాల్సి ఉంది. వీటిని వ్యవసాయంగా ఎంచుకునేటప్పుడు పలువురు నిపుణుల సహాయ సహకారాలు సూచనలు తీసుకోవడం చాలా ఉత్తమం. పంట దిగుబడిని బట్టి అంత ఆదాయం వస్తుందని సందేహం లేదు.

# కంజు పిట్టల పెంపకంలో ఆదాయం.!



కంజు పిట్టలనే పరిఘ పక్షులు అని అంటారు. అవి చూడటానికి చిన్నవిగా, మన పిచ్చుకల మాదిరిగా, కొంచెం పెద్దగా ఉండి కరెంటు తీగల మీద అలా తారస పడుతూ ఉంటాయి. అవి అడవి జాతికి చెందినవి. పెద్దులో పెంచుకోవడానికి జపనీస్ క్వయిల్ అనువైన రకం. ఈజపనీస్ క్వయిల్ ను మాంసం గుడ్లు ఉత్పాదన కోసం పెంచుకోవచ్చు. మిగతా కోళ్ల రకాలతో పోలిస్తే కంజు పిట్టలకు వ్యాధి నిరోధకత చాలా ఎక్కువ. ఎటువంటి టీకాలు అవసరం లేదు.ఈపిట్టలు 5 వారాల వయస్సుకే మాంసం కోసం అమ్ముకోవచ్చు. మరల ఆరో వారం నుంచి గుడ్డు పెట్టడం మొదలు పెడుతాయి. ఐదు వారాల వయస్సులో ఇవి 100-200 గ్రా వరకు బరువు తూగుతాయి. వీటి మాంసంలో మాంసకృత్తులు మిగతా కోళ్ల మాంసం కంటే అధిక మోతాదులో లభిస్తాయి. దేశంలోని మొత్తం కోళ్ల సంఖ్యలో 1.8 శాతం కంజు పిట్టలున్నాయి. మారిన ఆహారపు అలవాట్లు పెరిగిన తలసరి ఆదాయం కలిగిన అవగాహన వల్ల నేడు రైతులు ప్రత్యామ్నాయ కోళ్ల పట్ల మక్కువ చూపిస్తున్నారు. అటువంటివాటిలో కంజు పిట్టల పెంపకం ఒకటి. కంజు పిట్టల ఉదర భాగం బూడిద రంగు కలిగి శరీరం మొత్తం ముదురు నుంచి లేత గోధుమ రంగులో ఉంటుంది. బయట మార్కెట్లో పిల్లలు లభ్యం అవుతాయి. పిల్లలు ఏడు తొమ్మిది గ్రాముల బరువు ఉండి సున్నితంగా ఉంటాయి. వీటికి మొదటి వారంలో 95, 99 ఫారన్ హిట్ వరకు వేడిని అందించాలి. మొదటి వారంలో తీసుకునే జాగ్రత్తలు దాదాపు ఫారన్ హిట్ కోడి పిల్లల బ్రూడింగ్ మాదిరిగానే చేసుకోవాలి కాకపోతే కంజు పిట్టలు చిన్నపాటి శరీరం వలన వాటికి మామూలు ఇతర కోడి పిల్లల కంటే అధిక ఉష్ణోగ్రతను అందించాలి.ఒక బ్రీడర్ 100- 150 అంగుళాలు వెడల్పుగా ఉంటే దానిలో 250- 300 వరకు పిల్లలను ఉండవచ్చు. మొదటివారం తర్వాత నుంచి ఉష్ణోగ్రతను ఐదు ఫారెన్ హిట్ చొప్పున తగ్గిస్తూ అది 70- 75 ఫారం హిట్ వచ్చేవరకు బ్రీడింగ్ చేయాలి. దాదాపు మూడు వారాల వయసు వచ్చేసరికి ఈకలు బాగా పెరిగిన తరువాత మగ ఆడ కంజులను వేరు చేయవచ్చు. సాధారణంగా ఆడపక్షులు ఉదర భాగంలో ఉండే ఈకల పైన నల్లటి మచ్చలు ఉండి మగవాటి కంటే అధిక బరువు తూగుతాయి. మగ పక్షులు ఉదర భాగం గోధుమ వర్ణంలో ఉంటుందికంజు పిట్టలు ఆరో వారం నుంచి గుడ్లు పెట్టడం మొదలుపెడతాయి. అవి 13 -14 వారాలు వచ్చేసరికి గుడ్లు ఉత్పత్తి 90-95 శాతానికి చేరుతోంది. ఏడాదికి దాదాపు 250 270 గుడ్లను ఉత్పత్తి చేస్తాయి. గుడ్లు 10 12 గ్రాముల బరువు ఉండి, పెంకు కొంచెం నల్లని మచ్చలతో ఉంటుంది. పోషణ పరంగా కోడిగుడ్డు కంటే రెండు శాతం అధిక మాంసకృతులు ఇందులో లభ్యమవుతాయి.

కంజు పిట్టలకు, మిగతా కోళ్ల కంటే కొంచెం అధిక మోతాదులో మాంసకృతుల అవసరం. బయట మార్కెట్లో ప్రత్యేకంగా కంజు పిట్టలు దాణా లభిస్తే దొరికిన దాణాకి కొద్ది మోతాదుల అవసరం మేరకు సోయా చెక్కని కలిపి వాడుకోవాలి. సాధారణంగా కంజులు మొదట అయిదు వారాల వయసు వరకు 500-600 గ్రాముల వరకు దాణా తింటాయి. గుడ్లు పెట్టే దశలో దాదాపు రోజుకు సగటు 25 గ్రాములు దాణా అవసరం.

# పంటల నేల సారాన్ని పెంచుతున్న బయోచార్.!

ప్రస్తుతం నూతన సాంకేతిక పరిజ్ఞానంలో భాగంగా అనేక రకాల కలుపు మందులు, సస్యరక్షణ మందులు విచక్షణ రహితంగా చల్లడం వల్ల పర్యావరణం కలుషితం అవుతోంది. ఈవిషపూరిత రసాయనాలు మట్టిలో కలిసిపోయి నేల నిస్సారం అవుతుంది. రసాయన మందులు పంటలపై చల్లినప్పుడు కొంతవరకే పురుగులు, తెగుళ్లు, కలుపు నివారణకు ఉపయోగపడి, మిగిలినవి నేలలో గాలిలో నీటిలో కలిసి మానవాళి ఆరోగ్యం పై ప్రభావం చూపుతున్నాయి.ఈనేపథ్యంలో ప్రకృతి వ్యవసాయం లేదా సేంద్రియ మార్గంపై మనం దృష్టి పెట్టాల్సిన అవసరం ఎంతైనా ఉంది. సేంద్రియ పద్ధతులు పాటించి వ్యవసాయం చేసినట్లయితే నేలను మట్టిని సుసంపన్నం చేసుకొని వాటిని సంరక్షించి భావితరాలకు అందించవచ్చు. ప్రకృతి వ్యవసాయం అంటే జీవామృతం ఘనజీవామృతం పంచగావ్య వంటి మాత్రమే కాదు. ప్రకృతి నుంచి లభించే వ్యవసాయ వ్యర్థాలను సేంద్రియ పద్ధతుల్లో పోషకాలు అందిచేలా మార్చుకోవచ్చు, నేలలో ఉండే సూక్ష్మ స్థూల పోషకాలను మొక్కకు సరఫరా చేయడంలో నేలకు అవసరమైన మేలు చేసే సూక్ష్మజీవుల పెంపుదలలో వేస్ట్ టు వెల్త్ లో భాగంగా మనం బయోచార్ ను ఉపయోగించి నేలను సంరక్షించుకోవచ్చు.

బయోచార్ అనేది అనేక వ్యవసాయ ప్రక్రియలో ఉపయోగించే బొగ్గు వంటి పదార్థం. దీనిని వ్యవసాయ వ్యర్థాల నుంచి బొగ్గును తయారు చేసుకొని తిరిగి మళ్లీ పొలంలో వెదజల్లే కోవాలి. తక్కువ ఖర్చుతో భూసారని పెంచుకోవడానికి ఇది ఒక మార్గం. బయోచార్ ను పంట భూములకు అందించడం వల్ల ఎక్కువ పోషకాలను మట్టిలోనే ఉంచి భూగర్భ జలాల కాలుష్యాన్ని తగ్గిస్తుంది. అధిక కార్బన్ కలిగిన ఘనవ్యర్థాలను ఉపయోగించి తయారు చేసుకున్న బయోచార్ ఉత్తమ బల్కింగ్ ఏజెంట్ గా ఉపయోగపడుతోంది ఇది పశువుల ఎరువు లో ఉండే నైట్రస్ ఆక్సైడ్ ఉద్గారాలను తగ్గించడంలో సహాయపడుతుంది. బయోచార్ ను వాణిజ్యపరంగా ఆధునిక పద్ధతుల ద్వారా తయారు చేస్తున్నారు. బయోచార్ ను నీడ కలిగిన ప్రదేశంలో మాత్రమే నిల్వ చేసుకోవాలి. పొలంలో తేమ ఉన్నప్పుడు మాత్రమే పంటకు అందించాలి. బయోచారును మన దేశంలో కొన్ని ప్రైవేటు కంపెనీలు తయారు చేస్తున్నాయి.

బయోచార్ తో పాటు కొన్ని రకాల ఉత్పత్తులు అయినా వర్మి కంపోస్ట్ బయోచార్ ఎరువులు వంటివి తయారు చేస్తున్నారు. వీటి ధర ఎక్కువగా ఉండటం వల్ల పంటల ఉత్పత్తి ఖర్చు కూడా పెరుగుతుంది. అందువల్ల రైతులు తమ పొలంలోనే వ్యర్థాలను బయోచార్ ను తయారు చేసుకోవాలి. దీనిని ఒక కిలో నుండి రెండు కిలోల వరకు పండ్ల మొక్కలకు అందించవచ్చు. రెండు నుంచి నాలుగు టన్నుల బయోచార్ ఎరువుగా ఒక ఎకరాకు అందించవచ్చు.



నేలలు:- ఈ పంటను ఎర్రనేలలు, నీరు ఇంకే మరియు నీరు పోయే వసతి గల నల్లరేగడి నేలల్లో సాగు చేసుకోవచ్చు . చౌడు నేలలు ఈ పంట సాగుకు అనుకూలం కావు .

విత్తన మోతాదు:- ఎకరానికి 1-1.5 కిలోలు , విత్తేటప్పుడు విత్తనం మరియు సన్నని ఇసుక 1:3 నిష్పత్తిలో కలిపి విత్తుకోవాలి

విత్తే పద్ధతి:- ఈ పంటను నేరుగా వెదజల్లె పద్ధతిలో విత్తుకోవచ్చు లేదా నారుమడి తయారు చేసుకొని 21 -25 రోజుల మొక్కలను నాటవచ్చు. వరుసల మధ్య 45 సె.మీ ,మొక్కల మధ్య 20 సె.మీ దూరం పాటించాలి .

ఎరువులు:- ఎకరానికి 50 కిలోల నత్రజని , 20 కిలోల భాస్వరం మరియు 20 కిలోల పొటాషియం ఇచ్చే ఎరువులను వెయ్యాలి. నత్రజని ఎరువు సగం మోతాదు విత్తేటప్పుడు ,మిగతా సగం 35 - 40 రోజుల దశలో వెయ్యాలి.

నీటి యాజమాన్యం:- క్వినోవా సాగుకు 350 -400 మి.మీ నీరు అవసరం అవుతుంది. కావున పంటకాలంలో నేలను బట్టి 4 % 5 తడులు ఇవ్వాలి. పూత దశలో గింజ కట్టే దశలో నీటి ఎద్దడికి గురికాకుండా చూసుకోవాలి.

సస్య రక్షణ :- ఆకు తొలిచే పురుగు మరియు పూత దశలో రెల్ల రాల్చే పురుగు ఆశిస్తే మోనో క్రోటోఫాస్ 2.0 మీ.లీ ఒక లీటరు నీటికి కలిపి పిచికారి చెయ్యాలి. రసం పీల్చు పురుగులు ఆకులపైన, కాడల పైన ఉధృతి ఎక్కువైతే,డైమిదోమేట్ 2.0 మి.లీ లీటరు నీటికి కలిపి పిచికారి చెయ్యాలి.

పంట కోత %డ% నూర్పిడి:- ప్రాంతాన్ని బట్టి క్వినోవా రకాలు 80 - 120 రోజుల్లో కోతకు వస్తాయి. కోత సమయానికి మొక్కలు ఆకులు ఎండి పొలంలోనే రాలిపోతాయి.ఆ తర్వాత పంటను కోసి నూర్పిడి చేసుకొని గింజలు వేరు చేసుకోవాలి. విత్తనాల పై పొరను తొలగించుకోవడానికి ప్రత్యేక యంత్రాలు అందుబాటులో ఉన్నాయి. ఎకరానికి సుమారుగా 6 - 8 క్వింటాళ్ళ దిగుబడి నమోదు కాబడినది. మార్కెటింగ్ కొరకు వ్యాపారులను సంప్రదించి ఒప్పందం ఉన్నచో ఈ పంటసాగు లాభదాయకం.

# క్వినోవా సాగులో మెళకువలు



క్వినోవా ఒక మంచి పోషక విలువలు కలిగిన ఆహార పంట . ప్రస్తుతం పాశ్చత్య దేశాలలో క్వినోవాకు ఒక ముఖ్య ఆహారంగా మంచి గిరాకి ఉన్న పంట. ఈ పంటలో 14 -18 % మాంసకృత్తులు, లైసిన్ మరియు మిధియోనైన్ అనబడే అరుదైన అమైనో ఆమ్లాలు ,విటమిన్లు బి %డ% ఇ, సూక్ష్మపోషకాలైన ఇనుము , కాల్షియం,మెగ్నీషియం మరియు పీచు పదార్థం కలవు. క్వినోవా వెడల్పాటి ఆకులు గల ఏక వార్షిక ఆహార పంట. ఈ పంట సుమారు 1 %--% 1.5 మీ.ఎత్తు పెరుగుతుంది.

క్వినోవాను ప్రధానంగా విత్తనం కొరకు సాగుచేస్తారు. వీటి విత్తనాల్లో మంచి పోషక విలువలు ఉన్నప్పటికి ,విత్తన పై పొరలో "సాపోనిన్లు " ఉండటం వలన చేదు రుచి వస్తుంది. కావున విత్తనపై పొరను తప్పనిసరిగా తొలగించాలి.

క్వినోవా విత్తనాలకు ఇప్పుడు ఇప్పుడే మనదేశంలో కూడా డిమాండ్ ఉంది. కావున ఈ పంటసాగులో కొన్ని మెళకువలు పాటించవలసిన అవసరం వుంది.

విత్తన సమయం:- సాధారణంగా క్వినోవా పంట పూత దశలో చల్లటి వాతావరణం ఉండాలి. కావున ఈ పంటను యాసంగిలో నీటి వసతి క్రింద అక్టోబరు మొదటి పక్షం నుండి నవంబర్ మొదటి పక్షం వరకు విత్తుకోవాలి. పంట పూత మఆరియు విత్తనం ఏర్పడే సమయంలో వర్షాలకు గురైతే దిగుబడి మరియు నాణ్యత గణనీయంగా తగ్గుతుంది.

నేలలు:- ఈ పంటను ఎర్రనేలలు, నీరు ఇంకే మరియు నీరు పోయే వసతి గల నల్లరేగడి నేలల్లో సాగు చేసుకోవచ్చు . చౌడు నేలలు ఈ పంట సాగుకు అనుకూలం కావు .

విత్తన మోతాదు:- ఎకరానికి 1 %--% 1.5 కిలోలు , విత్తేటప్పుడు విత్తనం మరియు సన్నని ఇసుక 1:3 నిష్పత్తిలో కలిపి విత్తుకోవాలి .

విత్తే పద్ధతి:- ఈ పంటను నేరుగా వెదజల్లె పద్దతిలో విత్తుకోవచ్చు లేదా నారుమడి తయారు చేసుకొని 21 %--% 25 రోజుల మొక్కలను నాటవచ్చు. వరుసల మధ్య 45 సె.మీ ,మొక్కల మధ్య 20 సె.మీ దూరం పాటించాలి .

ఎరువులు:- ఎకరానికి 50 కిలోల నత్రజని , 20 కిలోల భాస్వరం మరియు 20 కిలోల పొటాషియం ఇచ్చే ఎరువులను వెయ్యాలి. నత్రజని ఎరువు సగం మోతాదు విత్తేటప్పుడు ,మిగతా సగం 3540 రోజుల దశలో వెయ్యాలి.

నీటి యాజమాన్యం:- క్వినోవా సాగుకు 350 - 400 మి.మీ నీరు అవసరం అవుతుంది. కావున పంటకాలంలో నేలను బట్టి 4 -5 తడులు ఇవ్వాలి. పూత దశలో గింజ కట్టే దశలో నీటి ఎద్దడికి గురికాకుండా చూసుకోవాలి.

సస్య రక్షణ :- ఆకు తొలిచే పురుగు మరియు పూత దశలో రెల్ల రాల్చే పురుగు ఆశిస్తే మోనో క్రోటోఫాస్ 2.0 మీ.లీ ఒక లీటరు నీటికి కలిపి పిచికారి చెయ్యాలి. రసం పీల్చు పురుగులు ఆకులపైన, కాడల పైన ఉధృతి ఎక్కువైతే,డైమిదోమేట్ 2.0 మి.లీ లీటరు నీటికి కలిపి పిచికారి చెయ్యాలి.

పంట కోత %డ% నూర్పిడి:- ప్రాంతాన్ని బట్టి క్వినోవా రకాలు 80 %--% 120 రోజుల్లో కోతకు వస్తాయి. కోత సమయానికి మొక్కలు ఆకులు ఎండి పొలంలోనే రాలిపోతాయి.ఆ తర్వాత పంటను కోసి నూర్పిడి చేసుకొని గింజలు వేరు చేసుకోవాలి. విత్తనాల పై పొరను తొలగించుకోవడానికి ప్రత్యేక యంత్రాలు అందుబాటులో ఉన్నాయి. ఎకరానికి సుమారుగా 6 8 క్వింటాళ్ళ దిగుబడి నమోదు కాబడినది. మార్కెటింగ్ కొరకు వ్యాపారులను సంప్రదించి ఒప్పందం ఉన్నచో ఈ పంటసాగు లాభదాయకం.